
వాయిస్ గత వారంరోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
5-5-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 94, పేజీలు : 12 వెల : 6.50

మణిపూర్‌లో పెరిగిన హింసాకాండ: బలగాల మోహరింపు 5లో

రెజ్లర్ల ఆందోళనకు స్వాతి మలివాల్ సంఘీభావం



## గ్రహాన్ని మింగేస్తున్న నక్షత్రం!

### గుర్తించిన ఖగోళ శాస్త్రవేత్తలు

**వాషింగ్టన్, మే 4:** సూర్యుని పోలిన ఓ నక్షత్రం తన జీవితపు చివరిదశలో సమీపంలోని గ్రహాన్ని మింగేస్తున్న ఘటనను(తనలోకి విలీనం చేసుకుంటున్న ఘటనను) మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హార్వర్డ్ యూనివర్సిటీ, కాలిఫోర్నియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన శాస్త్రవేత్తల బృందం గుర్తించింది. ఇప్పటివరకూ అలాంటివి జరుగుతాయని అంచనా మాత్రమే వేసిన శాస్త్రవేత్తలు..ఆ ఘటనను ఇప్పుడు ప్రత్యక్షంగా పరిశీలించి నిర్ధారించడం గమనార్హం.
12000 కాంతి సంవత్సరాల దూరంలోని అక్విలారాశిలోని ఓ నక్షత్రంలో దీనిని కనుగొన్నారు. ఈ నక్షత్రం వయసు సుమారు 1000 కోట్ల సంవత్సరాలు. ఇది తన సమీపంలోని గ్రహాన్ని మింగేస్తున్న ఘటనను 2020లోనే శాస్త్రవేత్తలు గుర్తించారు. అయితే, ఆ ఘటనను నిర్ధారించుకోవడానికి మరింత పరిశోధన చేసి, తాజాగా అది నిజమేనని వెల్లడించారు. ప్రతి నక్షత్రానికీ పుట్టుక, ≫2

# తడిసిన ధాన్యం కొంటాం

## రైతులకు నష్టం రాకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యం

### అకాల వానలు, పంటనష్టంపై సమీక్ష జరిపిన సిఎం జగన్

### నష్టపోయిన వరి, మిర్చి, మొక్కజొన్న రైతులను ఆదుకుంటాం: సిఎం



**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** భారీ వానలకు రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయంలో రైతుకు లాభం కలిగించే దిశలో దృష్టి పెట్టి పనిచేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు.ఇది పూర్తి స్థాయిలో జరగాలని అధికారులను ఆదేశించారు.పంట చేతికి వస్తున్న దశలో అకాల వానల కారణంగా దెబ్బతిన్న పరిస్థితులపై సమగ్ర సమాచారం తీసుకోవాలన్నారు. అధికారులు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా రైతులకు ఈనెలల్లోనే పంట నష్టపరిహారం ఇచ్చే దిశలో ఎన్యుమరేషన్ జరపాలన్నారు.తడిసిన మిర్చి,ఇతర పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, అనంతర పరిస్థితులపై సిఎం జగన్ గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సమావేశంలో వర్షాలు కారణంగా పంట నష్టం తదితర అంశాలపై ప్రాథమికంగా అందిన సమాచారాన్ని సిఎం జగన్‌కు అధికారులు వివరించారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఒకమాదిరి నుంచి భారీగా కురుస్తున్న ఈ వానలకు పంటపొలాలు నీటిమునిగి పంట నష్టం వాటిల్లింది. వాన ప్రభావంతో వరి, మొక్కజొన్న, పసుపు, మిర్చి, అరటి, మామిడి పంటలు అనుహ్యంగా నష్టాన్ని చవిచూసాయి.రైతుల కల్లాల్లో అరబెట్టిన పసుపు,మిర్చి, మొక్క జొన్న వాన నీటిలోనే నిలిచివున్నాయి,తోట్లవల్లూరు,కంకిపాడు,చల్లపల్లి తదితర మండలాల్లో మొక్కజొన్న మొలకలు వచ్చి పనికిరాని స్థితికి చేరుకుంది. బాపులపాడు, కంకిపాడు, ఉంగటూరు, గన్నవరం, ఉయ్యూరు మండలాల్లో వరిపైరు నేలకొరిగి మొలకలు వస్తున్నాయి. కంకిపాడు,తోట్లవల్లూరు పెనమలూరు ప్రాంతాల్లో 100 ఎకరాల్లో అరటి తోటలు దెబ్బతిన్నట్లు సమాచారం. జి.కొండూరు, రెడ్డిగూడెం మండలాల్లో మామిడితోటలు భారీగా దెబ్బతినాయి, కాకినాడ జిల్లాలో 20మండలాల్లో 123 గ్రామాల్లో వేల ఎకరాలకుపైగా పంటపై వాన ప్రభావాన్ని చూపించింది. 2,893 హెక్టార్లుమ వరి దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేసారు.వర్షాలు కారణంగా కాకినాడ యాంకరేజ్ పోర్టులో బియ్యం ఎగుమతులు నిలిచిపోయాయి.
ఏలూరు జిల్లాలో వరి, మొక్కజొన పంటలు నీటిలో మునిగాయి.శ్రీకాకుళం జిల్లా లావేరు, రణస్థలం, జి.సిగాడం, ఎచ్చెర్ల, గార తదితర మండలాల్లో నువ్వులు మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింది. రాష్ట్రంలో సిఎం జగన్ నిన్న ఉత్తరాంధ్ర పర్యటనలో ఉన్నప్పటికి అధికారులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ క్రమంలో నేడు తన కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో సిఎం జగన్ మాట్లాడుతూ అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల్లో ఏఒక్కరికి పరిహారం అందలేదన్న మాట రాకూడదన్నారు. ≫2

# ఫ్రస్టేషన్‌లో చంద్రబాబు

## కర్నూలు పర్యటనలో రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి విడదల రజని

### ప్రజలకు ఆరోగ్య భరోసా కల్పించడమే లక్ష్యం

### రూ. 3820 కోట్లతో నాడు, నేడు కింద ఆస్పత్రుల అభివృద్ధి



గురువారం కర్నూలు జిల్లా కేంద్రంలోని జనరల్ హాస్పిటల్‌లో డయాగ్నస్టిక్ బ్లాక్‌నుప్రారంభిస్తున్న మంత్రి విడదల రజిని

**కర్నూలు, మే 4, ప్రభాతవార్త :** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మంచిని చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు విష ప్రచారం చేస్తున్నాడని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. చంద్రబాబు నాయుడు ఫ్రస్టేషన్లో విమర్శలు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. బాబు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిం చారు. చంద్రబాబుకు సరైన సమయంలో ప్రజలు బుద్ధి చెబుతారని ఆమె జోస్యం చెప్పారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో గురువారం ఆమె రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌తో కలసి పర్యటించారు. నంద్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ పనులను పర్యవేక్షించారు.
కర్నూలు జిల్లా కేంద్రంలోని జనరల్ హాస్పిటల్‌లో భారీ వ్యయంతో నిర్మించిన డయాగ్నస్టిక్ బ్లాక్ ను, పీజీ ఉమెన్స్ హాస్టల్ బ్లాక్‌ను ఆమె ప్రారంభించడంతోపాటు, క్యాన్సర్ హాస్పిటల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందిస్తుందన్నారు. రూ.500 కోట్లతో కర్నూలు ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామని ప్రకటించారు. రాష్ట్రంలో రూ.8500 ఒట్లతో 17 మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామీణ వైద్యం అభివృద్ధిపరిచేందుకు ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. ఆరోగ్యశ్రీ ద్వారా 3500పైగా వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నామని తెలియజేశారు. తమ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దూరదృష్టితో పేదవాడిఆరోగ్యం దృష్టిలో ≫2

## 'అనంత'లో మహా విద్యుత్ ప్రాజెక్టు

**కంబదూరు,మే 4 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా ఇప్పుడు పెద్ద విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారబోతుంది. ఇప్పటికే సోలార్,విండ్ పవర్ విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా ఉంది.రాబోవు రోజుల్లో జిల్లాలో విద్యుత్ ఉత్పత్తి మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్టీపీసీ అనంతపురం జిల్లాలోని కంబదూరు మండలంలో మూడు వేల మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నట్లు సమాచారం.ఆప్పటికే కంబదూరు ప్రాంతంలో కురాకులపల్లి,రాళ్లపల్లి,చెన్నంపల్లి,రాళ్ల అనంతపురం, పాళ్లూరు, రాంపురం గ్రామాల పరిధిలో 12 వేల ఏకరాల భూమి అనుకూలంగా ఉన్నట్లు గుర్తించారు.అయితే కొద్ది నెలల క్రితం జెట్ విమానం ద్వారా కంబదూరు ప్రాంతంలో ప్రైవేట్ సంస్థలు భూసర్వే చేయడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా రైతులకు కలిగే లాభాల కంటే నష్టం ఎక్కువ జరిగే అవకాశం ఉందని పలువురు చెబుతున్నారు.అన్ని కుదిరితే 2024 ఎన్నికల అనంతరం అదానీ సంస్థ భూ సేకరణకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తొంది. కంబదూరు మండలంలో ఎక్కువగా ప్రభుత్వ భూములు ఉండటంతో అదానీ జిల్లాపై కన్నెశారనీ పెద్ద ఎత్తున ఆరోపణలు విని ≫2

## 4 శాతం సంపద ఒక్క శాతం సంపన్నుల చేతుల్లోనే

### కేంద్ర, రాష్ట్ర విధానాలే కారణం

### నిప్పులు చెరిగిన బృందాకరత్



గురువారం చింతూరు సభలో మాట్లాడుతున్న బృందాకరత్

**చింతూరు మే 4 ప్రభాతవార్త :** దేశసంపదలో 40 శాతం ఒక్కశాతం ఉన్న సంపన్న వర్గాల చేతుల్లోనే ఉందని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలతో పేదలకు మూడు పూటల తిండికూడా దొరికే పరిస్థితి లేకుండా పోయిందని సిపిఎం పొలిట్‌బ్యురో సభ్యురాలు బృందాకరత్ అన్నారు.చింతూరులో గురువారం నిర్వహించిన సిపిఎం, సిపిఐ ప్రచారభేరి ముగింపు సభకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిప్పులు చేరిగారు. ధరలు పెరిగిపోవటంతో పేదలు కొనుగోలు శక్తి లేక రెక్కలు ముక్కలు చేసుకుంటు మండుతున్న కడుపుకు కాలుతున్న గంజి అన్నట్టు పచ్చడి మెతుకులతో బ్రతుకు ఈడుస్తున్నారని,వారి జీవితాల్లోకి తొంగి చూడాలని ఆమె డిమాండ్ చేశారు. 100 సార్లు మన్‌కిబాత్ నిర్వహించాను అని చెప్పుకుంటున్న ప్రధాని మోడీ ఒక్కసారి అయినా జన్‌కిబాత్ నిర్వహిస్తే బావుటుందని ఆమె అన్నారు.పేదలు రెక్కలు ముక్కలు చేసుకున్నా నెలకు రూ॥10వేలు సంపాధించే పరిస్థితి లేదని కాని రెండేళ్లలో ఆదాని ప్రపంచ కుబేరుల్లో రెండవవాడిగా ఎదిగాడని అది కేవలం మోడీ వల్లే సాధ్యం అయ్యిందని ఆమె విమర్శించారు.
మోడీ కళ్ళజోడు పేదలను చూడటం లేదని,కేవలం ఒక్క శాతం ఉన్న అంబాని, ఆదాని వంటి వారికి వేలకోట్లు టాక్సుల్లో రాయితీలు కల్పించటంలో మునిగితేలుతున్నారని అన్నారు.పేదలకు ఆహార పదార్థాల్లో సబ్సిడీలో ఇవ్వాల్సిన వాటిలోబడ్జెట్‌లో 30వేల కోట్లు కోతబెట్టిన ప్రధాని,సంపన్న వర్గాలకు 30వేల కోట్లు టాక్సుల్లో రాయితీలు ఇచ్చారని, ముసలి, వితంతు ఫెంక్షనుల్లో ఒక్క రూపాయి కూడా పెంచటానికి ప్రధానికి చెయ్యి రాలేదని విమర్శించారు.పోలవరం ప్రాజెక్టు వల్ల, నిర్వాశితులు అవుతున్న ప్రజలు ప్రత్యక్ష నరకం చూస్తున్నారని,పోలవరం నిర్మాణం వల్ల నిర్వాశితులుఅయ్యే మూడులక్షల మందికి ≫2



గురువారం నందమూరులో తడిసిన ధాన్యం పరిశీలిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు

# వరి రైతుకు ఉరి వేసుకునే దుస్థితి

### సిఎం అసమర్థతవల్లే రైతులకు ఈ కష్టాలు: చంద్రబాబు

**తాడేపల్లిగూడెం,మే 4,ప్రభాతవార్త:** రైతులు కష్టాల్లో ఉంటే ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్‌లో కులుకుతున్నారని... ఇలాంటి అసమర్ధ సిఎం మనకు అవసరమా..? అని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. పశ్చిమ గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా చంద్రబాబు గురువారం తాడేపల్లిగూడెం మండలం నందమూరు గ్రామంలో పర్యటించారు. అకాల వర్షాలకు వాటిల్లిన పంట నష్టాలను పరిశీలించారు. తడిసిన ధాన్యం ≫2

## సోషల్ మీడియా వేధింపుల నియంత్రణకు ప్రత్యేక విభాగం

### ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి దిశ పోలీసు స్టేషన్

### ఆ యాప్‌పై అవగాహన పెంచాలి: సిఎం జగన్



**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియా ద్వారా మానసిక వేధింపులకు, ఆత్మహత్యలకు ప్రేరిపిస్తున్న శక్తులను అత్యంత కఠినంగా అణచివేయాలన్నారు. ఈ దుర్మార్గమైన చర్యలకు అడ్డుకట్టవేసేందుకు ప్రత్యేక నేరనియంత్రణ విభాగాన్ని ఏర్పాటు చేయాలని సిఎం జగన్ ఆదేశించారు.మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను మరింతగా తగ్గించేందుకు,దోషులకు దిశ పరిధిలో శిక్షలు పడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ యాప్ మరింత విస్తృతంగా ప్రచారం జరగాలన్నారు. 1.50 కోట్ల వరకు ఈ యాప్‌ను డౌన్‌లోడు చేసుకున్న క్రమంలో ఇంకా బాలికల్లో అవగాహన పెంచాలన్నారు.అంతేకాకుండా ఆపద సమయంలో హెల్ప్‌లైను నెంబరు సైతం విద్యార్థినీలందరికి తెలియాలన్నారు. తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం జగన్ గురువారం హోంశాఖపై ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా పలువురు ఇబ్బందులకు,వేధింపులకు గురవుతున్న అంశాలను ఆయన అధికారులతో ప్రస్తావించారు.
సోషల్ మీడియాలో వస్తున్న వేధింపులతో కొందరు బలన్మరణాలకు పాల్పడుతున్నారు.నిరాధారంగా కామెంట్స్ పెడుతూ కొందరు పలువురిని ఇబ్బందులు పెడుతున్నారు, ఇటువంటి నేరస్తులను నియంత్రించాల్సిన కీలక బాధ్యతను హోంశాఖ చేపట్టాలని సిఎం జగన్ సమావేశంలో వ్యాఖ్యానించారు. నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక నేర నియంత్రణ విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. నిందితులను గుర్తించిన అనంతరం వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల్లో ఉన్న మహిళా పోలీసులకు కచ్చితమైన ప్రోటోకాల్ ఉండాలన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు ≫2

## అమరావతి కేసులపై జూలై11న విచారణ

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతి కేసులపై సుప్రీం కోర్టులో జూలై11న విచారణ జరుగుతుంది.ఇక ఈ కేసు సంబంధించి చనిపోయిన ఫిర్యాదుదారుల స్థానంలో వేరొకరికి అవకాశం కల్పించాలంటూ పలువురు రైతులు సుప్రీం కోర్టులో ఎల్ఆర్ అభ్యర్ధన దాఖలు చేసారు.రైతులు దాఖలు చేసిన ఈ తాజా పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుంది. జస్టిస్ జోసెఫ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరపనుంది. రాజధాని అమరావతి కేసును గత విచారణలో జూలై11కి వాయిదా వేసింది. ఆ రోజుకు అటు రైతులు,ఇటు ప్రభుత్వం తరపున సుప్రీం కోర్టు వాదనలు వింటుంది.కేసు విచారణ జరుపుతుంది.
అయితే ఈ కేసులను వీలైనంత త్వరగా విచారణ జరపాలని ఎపి ప్రభుత్వం సుప్రీం కోర్టును అభ్యర్ధించినప్పటికి,అందుకు అత్యున్నత న్యాయస్థానం సుముఖత వ్యక్తం చేయలేదు.



## చత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

### ఇద్దరు చిన్నారులు సహా 11 మంది దుర్మరణం

**భద్రాచలం, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్‌జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం .. 11 మంది చెందిన సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్పోర్ట్స్ యుటిలిటీ వాహనం (ఎస్‌యూవీ)ను ట్రక్కు ఢీ కొట్టిన ప్రమాదంలో ఎస్‌యూవీ వాహనంలో ప్రయాణిస్తున్న 11 మంది మరణించారు. వీరంతా బంధువుల ఇంట్లో వివాహానికి వెళ్తున్నారని సమాచారం. ఛత్తీస్‌ఘడ్‌లోని బలోద్ జిల్లాలో స్పోర్ట్స్ యూటిలిటీ వాహనం (ఎస్‌యూవీ)ను ట్రక్కు ఢీ కొట్టింది.
ఈ ప్రమాదంలో ఐదుగురు మహిళలు, ఇద్దరు చిన్నారులతో సహా 11 మంది మరణించారు. ధామర్‌తరి జిల్లాలోని సోరం - భట్‌గావ్ గ్రామానికి చెందిన స్థానికులు కంకేర్ జిల్లా మర్కటోలా గ్రామంలో వివాహానికి హాజరయ్యేందుకు స్పోర్ట్స్ యుటిలిటీ వాహనం(ఎస్‌యూవీ)లో వెళ్తున్నారు. బుధవారం రాత్రి జాతీయ రహదారి 30పై పురూర్ పోలీసు స్టేషన్ పరిధి జగ్గారా గ్రామ సమీపంలోకి రాగానే ఈ ప్రమాదం చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు.



గురువారం కాలైకుంద విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న పశ్చిమబెంగాల్ గవర్నర్ సివి ఆనందబోస్

# గ్రహాన్ని మింగేస్తున్న నక్షత్రం!

>> చివరి దశ ఉంటాయని ఖగోళ శాస్త్రవేత్తలు ఇప్పటికే అంచనా వేశారు. ఏ నక్షత్రమైనా దాని చివరి దశలో వ్యాకోచం చెంది మొదట సమీపంలోని గ్రహాలను మింగేస్తుంది. ఆ తర్వాత మరింత విస్తరిస్తుంది. చివరికి కుంచించుకుపోతుంది. చివరాఖరున చిన్న నక్షత్రాలైతే శ్వేతకుబ్జ తారలుగా (వైట్ డ్వార్ఫ్స్‌గా), భారీ నక్షత్రాలైతే బ్లాక్‌హోల్స్‌గా(నల్లబిలాలుగా) మారుతాయి. మన సూర్యుడు కూడా తన చివరి దశలో మొదట బుధ గ్రహాన్ని, ఆ తర్వాత శుక్ర గ్రహాన్ని..ఆ తర్వాత భూమిని మింగేస్తాడని ఖగోళ శాస్త్రవేత్తలు ఇప్పటికే అంచనా వేశారు. అయితే, మన సూర్యుడిలో ఆ పరిణామం జరగడానికి కొన్ని కోట్ల సంవత్సరాలు పడుతుందన్నది గమనార్హం. మహావిస్ఫోటనం(బిగ్‌బ్యాంగ్)ద్వారా ఈవిశ్వం ఏర్పడిందనేదానిని ఖగోళ శాస్త్రవేత్తలు ఇప్పటికే నిర్ధారించారు. ఇప్పుడు విశ్వంలో ఉన్న సమస్త పదార్థం, శక్తి..ఒకప్పుడు సింగ్యులారిటీగా (ఏకంగా) ఉండేదన్నది బిగ్‌బ్యాంగ్‌థియరీ. మహావిస్ఫోటం జరిగి 1380 కోట్ల సంవత్సరాలైందన్నది అంచనా. అంటే..ఇప్పుడు చివరి దశకు చేరుకున్న నక్షత్రం విశ్వ ప్రారంభ కాలంలో ఏర్పడిన నక్షత్రమని భావించాలి.

# ఫ్రస్టేషన్‌లో చంద్రబాబు

>>ఉంచుకొని వైద్య రంగానికి ఎనలేని సేవలు చేస్తున్నారని ఆమె అభివర్ణించారు. చంద్రబాబు నాయుడు హయాంలో ప్రభుత్వం ఆస్పత్రులను నిర్వీర్యం చేసి పేద ప్రజలకు వైద్య సేవలను దూరం చేసిందని ఆమె మండిపడ్డారు. జగన్ చేస్తున్న మంచిని చూసి ఓర్వలేకనే చంద్రబాబు నాయుడు ఫ్రస్టేషన్‌కు లోనవుతున్నారన్నారు. ఫ్రస్టేషన్లో జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆమె దుమ్మెత్తి పోశారు. చంద్రబాబు నాయుడు హయాంలో అమరావతి స్కిల్ డెవలప్మెంట్ పేర్లతో వేల కోట్లు దొచుకున్నారని విమర్శలు గుప్పించారు. బాబు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు తమ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. కర్నూలు మెడికల్ హాస్పిటల్‌లో రూ.12.90 కోట్లతో డయాగ్నస్టిక్ బ్లాక్ ప్రారంభించామని, మూడు నెలల లోపల డయాగ్నస్టిక్ బ్లాక్‌లో వైద్య సేవలు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే నాడు నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలను మార్చడం జరుగుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 3820 కోట్లతో నాడు నేడు కింద ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నామన్నారు.. ఇందులో భాగంగానే కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని రూ. 500 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు.అలాగే 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు రూ. 8500 కోట్లను ఖర్చు చేయడం జరుగుతోందన్నారు.పేదవాడికి పూర్తి స్థాయిలో అండగా ఉండేందుకు ప్రభుత్వ సర్వ జన ఆస్పత్రులతో పాటు వైయస్సార్ హెల్త్ క్లినిక్స్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్స్ అభివృద్ధి చేస్తున్నామని, మునుపెన్నడూ లేని విధంగా జీరో వేకెన్సి పాలసీతో ముందుకు వెళ్తూ, 49 వేలకు పైగా వైద్య, ఆరోగ్య రంగంలో నియామకాలు చేపట్టడం జరిగిందని మంత్రి తెలిపారు.

# నియంత్రణకు ప్రత్యేక విభాగం

>>ప్రస్తుతం నిర్వహిస్తున్న విధులు, చేపడుతున్న బాధ్యతలపై సమగ్ర సమీక్ష చేయాలన్నారు.దీనిలో చేయాల్సిన మార్పులు,చేర్పులపై ఆలోచన చేయాలన్నారు.దిశ యాప్ మీద మరో సారి డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంట్లో కుడా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారా?, లేదా? అన్న దానిపై మరోసారి పరిశీలన చేయాలన్నారు. దిశ యాప్ వల్ల జరిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రతి ఇంటికి కరపత్రం ఇవ్వాలని వెల్లడించారు. మాదక ద్రవ్యాలను పూర్తిగా నియంత్రించాలన్నారు. ఈ విషయంలో ఏ మాత్రం ఉపేక్ష,అలసత్వం ఉండకూడదన్నారు.మాదక ద్రవ్యాల రవాణా, పంపిణీ, వినియోగం పూర్తి స్థాయిలో ఉక్కుపాదం మోపాలన్నారు. డ్రగ్ పెడలర్స్ పట్ల మరింత కఠినంగా వ్యవహరించాలన్నారు.వీరికి శిక్షలు పెంచేలా ఆలోచన చేయాలన్నారు.ఈ అంశాలపై పోలీసులు,ఎక్సైజ్‌శాఖ పూర్తి స్థాయిలో నిఘాను అమలు చేయాలన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారిన వారిని తిరిగి సమాజజీవన గమనంలోకి తీసుకుని వచ్చేందుకు 15 మాదక ద్రవ్య విమోచనా కేంద్రాలను ఏర్పాటు ప్రభుత్వం ఏర్పాటు చేసింది.వీటి అమలు తీరు సరిగ్గా ఉండాలన్నారు. పాఠశాలలు, ఇంజినీరింగ్ కళాశాలు, విశ్వవిద్యాలయాల దగ్గర నిఘా పెట్టాలన్నారు. మద్యం.మాదక ద్రవ్యాల వాడకం వలన విపరిణామాలను వివరిస్తూ ఫ్లయర్స్,మత్తుపదార్థాల అమ్మకంపై ఫిర్యాదు చేయాల్సిన టోల్‌ఫ్రీ నెంబరు ఏర్పాటు చేయాలన్నారు.వారికి కొన్ని మార్గదర్శకాలు జారీచేసారు.

విమోచన కేంద్రాలను శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం,పాడేరు,రాజమండ్రి,కాకినాడ, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, తిరుపతిల్లోని జీజీహెచ్‌లో వీటిని ఏర్పాటు చేసారు. ఇక ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలోకుడా ఒక దిశ పోలీస్ స్టేషన్ ఉండాల న్నారు. రాష్ట్రంలో ఇప్పటికే మనం 18వరకు దిశ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేసామన్నారు.

ఈ కేసులను వాదించడానికి ప్రత్యేకంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లును అందుబాటులో ఉంచామ న్నారు. యాప్ వినియోగంపై అవగాహన కలిగించే దిశలో విద్యాసంస్థల్లో తరచు అవగాహన సదస్సులు ఏర్పాటు జరగాలన్నారు. అంతేకాకుండా ప్రత్యేక కమిటీలను ఏర్పాటుచేసి మహిళా ప్రభుత్వ ఉద్యోగినిలకు ప్రత్యేక భద్రత కల్పించాలన్నారు. సచివాలయంలో మహిళలపై వేధింపుల నివారణ కమిటీని ఏర్పాటు చేసేదిశలో చర్యలు తీసుకున్నామన్నారు.

# తడిసిన ధాన్యం కొంటాం

>> వారికి పూర్తి స్థాయిలో అండగా నిలవాలని ఆదేశించారు. వర్షాలతో రైతులకు కలిగిన పంట సహా ఇతర నష్టాలను గ్రామ సచివాలయాల స్థాయి నుంచే నిరంతరం వివరాలు తెప్పించుకోవాలని సిఎం జగన్ సూచించారు.రంగుమారిన,తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు.ఇది పూర్తి స్థాయిలో జరగాలన్నారు.ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగిసిన తరువాత నష్టపోయిన రైతుల జాబితాలను గ్రామ సచివాలయాల్లో సామాజిక తనిఖీ కోసం పెట్టాలన్నారు.ఎవరైనా మిగిలి పోయినా, వెంటనే అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు ఇది ఉపయోగపడుతుంద న్నారు. పంట నష్టపోయిన ఏ రైతు కుడా తమకు నష్ట పరిహారం అందలేదనే మాట రాకూడదన్నారు.రబీ సీజన్‌కు ధాన్యం కొనుగోలు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు.రైతులకు ఎమైనా ఇబ్బందులు, ఫిర్యాదులు ఉంటే వాటిని నివేదించేందుకు ఓ టోల్ ఫ్రీ నెంబర్‌ను కుడా ఏర్పాటు చేయాలన్నారు.ఈ ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు సమీక్షను నిర్వహించాలన్నారు.రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండాలన్నారు.రబీ ధాన్యాన్ని తడిసినప్పటికి కొనుగోలు చేయాలన్నారు. కల్లాల్లో తడిసిన మిర్చి కొనుగోలు విషయంలో మార్కెటింగ్ శాఖ అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలన్నారు.

వానలకు దెబ్బతిన్న మామిడి,అరటి తోటల రైతులను ఆదుకునే దిశలో కచ్చితమైన కార్యచరణ ప్రణాళికతో వ్యవహరించాలన్నారు.పంట నష్టం అంచనా సమయంలో అధికారులు రైతుల పట్ల మానతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. కూరగాయల తోటలు,ఇతర పంట నష్టంపైన దృష్టి పెట్టి ఆ రైతులకు అండగా నిలవాలన్నారు. తమకు భారీగా పంట నష్టం జరిగినా అధికారులు తగిన రీతిలో అంచనా వేయలేదనే భావన రైతుకు రాకూడదన్నారు.

ప్రతి రైతుకు అండగా ఉండాలన్నారు.వారికి ఆ దిశలో అధికారులు నమ్మకం,భరోసా కల్పించాలన్నారు. భారీ వానలకు ఎక్కడైనా రోడ్లు దెబ్బతిన్నా, ఇతరత్రా ఇబ్బందులు వెంటనే స్పందించాలని సిఎం జగన్ పునరుద్ఘాటించారు.



మదురైలో జరుగుతున్న చిత్తిరై ఫెస్టివల్‌లో గురువారం 'ఎదిర్‌సేవై'లో అసంఖ్యాకంగా పాల్గొన్న భక్తజనం

# సంపన్నుల చేతుల్లోనే

>> పూర్తి స్తాయిలో పునరావాసం,నష్ట పరిహారం చెల్లించిన తరువాతే పోలవరం నిర్మాణాన్ని చేపట్టాలని చట్టం చెపుతుంటె దానికి తూట్లు పొడిచి ప్రజలను నట్టేట ముంచుతున్నారని ఆమె అన్నారు.ఒక్కసారి వరదల్లో మీ ఇండ్లు మునిగితె నిర్వాశిత ప్రజల కష్టాలు ఎలా ఉంటాయో మీకు అర్థం అవుతుందని, ఇక్కడ నిర్వాశితులను కనీసం మనుషుగా కూడా చూడటం లేదని విమర్శించారు.ప్రతి నిర్వాశితుడికి రెండు ఎకరాల భూమి ఇవ్వాలని,ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కాని దానికి వ్యతిరేకంగా మూడు సెంట్లు ,5సెంట్లు భూమి ఇస్తామని చెప్పటం పాపం అన్నారు. అటవి హక్కుల చట్టం అమలు జరగటం లేదని,అడవుల్లో నివశించే ప్రతి గిరిజనుడికి భూమి మీద హక్కు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.అటవి హక్కుల చట్టాని అమలు చేయించటానికి ఎర్రంజెండా ఆధ్వర్యంలో మహారాష్ట్రలో చేపట్టిన ఉద్యమం అక్కడి ప్రభుత్వాల్లో చలనం సృష్టించిందని ఇక్కడి ప్రజలు కూడా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.

# విద్యుత్ ప్రాజెక్టు

>> పిస్తున్నాయి.మరొక వైపు విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు కాబోతోందన్న ముందస్తు ప్రణాళికతో రాయలేస్టేట్ దందా రెచ్చిపోతుంది.గుట్టు చప్పుడు కాకుండా రైతుల వద్దనుంచి తక్కువ ధరకే భూములను కోనుగోలు చేసి ప్రైవేట్ సంస్థలకు అక్రమంగా ఏక్కువ ధరలకు అమ్ముకుంటున్నారని ఆరోపనలు ఉన్నాయి.దీంతో రైతులు జీవన విధానంపై దెబ్బపడే అవకాశం ఉంది. ప్రసుతం ఉన్న విద్యుత్ ప్రాజెక్ట్‌లు రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు లీజు రూపంలో చెల్లిస్తున్నారు. దీని వెనుక కూడా తెరచాటు రాజకీయం జరుగుతుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మొత్త మీదుగా విద్యుత్ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయనున్న ప్రైవేటు సంస్థలు రైతుల జీవితాల గూర్చి అలోచించి ముందుకెళ్లాలని ప్రజా సంఘాలు,రైతులు కోరుచున్నారు.

# బంకర్‌లోకి రష్యా అధ్యక్షుడు పుతిన్

**మాస్కో, మే 4:** రష్యా, ఉక్రెయిన్ యుద్ధం తీవ్ర రూపం దాల్చేఅవకాశాలు కనిపిస్తున్నాయి. మాస్కో నడిబొడ్డున ఉన్న క్రెమ్లిన్ భవనాలపైకి డ్రోన్లు దూసుకువచ్చిన ఘటనపై రష్యా ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. డ్రోన్లను క్షిపణులతో కూల్చేసిన రష్యా తమ అధ్యక్షుడు పుతిన్‌ని బంకర్‌లోకి తరలించింది. నోవో ఒగరెవో ప్రాంతంలోని పుతిన్ నివాసంలోనే ఈ బంకర్‌ను నిర్మించారు. ఇక నుంచి పుతిన్ తన కార్యకలాపాల్ని అక్కడి నుంచే నిర్వహిస్తారని స్థానిక మీడియా పేర్కొంది. డ్రోన్లతో దాడికి యత్నించడంపై క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ అమెరికాపై విమర్శలు గుప్పించారు. 'ఎక్కడెక్కడ దాడి చేయాలో అమెరికా ఎంపిక చేస్తుంది. వాటిని ఉక్రెయిన్ అమలు చేస్తోంది. ఆ యత్నాల గురించి రష్యాకుతెలుసని వాషింగ్టన్ తెలుసుకోవాలి. ప్రతీకారం తీర్చుకునే హక్కు రష్యాకు ఉందన్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:04/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 143435
2nd Prize Rs.7000/- 15691
3rd Prize Rs.3500/-
31092 31381 34750 55552 69842
76337 93370 93555 94062 99162
4th Prize Rs.200/-
0448 0730 1035 1270 1854 2050 3458
4472 6792 7858
5th Prize Rs.100/-
0509 0976 1627 3894 6280 6567 7585
7977 8103 9751
6th Prize Rs.50/-
0042 1680 2860 5175 6824 8149 9429
0138 1709 3135 5344 6902 8171 9490
0212 1822 3222 5431 6910 8174 9517
0437 2139 3224 5550 6926 8466 9547
0513 2175 3335 5625 7167 8527 9577
0639 2183 3905 5661 7226 8566 9586
0693 2254 3979 5685 7345 8805 9596
0821 2343 4016 5738 7405 8919 9601
0908 2420 4090 5822 7431 8937 9813
0917 2435 4153 5981 7459 9081 9925
1052 2464 4290 6054 7549 9092
1120 2552 4690 6073 7561 9159
1247 2768 4781 6254 7630 9176
1285 2792 4948 6556 7783 9362
1457 2824 5065 6582 7997 9408

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 978483
2nd Prize Rs.7000/- 73781
3rd Prize Rs.3500/-
21949 27402 30174 46367 46763
62882 85605 86766 87340 88586
4th Prize Rs.200/-
0759 1576 1718 3055 4208 4346 4463
8136 8202 9562
5th Prize Rs.100/-
0474 2413 2565 3477 3973 4448 4477
4733 7044 7328
6th Prize Rs.50/-
0121 1751 3435 4361 5564 6585 8583
0165 1926 3615 4544 5693 6602 8622
0247 2102 3616 4666 5725 6880 8724
0249 2120 3800 4751 5732 7078 8875
0273 2229 3817 5036 5802 7189 9060
0370 2252 3838 5045 5947 7405 9330
0513 2408 3866 5185 6004 7627 9556
0522 2546 3884 5199 6059 7761 9755
0627 2575 3916 5209 6085 7878 9787
0724 2637 3941 5240 6248 7936 9844
0862 2652 4016 5263 6250 8098
1139 2785 4239 5341 6363 8118
1609 2867 4282 5387 6455 8258
1618 3309 4302 5413 6456 8273
1658 3431 4322 5537 6575 8367

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:04/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 232571
2nd Prize Rs.7000/- 59081
3rd Prize Rs.3500/-
02477 27115 34814 40878 61263
63169 74394 75331 82110 98137
4th Prize Rs.200/-
0601 0652 1543 2605 3688 4286 5361
6544 8167 9439
5th Prize Rs.100/-
1611 2496 3654 4006 5180 5970 7462
7773 7832 9134
6th Prize Rs.50/-
0358 1708 2557 3629 5429 7100 8558
0411 1836 2589 3730 5572 7132 8605
0500 1865 2652 3734 5649 7155 8629
0745 1896 2797 3746 5717 7191 8927
0747 2000 2809 4221 5732 7488 8965
0814 2009 2856 4724 5837 7514 9122
0835 2016 2862 4727 5965 7542 9522
0941 2027 2882 4760 6045 7648 9568
0965 2044 3011 4802 6073 7676 9616
1309 2115 3041 4856 6428 7735 9685
1331 2149 3113 4998 6470 7767
1481 2166 3201 5048 6582 7849
1569 2388 3257 5221 6673 7889
1627 2418 3295 5235 6768 8158
1642 2431 3353 5243 6823 8218

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 644849
2nd Prize Rs.7000/- 31306
3rd Prize Rs.3500/-
00028 07500 10723 18373 24420
30522 33704 54317 56124 84731
4th Prize Rs.200/-
0160 1458 2220 2224 2382 2651 2764
4479 7464 7905
5th Prize Rs.100/-
0637 1499 2089 3735 4964 5169 7553
8055 8196 9042
6th Prize Rs.50/-
0157 1409 3156 4812 5967 7772 8966
0195 1471 3326 4870 6081 7909 9060
0209 1482 3605 5038 6364 8026 9065
0217 1511 3706 5385 6442 8150 9068
0656 1537 3823 5424 6584 8164 9458
0906 1559 3997 5430 6606 8166 9554
1052 1619 4135 5587 6712 8296 9587
1054 1966 4355 5616 6909 8302 9761
1055 2198 4453 5668 7017 8335 9791
1112 2200 4493 5674 7018 8426 9972
1161 2625 4497 5712 7193 8556
1260 2632 4690 5745 7264 8587
1276 2911 4768 5791 7335 8785
1377 3041 4774 5818 7562 8792
1406 3127 4800 5849 7648 8946

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:04/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 534628
2nd Prize Rs.7000/- 14287
3rd Prize Rs.3500/-
16803 19936 27947 31221 34839
46220 46873 53698 62501 85968
4th Prize Rs.200/-
3514 3651 3832 3834 5211 7068 7138
7477 7644 7712
5th Prize Rs.100/-
0711 1390 2705 3060 4148 5033 5752
5847 6013 9667
6th Prize Rs.50/-
0027 0841 2212 3781 5239 7105 8483
0127 0848 2227 3953 5645 7108 8592
0203 0924 2306 3988 5740 7121 8874
0206 0954 2342 4101 5947 7131 9361
0257 0974 2343 4382 5996 7519 9529
0352 1113 2529 4749 6111 7549 9686
0398 1234 2535 4766 6238 7844 9716
0451 1235 2596 4781 6240 7858 9824
0556 1425 2603 4833 6455 7870 9928
0559 1474 2724 4848 6458 8023 9940
0580 1745 2774 5014 6504 8309
0630 1788 2841 5043 6516 8386
0648 1789 2965 5125 6531 8416
0653 1953 3307 5139 6963 8440
0668 2142 3555 5162 7034 8476

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 925956
2nd Prize Rs.7000/- 48391
3rd Prize Rs.3500/-
21122 27407 29489 55773 61132
61434 67022 81225 87496 91836
4th Prize Rs.200/-
0431 0749 2032 2617 3237 5237 7189
7630 9147 9435
5th Prize Rs.100/-
1387 1471 2120 4202 5476 5558 5904
7520 7721 8732
6th Prize Rs.50/-
0038 1822 3193 4418 5729 7062 8964
0063 1858 3221 4657 6166 7222 9005
0108 1930 3273 4658 6236 7233 9128
0128 2034 3467 4887 6282 7369 9274
0164 2083 3562 4927 6340 7494 9359
0430 2114 3565 5003 6351 7700 9454
0529 2287 3759 5017 6551 8179 9651
0558 2463 3892 5020 6620 8334 9672
0761 2556 3903 5080 6656 8499 9770
0943 2728 4061 5205 6741 8663 9975
1044 2749 4148 5327 6780 8684
1218 2848 4187 5368 6789 8784
1389 3092 4251 5479 6850 8792
1725 3158 4322 5512 6943 8827
1763 3192 4417 5680 7060 8927

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:04/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 519515
2nd Prize Rs.7000/- 39978
3rd Prize Rs.3500/-
02804 10324 13203 16614 24271
35872 37839 38492 41945 42364
4th Prize Rs.200/-
0530 1973 2333 2855 5916 6136 6896
8899 9820 9917
5th Prize Rs.100/-
1063 3779 4058 4799 5484 5685 7562
8230 9316 9508
6th Prize Rs.50/-
0037 1209 2520 3910 5598 6988 8554
0048 1509 2814 3940 5670 7078 8719
0077 1549 2851 4122 6023 7100 8785
0176 1597 2938 4166 6077 7231 8934
0179 1699 3003 4289 6083 7232 9015
0261 1700 3043 4514 6095 7235 9317
0318 1968 3164 4690 6132 7289 9332
0773 2037 3351 4741 6151 7866 9637
0876 2057 3471 4809 6435 8131 9854
0920 2076 3604 5058 6608 8236 9985
1002 2078 3618 5172 6632 8248
1034 2187 3673 5188 6645 8377
1036 2190 3691 5206 6691 8419
1117 2236 3721 5442 6711 8487
1159 2366 3864 5485 6829 8512

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 649707
2nd Prize Rs.7000/- 43834
3rd Prize Rs.3500/-
11158 24647 25709 28510 44122
67224 68656 69810 76986 95605
4th Prize Rs.200/-
1406 2443 3875 3957 5005 5697 7990
8121 8699 9599
5th Prize Rs.100/-
1088 2205 2676 2687 3370 4434 4776
5710 5773 6845
6th Prize Rs.50/-
0027 1382 3270 4223 5199 7159 8880
0110 1886 3460 4225 5217 7487 9095
0291 2076 3582 4238 5262 7677 9160
0346 2163 3705 4242 5634 7710 9298
0412 2186 3763 4266 5715 7716 9464
0437 2239 3777 4335 5945 7857 9702
0500 2269 3820 4365 5965 7996 9788
0593 2301 3870 4406 6560 8106 9887
0612 2364 3890 4492 6577 8198 9987
0674 2480 3914 4833 6632 8224 9995
0874 2526 3928 4835 6782 8246
0931 2779 3932 4866 6786 8364
1122 3149 3960 4891 7038 8435
1247 3161 4133 5017 7041 8593
1364 3241 4181 5074 7097 8771

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:04/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 653139
2nd Prize Rs.7000/- 37642
3rd Prize Rs.3500/-
04199 30874 36213 41343 50778
67502 72011 85035 89938 94947
4th Prize Rs.200/-
0850 1651 2132 2535 4047 4856 5239
7470 7668 7672
5th Prize Rs.100/-
0244 0403 0662 1339 3277 3770 7671
8177 8591 9471
6th Prize Rs.50/-
0005 1300 2465 4972 6312 7620 8963
0063 1303 2628 5075 6434 7785 8989
0326 1449 2955 5167 6455 7822 9113
0407 1516 2962 5268 6510 7877 9227
0414 1673 3272 5386 6587 7979 9263
0445 1854 3351 5396 6639 8084 9460
0492 2009 3559 5454 6737 8133 9629
0706 2033 3570 5495 6870 8194 9644
0725 2070 4030 5530 6919 8301 9650
0747 2176 4337 5645 7053 8424 9957
0942 2225 4350 5676 7184 8448
0982 2258 4497 5781 7438 8460
1116 2267 4551 5831 7555 8819
1205 2272 4670 5909 7599 8829
1289 2430 4948 6276 7615 8950

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 936406
2nd Prize Rs.7000/- 56928
3rd Prize Rs.3500/-
14624 55017 57432 66255 66513
77786 78386 80747 92948 99032
4th Prize Rs.200/-
0204 0548 1029 1030 1838 3187 3246
4201 6342 6958
5th Prize Rs.100/-
0988 3090 4358 5681 5928 5996 6347
7232 9282 9552
6th Prize Rs.50/-
0125 1683 3193 4210 6102 7219 8875
0311 1987 3387 4269 6171 7680 8895
0371 1994 3412 4444 6173 7760 9342
0449 2220 3491 4457 6250 7763 9422
0465 2581 3609 4459 6512 7803 9445
0632 2617 3619 4526 6550 7852 9562
0707 2673 3647 4645 6695 8118 9666
0847 2760 3664 4683 6733 8191 9674
0888 2828 3713 4840 6753 8347 9726
1169 2882 3743 5129 6776 8397 9834
1356 2918 3808 5171 6807 8478
1375 3034 3814 5425 6945 8643
1434 3047 3883 5714 6966 8649
1535 3069 3974 5907 7025 8698
1598 3173 3979 6005 7137 8841

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:04/05/23

SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 468680
2nd Prize Rs.7000/- 79218
3rd Prize Rs.3500/-
13225 24321 35512 46498 57937
68326 79730 81102 81611 92455
4th Prize Rs.200/-
0063 1104 2550 2712 2817 4483 4849
7099 7355 8926
5th Prize Rs.100/-
1224 2539 2616 4055 6254 6555 6959
8593 9126 9385
6th Prize Rs.50/-
0071 1564 2619 4327 5897 7081 8629
0098 1688 2671 4349 6071 7144 8668
0253 1724 2931 4360 6137 7159 9084
0382 1803 2960 4372 6197 7347 9119
0395 1843 3217 4403 6296 7547 9143
0406 1883 3275 4463 6543 7600 9187
0432 1897 3294 4576 6603 7650 9327
0679 1978 3338 4627 6626 7652 9397
0854 2028 3968 4832 6666 7759 9523
0866 2303 4010 5252 6706 7856 9598
0961 2352 4025 5414 6817 7932
0978 2384 4037 5671 6822 7945
1073 2493 4114 5763 6845 8146
1458 2549 4206 5764 6884 8427
1492 2596 4253 5824 6958 8431

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 745778
2nd Prize Rs.7000/- 89926
3rd Prize Rs.3500/-
12459 23142 23660 34901 45509
56174 56811 67958 78864 91556
4th Prize Rs.200/-
0287 1083 3298 5516 6155 6158 7120
7450 9416 9437
5th Prize Rs.100/-
2000 3234 4778 4819 5022 5089 7464
7508 8676 9004
6th Prize Rs.50/-
0007 1809 2916 4387 6056 7393 9187
0078 1823 2984 4611 6200 7458 9189
0138 1844 3085 4615 6327 7546 9202
0196 1969 3488 4753 6366 7575 9227
0466 1970 3553 4868 6416 7577 9381
0571 2008 3560 4921 6481 7600 9586
0746 2078 3782 4952 6572 7677 9685
0940 2133 3822 5087 6686 7897 9883
1048 2310 3837 5115 6771 8080 9993
1117 2363 3855 5186 6873 8294 9996
1352 2398 4147 5349 6949 8444
1392 2537 4157 5421 7054 8614
1439 2556 4194 5517 7152 8625
1539 2802 4282 5783 7160 8670
1687 2886 4383 5842 7175 8906

# జీవో నెంబరు1ని సమర్ధవంతంగా అమలు చేయాలి: సిఎం జగన్

**విజయవాడ,మే4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జీవో నెంబరు1ని సమర్ధవంతంగా అమలు చేయాలని సిఎం వైఎస్ జగన్ పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసారు.ఈ జీవోను కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డికి సిఎం జగన్ సూచించారు. పోలీసు శాఖకు సంబంధించి సీఎం జగన్ గురువారం కొన్ని కీలకాదేశాలు ప్రత్యేకంగా ఇచ్చారు.రోడ్లపై మీటింగ్‌లతో మనుషులు చనిపోయే పరిస్థితి ఉండకూడదన్నారు, కొందరు నేతలు తక్కువ మంది జనం తమ కార్యక్రమాలకు వస్తున్నారనే విషయాన్ని మరో విధంగా చూపించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.వాటిని ఎక్కువ మంది వచ్చినట్లుగా చూపించుకునేందుకు ఇరుకు ప్రదేశాల్లో,రోడ్ల కూడళ్ళలో సమావేశాలు నిర్వహిస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు.గతంలో చంద్రబాబు ఇలాగే పెట్టిన రెండు బహిరంగసభలు అమాయకులు ప్రాణాలు కొల్పోయారన్నారు.లా అండ్ ఆర్డర్ కచ్చితంగా అమలు కావాలన్నారు.జీవో నెంబరు 1ని అమలు చేసే విషయంలో వెనక్కు తగ్గవద్దన్నారు.

ఈ విషయంలో ఎవ్వరైనా చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేయాలన్నారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు వివరించాలన్నారు. ప్రజల ప్రయోజనం కోసమే జీవో నెంబరు 1ను జారీ చేసామన్నారు.ఈ విషయంలో వెనక్కుతగ్గేది లేదని స్పష్టం చేసారు.

# వరి రైతుకు ఉరి వేసుకునే దుస్థితి

>> రాసులను, మొలకలు వచ్చిన ధాన్యం గింజలను, నేలకొరిగి వర్షంలో తడిసి ముద్దయిన వరి చేలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులను పరామర్శించి వారితో మాట్లాడి పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారిని ఓదార్చారు. ప్రభుత్వ వైఫల్యమే ఈ దుస్థితికి కారణమని విమర్శించారు. వర్షాలు కురిసి పంట నష్టపోయి రైతు నిండా మునిగిపోతే వైఎస్సార్సీ ప్రభుత్వం చోద్యం చూస్తోందని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చోవడం కాదని, ఇక్కడకు వచ్చి నష్టాలను చూసి రైతులతో మాట్లాడవలసిన బాధ్యత లేదా అని చంద్రబాబు ప్రశ్నించారు. ఇటువంటి అసమర్థ, చేతగాని ముఖ్యమంత్రి మనకు అవసరమా..అని ప్రశ్నించారు. ఏప్రిల్ నెల ఆరంభంలోనే గోనె సంచులు సిద్ధం చేసుకుని ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం అలా చేయలేకపోవడంతో నేటికీ సగం చేలు కూడా కోతలు కాలేదన్నారు. కోతలు ఆలస్యం కావడం,.వర్షాలు రావడంతో రైతు నిండా మునిగిపోయాడని ఆవేదన వ్యక్తం చేసారు. వరి రైతు ఉరి వేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. వాతావరణ శాఖ, వ్యవసాయ శాఖ సమన్వయం చేసుకుని రైతులను అప్రమత్తం చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని చంద్రబాబు విమర్శించారు. ప్రభుత్వం గోనె సంచులను కూడా సరఫరా చేయలేకపోయిందని, సరఫరా చేసిన వాటిలో కూడా చిల్లులు పడిన గోనె సంచులు ఉన్నాయన్నారు. బాధ్యత లేని ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. ఈ జిల్లాలోనే ఉన్న పౌర సరఫరాల మంత్రి చేతకాని మంత్రి, కనీసం తన నియోజకవర్గంలో కూడా ధాన్యం కొనుగోలు చేయలేని చేతగానితనం ఆ మంత్రిది అన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిలు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి రావాలి.. క్షేత్రస్థాయిలో తిరగాలి...అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి....అని డిమాండ్ చేసారు. రైతులకు న్యాయం జరిగేవరకు తెలుగేదేశం పోరాటం ఆగదని హెచ్చరించారు. గోనె సంచులు, రవాణా, తేమ, నూకలు శాతం పేరుతో రైతులను దోచుకుంటున్నారన్నారు. ప్రభుత్వం అసమర్థతతో కౌలు రైతులు ఆత్మహత్యల్లో మన రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో ఉందన్నారు. రైతుల కష్టాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. నిర్దిష్టమైన హామీ ఇవ్వాలని చంద్రబాబు కోరారు. ఈ విపత్తు నుంచి రైతాంగాన్ని ఏ విధంగా కాపాడతారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేసారు. మారుమూల గ్రామం రైతులకు న్యాయం జరిగేంతవరకు తెలుగుదేశం అండగా ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఎన్నుకుని రైతులు మరణ శాసనం రాసుకునే పరిస్థితికి వచ్చారని టిడిపి అధినేత చంద్రబాబు విమర్శించారు. ముఖ్యమంత్రి నిర్దిష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు, ఉండి ఎమ్మెల్యేలు నిమ్మల రామానాయుడు, రామరాజు, మాజీ ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, గన్ని వీరాంజనేయులు, బూరుగుపల్లి శేషారావు, తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు పాతూరి రామ్‌ప్రసాద్ చౌదరి, పార్టీ నాయకులు గొర్రెల శ్రీధర్, దాసరి అప్పన్న, కిలపర్తి వెంకట్రావు, నందమూరు గ్రామ సర్పంచ్ శనగన వరలక్ష్మి రాంబాబు ఇంకా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**5-5-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి భరణి
పూర్ణిమ రా.10-42; స్వాతి రా.09-30
వర్జ్యం రా.03-06 ల 04-42
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వాహన యోగం. కుటుంబ సౌఖ్యం.

**వృషభం:** గృహ సౌఖ్యం. కుటుంబ పేరు ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయి.

**మిథునం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. వాహన యోగం.

**కర్కాటకం:** మానసికంగా చింతిస్తారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**సింహం:** చోర భయం పొంచి వుంది, అప్రమత్తంగా ఉండండి.

**కన్య:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం కుదుట పడుతుంది. చర్చలు ఫలిస్తాయి.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి లాభదాయకం. ఇతరులకు ఖర్చులధికం.

**వృశ్చికం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ పెద్దలను కలుసుకుంటారు.

**ధనుస్సు:** అనుకోని వార్తలు వింటారు. సామాన్య ధన లాభం.

**మకరం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందు లుంటాయి. విద్యార్థులకు విజయం.

**కుంభం:** స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**మీనం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఉత్సాహంగా గడుపుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



రాజీవ్‌నగర్‌లోని ఉద్యోగి ఇంట్లో పరిశీలిస్తున్న సిఐ మల్లికార్జున

# ఇళ్ల పట్టాల స్కాంపై ఎటువంటి చర్యలు?

### విచారణ సజావుగా సాగుతుందా?
### పోలీసు కేసుతో సరిపెడతారా?
### ఉన్నతాధికారులు స్పందించరేం?

**శ్రీకాళహస్తి,మే 4 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నిరుపేదలకు చెందా ల్సిన వేల ఇళ్లస్థలాలు కొందరు దళారులు, రాజ కీయ ముసుగు కప్పుకున్న వారి చేతిలో చేరాయి. ఏళ్ల తరబడి ఈ పట్టాల విక్రయ వ్యాపారం సజా వుగా దళారులు కొందరు రెవెన్యూశాఖలోని ఉద్యో గుల సహాయంతో సాగిస్తుంటే నాలుగేళ్లుగా కనబడని అవినీతి, అక్రమాలు ఒక్కొసారిగా బయట పడటానికి కారణా లేమిటని జనం చర్చించుకుంటున్నారు. అయితే ఈ పట్టాల భాగోతంపై జిల్లా ఉన్నతాధికారి పెదవి విప్పకపోవటంపై ప్రజల్లో ఈ కేసు కేవలం 'పోలీసుఫిర్యాదుతో' సరిపెడతారా?అనేది చర్చనీయాంశంగా మారింది. ఒకటా రెండా? 1621 పట్టాలు ఓ ఉద్యోగి ఇంటిలో బయట పడింది. ఆ ఒక్కడే ఈస్కాంకు పాల్పడటం సాధ్యమా?

**అధికారుల సీళ్లు లభ్యం:**

శ్రీకాళహస్తిలో మూడు రోజుల పాటు రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులను శాసనసభ్యుని ఆదేశాలతో అక్రమ పట్టాల విక్రయాలకు సంబం ధించి విచారణ జరపగా 1621 పట్టాలు దొరికాయి. అయితే వీటితో పాటు ఆతని ఇంటిలో పట్టాలతో పాటు జిల్లా కలెక్టర్,ఆర్‌డిఓ, తహాశీల్దార్లు, కమిష నర్ల సీళ్లు గుట్టలు గుట్టలుగా పట్టాలు బయట పడ్డాయి. ఇది ఏమిమిస్టరీ అనేది చర్చనీయాంశంగా మారింది.అయితే గత మూడేళ్లుగా రాజీవ్‌నగర్‌లో అక్రమ వ్యాపారాలు విచ్చల విడిగా మారింది. ఈ విక్రయాల్లో కొందరు అధికార పార్టీకి చెందిన అనుయా యులు, కొందరు మీడియా వారు కీల కంగా మారారు.ఈ విక్రయాలు తారాస్థాయికి చేరుకొని ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ తతం గంలో ఒక్క మున్సిపల్ ఉద్యోగియే కాదు. ఆయనకు అండదండలుగా ఉన్న వారెవరో విచారణలో తేలాల్సి ఉంది.

**ఒక్క రాజీవ్‌నగర్ ఏమిటి?**

శ్రీకాళహస్తి సమీపంలోని రాజీవ్‌నగర్‌లో పట్టాల భాగోతం వెలుగు చూసింది. ఇది సుమారు రూ.64కోట్లు కుంభకోణంగా మారింది. అయితే ఒక్క రాజీవ్ నగర్ ఏమిటి? ఆ పరిసరాల్లోని కైలాసగిరి కాలనీ, ఉపాధ్యాయనగర్, టైలర్స్ కాలనీ, నాయిబ్రాహ్మణ కాలనీల్లో గతంలో నిరుపేదలకు ఇచ్చిన పట్టాలపై కూడా కొందరు అధికార పార్టీ అంటూ హంగామా సృష్టిస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు. ఇప్పటికే టైలర్స్ కాలనీలో కొన్ని ఇంటి స్థలాలను రిజర్వ్ చేసుకున్నట్లు సమాచారం ఇక నాయి బ్రాహ్మణ కాలనీల్లో 1997లో 151మందికి పట్టాలు ఇచ్చారు. ఇక్కడకూడా రిజర్వ్ చేసుకున్నట్లు వాపోతున్నారు. మరి విచారణ ఇక్కడ జరగదా? అని చర్చించుకుంటున్నారు.టైలర్స్ కాలనీలో అధికార పార్టీ ముసుగులో ఓ టైలర్ ఎక్కడ ఖాళీ కనబడితే అక్కడ పాగావేయమని చక్రం తిప్పుతున్నారు. విచ్చల విడిగా అమ్ము కుంటూ కోట్ల ఖర్చుపెట్టి ఇళ్లు నిర్మించుకుంటూ కార్లు కొనుక్కోవటం ఆ వర్గాల్లోనే కుత కుత లాడుతుంది.మరి ఈ అక్రమాలపై విచారణ జరగదా? అని ప్రశ్నిస్తున్నారు. అధికారులకు ఈ అక్రమాలు, ఆక్రమ ణలు కనబడవా?అని ప్రశ్నిస్తున్నారు.

**కొనుగోలు చేసిన వారి గుండెల్లో రైళ్లు:**

శ్రీకాళహస్తికి చెందిన నిరుపేదలు రాజీవ్‌నగర్ పరిసరాల్లోని జగనన్న కాలనీల్లో కారుచౌకగా ఇంటి స్థలాలు దొరుకుతున్నాయని కొందరు నిరుపేదలు కొనుగోళ్లు చేసారు. అయితే అమ్మిన వారికి పటా ట్లేదు. కొనుగోలు చేసినవారికి ఆధారాల్లేదు. ఓ అగ్రిమెంట్ కాగితాల్లో వ్యాపా లావాదేవిలు సాగించటం దాని ఆధారంగా విఆర్‌ఓను మేనేజ్ చేసి సర్టిఫికేట్ తీసుకొని విద్యుత్‌శాఖకు మామూళ్లు ముట్టజెప్పి ఒక్కొక్క కనెక్షన్‌కు రూ.30వేలు విద్యుత్‌శాఖకు ఇచ్చి విద్యుత్ కనెక్షన్లను తీసుకొన్నారు. పక్కాగృహాలు నిర్మించుకున్నారు.ఈ తతంగంలో నిరుపేదల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

**విచారణలో తగ్గేది లేదు:**

ఈ పట్టాల భాగోతం గురించి పరిశీలిస్తున్న ఓ ఉన్నతస్థాయి రెవెన్యూ అధికారిని వివరణ కోరగా పట్టాల భాగోతం తన దృష్టికి వచ్చింది. విచారణ చేయమని ఆదేశించామన్నారు. అయితే ఒక్క మున్సిపల్ ఉద్యోగియే కాదు. మరో దళారి కూడా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని అయితే ఆతని గురించి ఎవరూ రాతమూలకంగా ఫిర్యాదు చేయ లేదని వివరణ ఇచ్చారు.అయితే విచారణలో 'తగ్గేది లేదని' తనఅభిప్రాయంగా చెప్పారు. ఎట్టకేలకు రెవెన్యూ శాఖ చిరుద్యోగిపై పోలీసులకు ఫిర్యాదు చేసారు.



గుహల్లో బండరాళ్లను తొలగిస్తున్న గ్రామస్థులు

### 'గుండం ఆంజనేయస్వామి' సమీపంలో

## బయల్పడిన గుహాలు'

### కిలోమీటరు మేర గుహ ఉన్నట్లు గుర్తింపు

**కోరుమానుపల్లె(కొలిమిగుండ్ల), మే 4, ప్రభాత వార్త:** మండలంలోని కోరుమానుపల్లె సమీపంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గుండం అంజనేయస్వామి సమీప కొండల్లో గుహలు బయటపడ్డాయి. దీంతో మండలంలో గుహలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. గుండం అంజనేయస్వామి అలయంలో పూజలు చేసే శివస్వామి కొండవైపు వెళ్లి వుండగా, కొండకు గుహలాంటి మార్గం కనిపించింది. అయితే పెద్ద బండరాళ్లు అడ్డుగా వుండడంతో అవి గుహలు అన్న విషయం ఇంత కాలం గుర్తించలేదు. శివ స్వామి గ్రామస్థులు కొండయ్యగౌడు, రామక్రిష్ణా రెడ్డి, పలువురు గ్రామపెద్దలు అక్కడికి చేరుకొని బండరాళ్లు తొలగించే పక్రియ చేపట్టారు. దీంతో గుహలకు దారి కనిపించింది. దీంతో గ్రామస్థుల ఆధ్వర్యంలో గుహలోని దారిలో అడ్డుగా వున్న రాళ్లను తొలగిస్తున్నారు. సుమారు కిలోమీటరు మేర దారి కనిపించిందని గ్రామస్థులు పెర్కొంటు న్నారు. మరింత అభివృద్ధి చేస్తే గుహలు ఎంతమేర వున్నాయన్న విషయం బయటికి వస్తుందని తెలిపారు. గుండం అంజనేయ స్వామి సమీపంలో గుహలు బయట పడ్డాయని తెలియడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు గుహలు చూడటానికి ఆసక్తి కనబరుస్తున్నారు.

## మచిలీపట్టణం మెడికల్ కాలేజీలో తరగతుల ప్రారంభానికి కేంద్రం అనుమతి

### ఈ విద్యాసంవత్సరం నుంచే కళాశాల ఆరంభం: మాజీమంత్రి పేర్ని నాని

**విజయవాడ, మే4, ప్రభాతవార్త ప్రతినిధి:** మచిలీపట్టణంలో ప్రభుత్వ వైద్యకళాశాలల్లో తరగ తుల ప్రారంభానికి కేంద్రం అన్ని అనుమతులను ఇచ్చింది. 2023-24 విద్యాసంవత్సరం నుంచి ఈ కళాశాల్లో తరగతులు ఆరంభమవుతాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) తెలిపారు.ఈ విద్యా సంవత్సరం 150 సీట్లతో ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభమవుతాయని నాని వివరించారు.మచిలీపట్టణంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు ప్రతిపాదన 25 ఏళ్లకు పూర్వమే వచ్చింది. అయితే కార్యచరణకు నోచుకోలేదు. ప్రజాసంకల్ప యాత్ర, ఎన్నికల ప్రచార సమయంలో మచిలీపట్టణంలో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. అనుకున్నట్లుగా శరవేగంతో మచిలీ పట్టణంలో 67 ఎకరాల విస్తీ ర్ణంలో రూ.550కోట్లతో వైద్యకళాశాల కోసం భవన సముదాయాన్ని నిర్మాణాన్ని పూర్తి చేసారు.బందరు బ్రిటిష్ కాలం నాటి నుంచి రాజకీయ సామాజిక ప్రాధాన్యత కలిగి వుంది.కీలక సముద్ర రవాణా కేంద్రంగా వున్న మచిలీపట్టణం పలు విధాలుగా ప్రసిద్ధి చెందింది. భౌగోళికంగా సముద్రతీ రంలో కృష్ణాజిల్లాకు శివారుఉండటంతో జిల్లాకేంద్రమైన్పటికి అంతగా అభివృద్ధి చెందలేదు. ఒకప్పుడు రోల్డుగోల్డునగలకు ఇప్పుడు వన్‌గ్రామ్‌గోల్డు జ్యూయ లరీకి గుర్తింపు పొందిన మచిలీపట్టణం ఇప్పుడి ప్పుడు విద్యాకేంద్రంగా అభివృద్ధి చెందుతుంది.ఈ నేపథ్యంలో ప్రభుత్వ వైద్యకళాశాల అందుబాటు లోకి వచ్చింది. బందరులో మెడికల్ కాలేజీ ఏర్పా టుకు సహకరించిన సిఎం జగన్‌కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే నాని మీడియా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ నెల 22న బందరు పోర్టు నిర్మాణా నికి సిఎం జగన్ శంకుస్థాపన చేస్తారని నాని తెలిపారు.

## రంగన్నకు తీవ్ర అస్వస్థత

### హైదరాబాదుకు తరలింపు

**పులివెందుల, మే 4, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రధాన సాక్షిగా ఉన్న వాచ్‌మెన్ రంగన్న ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. రంగన్నకు అస్మా, వయసు పైబడటం, తదితర కారణాలతో అనారోగ్యం పాలయ్యాడు. ఈ మధ్యకాలంలో ఆరోగ్యం క్షీణించడంతో పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి రెండు రోజుల క్రితం తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం తిరుపతి స్విమ్స్‌కు తలరించారు. అక్కడ కూడా ఆరోగ్యంలో ఎలాంటి మార్పులు రాకపోవడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజున నిందితులు లోపలికి వచ్చిన విషయంలో రంగన్న ప్రధాన సాక్షిగా ఉన్నాడు. దీంతో రంగన్న ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఈ కేసులో ఎటువంటి మలుపులు రావడానికి కారణం అవుతుందోనన్న సందేహాలు వినిపిస్తున్నాయి.


Ref:No. B1/259 /2022, date: 26 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం. VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్తాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.2.50 సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం తూర్పుగోదావరి జిల్లా, వి.ఆర్.పురం మండలం, కొల్లూరు (డి. పట్టా) గ్రామంనకు సంబంధించిన భూములు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబందిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూసేకరణ). పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ అవసరమగు నిధులను సమకూర్చినందున. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.2.50 సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో ముంపు ప్రాంతము నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

జిల్లా: అల్లూరి సీతారామరాజు మండలం : వి.ఆర్.పురం గ్రామం : కొల్లూరు (డి.పట్టాభూమి)

| క్రమ సంఖ్య | సర్వే నెం | మొత్తం విస్తీర్ణం ఎ. సెం | భూ సేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు | తరగతి | పట్టాదారు పేరు | అనుభవదారు/ ఆసక్తి గల వారు | సరిహద్దులు | | | | చెట్లు మరియు కట్టడము వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | |
| 1. | 6/2 | 2.50 | 2.50 | మెరక | సూర్రు పండరెడ్డి తండ్రి వీరపురెడ్డి | సూర్రు లక్ష్మి భర్త పండరెడ్డి | 3 | 7 | 8 | 6/1 | -- |
| | | | 2.50 | | | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, వి.ఆర్.పురం యూనిట్-1, చింతూరు నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం లోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూ సేకరణ వలన నిర్వాసితులయిన వారు ఎవ్వరును లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వట గానీ తొలగించుట గానీ,చేయవలెను.

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref:No. B1/326 /2022, date: 29 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం. VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్తాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 125, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.7.42 సెంట్లును ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ క్రింద అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం, ఎ.వీరవరంగ్రామం నందలి ముంపు భూమిని ప్రజాహిత కార్యాలయాలకు అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో ముంపుకు గురియగు నిమిత్తము భూములు అవసరమైనట్లు ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, భూసేకరణ, నష్టపరిహారం,పునరావాస, పునరుపాధి కల్పన చట్టం-2013 నందలి 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ). పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ అవసరమగు నిధులను సమకూర్చినందున. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.7.42 సెంట్లను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో ముంపు ప్రాంతము నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

జిల్లా: అల్లూరి సీతారామరాజు మండలం : దేవీపట్నం గ్రామం : ఎ. వీరవరం

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | వర్గీకరణం | మొత్తం విస్తీర్ణం ఎ. సెం | భూ సేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు | సంబంధిత ఆసక్తి గల ఆసామిపేరు మరియు చిరునామా | దిక్కులు వివరములు | | | | చెట్లు/ కట్టడము లు వగైరా వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1. | 106/2ఎ | రైతు పుంజ | 4.15 | 2.79 | బదిరెడ్డి రాజబాబు (తండ్రి) జోగయ్య | 106/1 | 107 | 110 | 106/1 | -- |
| 2. | 107/1 | రైతు పుంజ | 2.77 | 2.72 | తాతి బుల్లియమ్మ (భర్త) గంగన్న | 107/1 | 108, 110 | 108, | ఆర్.ఎఫ్ | -- |
| 3. | 123/2ఎ | వేస్ట్ | 5.53 | 1.91 | నల్లా బుల్లమ్మ (భర్త ) పోసియ్య | 137 | 141 | 137, 141 | 123/1 | -- |
| | | మొత్తం | | 7.42 | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం. లోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

చట్టం లోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ) వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ సేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరూ.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వట గానీ తొలగించుట గానీ,చేయవలెను.

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref:No. B1/262 /2022, date: 29 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం. VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్తాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.2.00 సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం తూర్పుగోదావరి జిల్లా, వి.ఆర్.పురం మండలం, శ్రీరామగిరి (డి. పట్టా) గ్రామంనకు సంబంధించిన భూములు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబందిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్‌లను సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.2.00 సెంట్ల భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

జిల్లా: అల్లూరి సీతారామరాజు మండలం : వి.ఆర్.పురం గ్రామం : శ్రీరామగిరి (డి.పట్టాభూమి)

| క్రమ సంఖ్య | సర్వే నెం | మొత్తం విస్తీర్ణం ఎ. సెం | భూ సేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు | తరగతి | పట్టాదారు పేరు | అనుభవదారు/ ఆసక్తి గల వారు | సరిహద్దులు | | | | చెట్లు మరియు కట్టడము వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | |
| 1. | 9 | 2.00 | 2.00 | మెరక | గెడ్డం నాగయ్య తండ్రి బుచ్చయ్య | గెడ్డం సుందర రాముడు తండ్రి : నాగయ్య గెడ్డం సత్య నారాయణ తండ్రి నాగయ్య కాకర్ల సీతా రత్నం భర్త పుల్లారావు గెడ్డం వెంకన్న తండ్రి నాగయ్య | ఆర్. యఫ్ | 9/3 | 6 | 9/1 | -- |
| | | 4.50 | 4.50 | | | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, వి.ఆర్.పురం యూనిట్-2, చింతూరు నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం లోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూ సేకరణ వలన నిర్వాసితులయిన వారు ఎవ్వరును లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వట గాని తొలగించుట గాని చేయవలెను.

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref:No. B1/315 /2022, date: 29 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం. VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్తాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 125, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.7.26 సెంట్లును ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో ముంపు ప్రాంతము నిమిత్తం, భూములు అవసరమైనవని ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరం, 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబందిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ). పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ అవసరమగు నిధులను సమకూర్చినందున. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.7.26 సెంట్లను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణంలో ముంపు ప్రాంతము నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

జిల్లా: అల్లూరి సీతారామరాజు మండలం : దేవీపట్నం గ్రామం : నేలకోట

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | వర్గీకరణం | మొత్తం విస్తీర్ణం ఎ. సెం | భూ సేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు | పట్టాదారు పేరు | సంభందిత ఆసక్తి గల ఆసామిపేరు మరియు చిరునామా | దిక్కులు వివరములు | | | | చెట్లు/ కట్టడము లు వగైరా వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) | (12) |
| 1. | 104-2 | రైతు పుంజ | 2.45 | 1.07 | తెల్లం సంకురు దొర తండ్రి చంట బ్బాయి | కలగల జానకీ రామయ్య (తండ్రి) పుల్లయ్య కలగల గంగయ్య (తండ్రి)పుల్లయ్య కలగల వెంకన్న (తండ్రి)పుల్లయ్య కలగల వీరన్న (తండ్రి)పుల్లయ్య కరగ శ్రీనివాస రావు (తండ్రి )వీరన్న | స.నె 105 | స.నెం 100, 101, 102 | స.నెం 107 | స.నె 103 | --- |
| 2. | 112-2 | త.క.గ | 5.53 | 5.53 | కదుల సీతమ్మ (భర్త) వెంకట రెడ్డి కదుల | చెదల నరసారెడ్డి (తండ్రి) కన్నారెడ్డి కడుముల మాగిరెడ్డి వలల | కొండ స.నెం | స.నెం 111 స.నెం | స.నెం 116 స.నెం | స.నెం 107 | --- |
| 3. | 116/1ఎ | త.క.గ | 0.98 | 0.66 | భద్రారెడ్డి (తండ్రి) నరసారెడ్డి | నరసారెడ్డి | 117 | 113 | 116/పార్ట్ | కొండ | --- |
| | | మొత్తం | | 7.26 | | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం. లోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

చట్టం లోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ) వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ సేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరూ.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వట గానీ తొలగించుట గానీ,చేయవలెను.

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref:No. B1/261 /2022, date: 28 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం. VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్తాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ - 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.4.50 సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం తూర్పుగోదావరి జిల్లా, వి.ఆర్.పురం మండలం, కల్తనూరు (డి. పట్టా) గ్రామంనకు సంబంధించిన భూములు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబందిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్‌లను సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.4.50 సెంట్లు భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

జిల్లా: అల్లూరి సీతారామరాజు మండలం : వి.ఆర్.పురం గ్రామం : కల్తనూరు (డి.పట్టాభూమి)

| క్రమ సంఖ్య | సర్వే నెం | మొత్తం విస్తీర్ణం ఎ. సెం | భూ సేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు | తరగతి | పట్టాదారు పేరు | అనుభవదారు/ ఆసక్తి గల వారు | సరిహద్దులు | | | | చెట్లు మరియు కట్టడము వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | |
| 1. | 12/1 23 | 3.00 | 3.00 | మెరక | కొండ్ల ధర్మరాజు రెడ్డి తండ్రి తమ్మిరెడ్డి | కొండ్ల ధర్మరాజు రెడ్డి తండ్రి తమ్మిరెడ్డి | ఆర్. యఫ్ | 13 | 11 | 12/1 ఎ | జీడితోట మామిడి-2 తాడి-21 |
| 2. | 13/2 | 1.05 | 1.05 | మెరక | కొండ్ల ధర్మరాజు రెడ్డి, తండ్రి తమ్మిరెడ్డి | కొండ్ల ధర్మరాజు రెడ్డి, తండ్రి తమ్మిరెడ్డి కెచ్చల సన్యాసమ్మ కదల నారాయణమ్మ మరియు కొండ ప్రాంతం | ఆర్. యఫ్ | 15 | 14 | 13/1 | |
| 3. | 17/2 | 0.45 | 0.45 | మెరక | కెచ్చల కోటిరెడ్డి తండ్రి సన్యాసిరెడ్డి | కెచ్చల కోటిరెడ్డి తండ్రి సన్యాసిరెడ్డి కదల గోపిరెడ్డి తండ్రి లచ్చిరెడ్డి | ఆర్. యఫ్ | ఆర్. యఫ్ | 18 | 17/1 | తాటి-24 |
| | | 4.50 | 4.50 | | | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, వి.ఆర్.పురం యూనిట్-2, చింతూరు నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం లోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూ సేకరణ వలన నిర్వాసితులయిన వారు ఎవ్వరును లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వట గాని తొలగించుట గాని చేయవలెను.

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

వార్త


రాజకీయాలు సాధువుల కోసం,
సన్యాసుల కోసం కాదు.

-లోకమాన్య బాలగంగాధర్ తిలక్

# 'చూసే' వారే కానీ చేసేవారేరి?

అవసరానికి రాని చుట్టాన్నే కాదు దేవుడిని సైతం వదిలివేయలేమని సుమతీ శతకకారుడు అన్నారు. ఎంతో అనుభవంతో చెప్పిన మాటలివి. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాల్సిన బాధ్యత గుర్తు చేసేందుకే సుమతీ శతక కారుడు ఈ వ్యాఖ్యలు చేశారు. కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన గురుతర బాధ్యత ప్రజానాయకుల అందరిపై ఉంది. హోదా అనేది సౌకర్యాలు అనుభవించడానికే కాదు, అంతకుమించిన బాధ్యత ఉంటుంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ప్రకృతి సృష్టిస్తున్న బీభత్సంతో సర్వం కోల్పోయి సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులను ఆదుకోవడంలో ప్రజాప్రతినిధులు మాటలు తప్ప చేతలు అంతగా చూపడంలేదని విమర్శలు వెల్లుబుకుతున్నాయి. గత రెండు,మూడు వారాలుగా కురుస్తున్న అకాల వర్షాలతో చేతికి అందాల్సిన పంట నీటిపాలైంది. ఒకటి, రెండు కాదు, వందలు, వేలుకాదు తెలంగాణలోని దాదాపు పది లక్షల ఎకరాలు నీటమునిగినట్లు ప్రాథమిక అంచనాను బట్టితెలుస్తున్నది. అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగాలేదు. పెట్టుబడి అంతాపెట్టి చేయాల్సిన కష్టమంతా చేసిన తర్వాత ఇక పంటలు నూర్పిడిచేసి మార్కెట్‌కు తీసుకువెళ్లి అమ్ముకుందామనుకున్న దశలో ఈ అకాల వర్షాలతో నీటిపాలయ్యాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు కళ్లముందే నీటిలో కొట్టుకుపోతుంటే ఆ అన్నదాతలు పడిన, పడు తున్న వేదన వర్ణించలేం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు ఆర్థికసహాయం ప్రకటించింది.ఈ నెలపన్నెండో తేదినుండి పంపిణీ చేయబోతున్నారు. అయితే నష్టపోయిన రైతుల గుర్తింపులో కొందరు అధికారులు సమగ్రంగా వివరాలు సేకరించలేక పోతు న్నారనే విమర్శలు వెల్లుబు కుతున్నాయి. ముప్పైశాతం నష్టపోతే ఎలాంటి పరిహారం ఉండదని కొన్నిప్రాంతాల్లో చెప్తున్నట్లు సమాచారం. మరి కొన్ని ప్రాంతాల్లో రాజకీయ ఒత్తిడిలకు లోబడి నిర్ణయాలు తీసుకుంటుండడంతో అర్హులైన కొందరు రైతులు నష్టం జరుగుతున్నదని ఆరో పణలు వస్తున్నాయి. ఇక కౌలు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. చాలామంది కౌలురైతులు రికార్డుల్లో నమోదు చేసుకోలేదు. భూయజ మానులు అందుకు అంగీకరించకపోవడంతో నోటిమాట పైనే కౌలుకు తీసు కొని సాగుచేసుకున్నారు. రికార్డుల్లో లేకపోతే తాము ఏమీచేయలేమని కొందరు అధికారులు స్పష్టం చేస్తున్నా రు. దీంతో వారిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఇక కేంద్ర పెద్దలు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు గురిచేస్తున్నాయి. ఇంత పెద్దఎత్తున నష్టం జరిగి రైతులు అష్టకష్టాలుపడుతుంటే కనీసం ఆకాశ మార్గంలోనైనా వచ్చి హెలికాప్టర్‌లో నుంచి తొంగిచూసే సమయం, తీరిక కూడా లేకపోవడంపై తీవ్రవిమర్శలు వస్తున్నాయి. కష్టాల కడలిలో ఉన్న వారిని ఆదుకునేందుకు కేంద్రం ఇప్పటి వరకు ఎలాంటి తాత్కాలిక సహాయం కూడా ప్రకటించక పోవడం దురదృష్టకరం. గతంలో ఎన్నో సార్లు ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులను ఆదుకునేందుకు తాత్కాలిక సహాయం ప్రకటించిన సందర్భాలు ఎన్నోఉన్నాయి. ఈసారి ఆ కోణంలో ఆలో చించి, చేయూతనందించకపోడం దురదృష్టకరం. ఇక ఇలాంటి విపత్తులు సంభవించినప్పుడు ఆయా జిల్లా కలెక్టర్లు ఎంతో చొరవ తీసుకొని పరిస్థితులను పరిశీలించి అన్నార్తులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టేవారు. అవ సరం అనుకుంటే అక్కడక్కడే కొన్ని నిధులు మంజూరు చేసి ఆదుకునే ప్రయత్నం చేసేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. అన్నింటికి పై అధికారుల ఆదేశం కోసం ఎదురుచూస్తున్నారు. ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేకపో తున్నారు.దీంతో కొన్నిప్రాంతాల్లో పరిస్థితి విషమిస్తున్నది. ప్రజాప్రతినిధులెందరో పరామర్శల పేరుతో బాధితులను ఓదార్పులతో వాచావాత్సల్యం చూపిస్తున్నారు. దీనికితోడు స్వచ్ఛంద సంస్థలను సమాయత్తపరిచి కార్యోన్ముఖులను చేసి రంగంలోకి దించడంలో కూడా అధికా రులు ఆశించిన మేరకు పనిచేయడంలేదనే చెప్పొచ్చు.మరో రెండు,మూడు రోజులు ఈవర్షాలు కొనసాగడంతోపాటు బంగాళాఖాతం లో ఏర్పడిన వాయుగుండం తుఫాన్‌గా మారి విరుచు కుపడే అవకాశాలున్నట్లు వాతావరణ పరిశోధనా కేంద్రాలు ఇప్పటికే హెచ్చరిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో భారీ, అతి భారీవర్షాలు కురిసే సూచనలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు. ఈ వార్తలు బాధితులను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే నీళ్లల్లో నాని నామ మాత్రంగా నిలిచి ఉన్నఇళ్లు ఈ తుఫాన్‌దాటికి తట్టుకోగలు గుతాయా అనేది అనుమానంగా ఉంది. ఇక రోజువారీ కూలీల పరిస్థితి చిన్నాచితక వ్యాపారుల పరి స్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇలాంటి పరిస్థితు ల్లో వారికి కావాల్సింది తక్షణ సహాయం. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన సమయమిది. ముందుగా ధాన్యం కొనుగోలును యుద్ధప్రాతిపదికపై పూర్తి చేయాలి. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించ డం ఆహ్వానించదగిన పరిణామం. రబీ సీజన్ ఈ నెలతో ముగుస్తుంది.మళ్లీ ఖరీఫ్‌కు సమాయత్తం కావాల్సిన తరుణమిది. ఈ దశలో వారికి సాగుకు పెట్టుబడి అవసరం. అందుకు ప్రభుత్వం నడుం కట్టాలి. నష్టపోయిన రైతులకు కొంతమేరకైనా రుణాలు మాఫీతోపాటు రీషెడ్యూల్ చేయాలి. కొత్త రుణాలు మంజూరు చేయించాలి. ఇలా ఎన్నో సమస్యలు వారిని వేధిస్తున్నాయి. దీన్ని రాజకీయంగా వాడుకునేందుకు కొందరు నాయకులు, పార్టీలు ఉండనే ఉన్నారు. ముఖ్యంగా కేంద్రప్రభుత్వం చొరవచూపాలి. మీనమేషాలు లెక్క పెట్టకుండా పరామర్శలతో ముగించకుండా ఆపదలో ఉన్న అన్నదాతలకు చేయూతనిచ్చేందుకు ముందుకు రావాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా అక్కరకు రాని చుట్టం... ప్రజలకు గుర్తురాక తప్పదు.

> తాను చెప్పిన మాటలపై
> రాజకీయవేత్తకు నమ్మకం ఉండదు
> కాబట్టి ఇతరులు వాటిని నమ్మితే
> అతను ఆశ్చర్యపోతాడు.



చార్లెస్ డిగాల్

> రచయిత మేధావిలా ఆలోచించాలి
> కానీ, సగటు మనిషికి
> అర్థమయ్యేంత సులువుగా రాయాలి.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### అమరావతికి కూడా శంకుస్థాపన!

నాలుగు సంవత్సరాలుగా చేష్టలుడిగి, ఇప్పుడు గత ప్రభుత్వంలోఅన్ని ఏర్పాట్లుచేసుకున్నా, శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరల శంఖుస్థాపన చేయడం, పత్రికల్లో భారీ ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉంది. పనిలోపనిగా అమరావతికి కూడా ఓ శంఖుస్థాపన రాయివేస్తే ప్రజలకు రాజధాని లేదన్న ఆందోళన తొలగిపోతుంది. ఎన్నికల్లో గెలిపిస్తే బ్రహ్మాండమైన రాజధాని నిర్మిస్తామని నమ్మబలకవచ్చు. అక్కడ సొంతంగా ఇల్లు కలిగి ఉండడం, నాలుగేళ్లుగా అక్కడి నుంచే మచ్చలేని పాలన ఇచ్చినందున ధైర్యంగా ముందుకు వెళ్లవచ్చు. కాపురాలు ఎక్కడ పెట్టుకున్నా ప్రజలకు పట్టింపు లేదు.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### ముంచుకొస్తున్న నీటి ఎద్దడి!

అధికవర్షాలు,అకాల వర్షాలు,వరదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇప్పుడు తాగునీటి సమస్య చాలా జటిలంగా మారింది. కోస్తా జిల్లాల్లో నగరాల నుండి వస్తున్న మురుగు నీరు అంతా కాలువల ద్వారా గ్రామాల్లో చెరువులకు చేరడం,అదే నీటిని సరిగాశుద్ధి చేయకుండా గ్రామీణులకు సరఫరా చేస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో కామెర్లు, ఇతర వ్యాధులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. సముద్ర తీరప్రాంతంలోని వారి పరిస్థితి మరింత దయనీయంగా మారింది. అలాగే మెట్ట ప్రాంతాలలోని గ్రామాలకు కూడా నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. ట్యాంకర్లతో సరఫరా అందని ద్రాక్షగానే మిగిలిపోయింది.పాలకులు గ్రామాల్లో రక్షిత మంచినీటి సరఫరాకు ప్రాధాన్యం ఇవ్వాలి. అలాగే తాగు నీటిజలాశయాలను, ట్యాంకులను తరచూ శుద్ధి చేయాలి. ఆధునికసాంకేతిక పరిజ్ఞానంతో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### న్యాయస్థానాల తీర్పులు గౌరవించాలి

రాష్ట్రంలోఅమరావతి రాజధాని గ్రామాల్లో కోర్టుతీర్పులకు విరుద్ధంగా సి.ఆర్.డి.ఎ అధికారులు ఇళ్ల స్థలాల పనులను ప్రారంభించడం సబబుకాదు. ఈఅధికారులు న్యాయస్థానాల తీర్పులు గౌరవించకపోతే కోర్టుమెట్లు ఎక్కాల్సి ఉంటుందని గ్రహించాలి.ఈ విపత్కర పరిస్థితుల్లో రైతులను మరింత క్షోభకు గురిచేయడం పాలకుల రాక్షస సంస్కృతికి అద్దంపడుతున్నది. ఈ పోకడలుప్రజాస్వామ్యవ్యవస్థకుమంచిదికాదు. న్యాయ స్థానాల తీర్పులుఉల్లంఘిస్తే తగినమూల్యంచెల్లించుకోవాల్సి ఉంటుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### టెట్ ఉత్తీర్ణులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరుసగా ఉద్యోగ నియామక నోటిఫికేషన్లు ఇస్తుండటంతో ఉపాధ్యాయ అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైనవారు గంపెడాశలు పెట్టుకున్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని ఖాళీల భర్తీకి టీచర్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ కూడావెలువడుతుందని భావించారు. నోటిఫికేషన్ వెలువడే సూచనలులేకపోవడంతో వారంతా నిరాశానిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్నారు.తెలంగాణ రాష్ట్రప్రభుత్వం2016 నుంచి ఇప్పటివరకు మూడుఉపాధ్యాయ అర్హతపరీక్షలు నిర్వహించింది. 2016,2017ల్లో నిర్వహించిన టెట్‌లలో రెండు లక్షల మందికిపైగా ఉత్తీర్ణులయ్యారు. 2022 జూన్‌లో నిర్వహించిన టెట్‌లోమరో రెండులక్షల మందికిపైగా ఉత్తీర్ణులయ్యారు. మూడుపరీక్షల్లో నాలుగు లక్షల మందికి పైగా అర్హత సాధించినా ఇప్పటివరకు ప్రయోజనం లేకుండాపోయింది. ఏడేళ్లుగా టీఆర్టీ నోటిఫికేషన్ కొరకు ఎదురుచూస్తూనే ఉన్నారు. వెంటనే నియామక నోటిఫికేషన్ ఇవ్వాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### బస్సుల సమాచారం

టిఎస్ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యం బస్సుల రాకపోకల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా ట్రోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయాలి. ఏ బస్సు ప్పుడు వస్తుంది, ఎన్ని గంటలకు వస్తుంది, బస్సు ప్రస్తుత లోకేషన్ వంటి సమాచారం ప్రయాణికులకు అందుబాటులో ఉండాలి.బస్సుల నంబర్లు టిఎస్ఆర్‌టిసియాప్ ద్వారా లోకేషన్ తెలుసుకునే విధంగా ఉండాలి. రైళ్ల సమాచారం ఏ రైలు ఎప్పుడు వస్తుందో తెలుసుకునే విధంగా అదేతరహాలో ప్రయాణికులకు బస్సుల సమయపాలన వివరాలు తెలుసుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### పెరుగుతున్న నేరాలు

నేరాలు,హత్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి.తమకి, తమ కుటుంబానికి అన్యాయంచేశారనే కారణంవల్ల, ప్రేమవ్యవహారాలవల్ల హత్యలు చేసి జైళ్లలో మగ్గిపోతున్నారు. కొన్ని కేసుల్లో అక్రమ సంబంధాల వల్ల కూడా హత్యలు చేస్తున్నారు. ప్రస్తుత కాలంలోటెక్నాలజీ బాగా అభివృద్ధిచెందింది. తమను పోలీసులు పట్టుకోరనే భావనతో హత్యలు చేస్తూ ఉండవచ్చు. కానీ సెల్ ఫోన్ లోకేషన్, సిసికెమెరాల సహాయంతో పోలీసులు సులభంగా పట్టుకుంటారనే విషయాన్ని గుర్తించి హత్య అనే ఆలోచన రాకుండా బతకడం మంచిది.

-ఎస్.కె. యాకుబ్‌పాషా, ఖమ్మం

# నిరుద్యోగితపై అన్ని ప్రభుత్వాలది అదే వైఖరి!

**ప్రభుత్వ ప్రాధాన్యతాక్రమంలో ఉపాధి ఉద్యోగాల కల్పన ప్రధానమైన అంశంగా,అజెండగా మారనంతకాలం నిరుద్యోగానికి పరిష్కారం దొరకదు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్టు ప్రకారం రాబోయే ఐదేళ్లలో 1.4 ఉద్యోగాలకు కోతపడే అవకాశం ఉందని చెబుతున్న నేపథ్యంలో ఆర్థిక మాంద్యం పరిస్థితులు ఏర్పడే ఛాయలు కనిపిస్తున్న సందర్భంలో ఉపాధికల్పన ప్రభుత్వాలకు కత్తిమీద సాము లాంటిదే. కానీ జాబ్‌లెస్ గ్రోత్ ఈజ్ జాయ్ లెస్ గ్రోత్. కాబట్టి ఉపాధి కల్పన విషయంలో ప్రభుత్వాలు మరింత పటిష్టమైన ప్రణాళికతో ముందుకు రావలసిన అవసరం ఉంది.**



డాక్టర్ తిరునహరి శేషు

అన్ని సమస్యలకు మూలం ఆర్థిక సమస్యలే అని మార్క్స్ భావించాడు. అయితే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలకు ఎదురవుతున్న అత్యంత ప్రధానమైన తీవ్రమైన ఆర్థిక సమస్యలలో నిరుద్యోగులకు ఉపాధి కల్పన ఒకటి. 17వ శతాబ్దానికి ముందు ఆర్థిక వ్యవస్థలో సంపూర్ణ ఉద్యోగిత ఉంటుందని ఆర్థికవేత్తలు భావించారు. కానీ 1929లో అమెరికాలో వచ్చిన ఆర్థిక మాంద్యం తర్వాత నిరుద్యోగం అనేది దేశాలకు ఒక కొరకరాన్ని కొయ్యగా మారిందనే చెప్పాలి. ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలకి నిరుద్యోగం ఒక సమస్య కానీ ఆ సమస్య తీవ్రతలో మాత్రమే తేడాలున్నాయి. కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో దేశంలో ఎనిమిది శాతంకంటే ఎక్కువ నిరుద్యోగితారేటు నమోదు అయితే కరోనా తరువాత ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటున్నా నిరుద్యోగిత రేటు ఏడు శాతంకంటే ఎక్కువగానే ఉంటుందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ లాంటి సంస్థలు అభిప్రాయపడుతున్నాయి. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఉపాధి రహిత వృద్ధి (జాబ్‌లెస్ గ్రోత్) కొనసాగడం జనాభా అధిక రేటులో పెరగడం ప్రభుత్వాలు రూపొందించిన ఉపాధికల్పన విధానాలు,స్వయం ఉపాధి కోసం రూపొందించిన ప్రత్యేక కార్యక్రమాలు పథకాలు సత్ఫలితాలు ఇవ్వకపోవడమే నిరుద్యోగానికి ప్రధాన కారణాలు అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. భారతదేశంలో సరళీకరణ ఆర్థిక విధానాలు ప్రారంభమైన తరువాత ప్రైవేట్ రంగం మూలధన సాంద్రత పద్ధతులను ఉపయోగించడం వలన ఆశించి స్థాయిలో ఉపాధి ఉద్యోగఅవకాశాలను విస్తృతపరచలేకపోయింది. మరొక వైపు ప్రభుత్వరంగం కుచించుకుపోవడం ప్రభుత్వరంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం వలన గత 45 సంవత్సరాలలో ఎన్నడూ లేనంత స్థాయికి నిరుద్యోగిత పెరిగిపోయిందని నేషనల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్ అభిప్రాయపడింది. ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న మాంద్యపరిస్థితుల వలన వేలాది మంది ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కోల్పోతుంటే ప్రభుత్వరంగంలో ఏర్పడుతున్న ఖాళీలను ప్రభుత్వాలు భర్తీ చేయకపోవడం వలన దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రమవుతున్నది. కేంద్ర ప్రభుత్వ శాఖలలో 2021నాటికి దరిదాపు 9.79 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని లోక్‌సభ సమావేశాలలో ప్రభుత్వమే ప్రకటించింది. అలాగే 2024 నాటికి కేంద్ర ప్రభుత్వశాఖలలో దరిదాపు 15 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలుఏర్పడతాయి అనేది ఒక అంచనా. అలాగే వివిధ రాష్ట్రాలలో కూడా లక్షలాది ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాల భర్తీని ఆర్థిక భారంగా భావించి భర్తీ చేయడం లేదనేది వాస్తవం. ఒక తెలంగాణ రాష్ట్రంలోనే క్యాడర్ స్ట్రెంత్ ప్రకారంగా ఒక లక్ష 95వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని బిశ్వాల్ కమిటీ చెబుతుంటే ప్రభుత్వం మాత్రం వాటిలో సగం ఉద్యోగాలభర్తీకిమాత్రమే ముందుకు వచ్చింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ ఉపాధి కల్పన విధానాల వలన దేశంలో 7.4 శాతం నిరుద్యోగితా రేటు నమోదయిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ తన 2023 రిపోర్టులో ప్రకటించింది. జాతీయ సగటు కంటే 12 రాష్ట్రాలలో నిరుద్యోగితా రేటు ఎక్కువ. అలాగే హర్యానా, రాజస్థాన్, బీహార్, ఢిల్లీ, జార్ఖండ్



రాష్ట్రాలలో నిరుద్యోగిత రేటు 20 శాతం కంటే ఎక్కువగా ఉంది అని సిఎంఐ ఈ నివేదిక స్పష్టం చేస్తుంది. దేశంలో ఏ ఎన్నికలు జరిగినా నిరుద్యోగ ఉపాధి కల్పన, ఉద్యోగాల భర్తీ ప్రధాన అజెండాగా నిలుస్తుంది.అంటే దేశంలో రాష్ట్రాలలో నిరుద్యోగ సమస్య ఏస్థాయిలో ఉందో అర్థమవుతుంది. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామనే కేంద్రప్రభుత్వ హామీతోపాటు రాష్ట్రాలు కూడా లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తామనే హామీలు ఎన్నికల వాగ్దానాలుగా మిగిలిపోవడం ప్రభుత్వాలు ఆ విధంగా ఉద్యోగాల కల్పనకి ప్రణాళికలు, విధానాలు సిద్ధం చేయకపోవడంతో దేశంలో నిరుద్యోగం ఒక పెద్ద సమస్యగా మారిపోయింది. భారతదేశంలోని రాజకీయ పార్టీలు నిరుద్యోగాన్ని ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఒక రాజకీయ అస్త్రంగా మలుచుకొని రాజకీయాలు చేస్తున్నాయి. రోజ్‌గార్ మేళాలు కొలువుల జాతరలు నిరుద్యోగ సమస్యకి పరిష్కారం చూపించలేవు.తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకుముందు 80వేల ప్రభుత్వఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో నిర్వహించిన పోటీ పరీక్షలలో అవినీతి పేపర్ల లీకేజీ వలన నిరుద్యోగులకు ప్రభుత్వంపై అపనమ్మకం ఏర్పడటమే కాకుండా లక్షలాది మంది నిరుద్యోగులు నిరాశకు గురైనారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైతే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దాన్ని రాజకీయ అవకాశంగా మలుచుకుంటున్నాయి. కానీ బిజెపి అధికారంలో ఉన్న హర్యానాలో 37 శాతం నిరుద్యోగిత కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్‌లో 28 శాతంతో దేశంలో ఆ రెండు రాష్ట్రాలు నిరుద్యోగితలో మొదటి రెండు స్థానాలలో ఉన్నాయని సెంటర్‌ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ తన నివేదికలో పేర్కొంది. అంటే దేశంలోని అన్ని రాజకీయ పక్షాలు నిరుద్యోగాన్ని నిర్మూలించడంలో విఫలమైనాయి అనేది వాస్తవం. అదనపు జనాభా ఒక ఆర్థిక నరకాన్ని సృష్టిస్తుందని ప్రఖ్యాత జనాభా ఆర్థికవేత్త మాల్తస్ అభిప్రాయపడ్డారు. చైనాలో కూడా జనాభా 142 కోట్లకుపైగా ఉన్నా అది ఆదేశ అభివృద్ధికి ఆటంకంగా మారకపోవడానికి ప్రధాన కారణం ఆ దేశం నైపుణ్యాలు కలిగిన జనాభాను కలిగి ఉండటమే. తమ దేశంలో 90 కోట్లకుపైగా నైపుణ్యం కలిగిన వారు ఉన్నారు కాబట్టి నిరుద్యోగం అనేది చైనాకు ఒక సమస్యకాదని ప్రభుత్వం భావిస్తుంది. భారతదేశం ప్రపంచంలో ఐదో పెద్ద ఆర్థికవ్యవస్థగా ఐదు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగినా ఉపాధి ఉద్యోగ అవకాశాలను విస్తృతపరిచి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపించలేకపోతే సాధించిన అభివృద్ధి నిష్ప్రయోజనమే. నిరుద్యోగ సమస్యను రాజకీయ అవకాశాలను సృష్టించే సమస్యగా కాకుండా ఉపాధి కల్పన ప్రభుత్వాల బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వరంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను క్రమం తప్పకుండా భర్తీ చేయడం ఉపాధిని కల్పించే పరిశ్రమలకు ప్రాధాన్యత ప్రోత్సాహకాలు ఇవ్వడం స్వయం ఉపాధి కార్యక్రమాలను చేపట్టడం నైపుణ్యాలను పెంచడం లాంటి చర్యల ద్వారా కొంత మేరకు నిరుద్యోగ సమస్యకి పరిష్కారం చూపించే అవకాశంఉంది.కానీ ప్రభుత్వ ప్రాధాన్యతాక్రమంలో ఉపాధి ఉద్యోగాల కల్పన ప్రధానమైన అంశంగా అజెండగా మారనంతకాలం నిరుద్యోగానికి పరిష్కారం దొరకదు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్ రిపోర్టు ప్రకారం రాబోయే ఐదేళ్లలో 1.4 ఉద్యోగాలకు కోతపడే అవకాశం ఉందని చెబుతున్న నేపథ్యంలో ఆర్థిక మాంద్యం పరిస్థితులు ఏర్పడే ఛాయలు కనిపిస్తున్న సందర్భంలో ఉపాధి కల్పన ప్రభు త్వాలకు కత్తిమీద సాము లాంటిదే. కానీ జాబ్‌లెస్ గ్రోత్ ఈజ్ జాయ్ లెస్ గ్రోత్. కాబట్టి ఉపాధి కల్పన విషయంలో ప్రభుత్వాలు మరింత పటిష్టమైన ప్రణాళికతో ముందుకు రావలసిన అవసరంఉంది.●

# పెరుగుతున్న జనాభాతో వనరులపై ఒత్తిడి!

పసుపులేటి వెంకటేశ్వరరావు

భారతదేశంలో జనాభా పెరుగుతూనే ఉంది. ఈ యేడాది మధ్య నాటికి భారత్ జనాభా 142 కోట్ల 86 లక్షలకు చేరుకోనుందని, ఇది చైనా జనాభా కంటే 29 లక్షలు ఎక్కువగా ఉంటుందని గణాంకాలు చెబుతున్నాయి. పెరుగుతున్న జనాభాతో, దేశ వనరులపై ఒత్తిడి కూడా పెరుగుతుంది. కాబట్టి విధాన రూపకల్పనకు సంబంధించి సవాళ్లు పెరుగుతాయి.ఒత్తిడిని తగ్గించేందుకు గృహ, రవాణా, ఆరోగ్యం, విద్యాసౌకర్యాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలను విస్తరించాల్సి ఉంటుంది. పెరుగుతున్న జనాభా కారణంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారిసంఖ్య పెరగవచ్చు. భారత దేశ వృద్ధుల జనాభా 65 ఏళ్లపైబడిన వారు. మొత్తం జనాభాలో కేవలం ఏడుశాతం మాత్రమే ఉన్నారు. వృద్ధులకు ఆరోగ్య సౌకర్యాలు పెద్ద సవాలుగా మారుతాయి. ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఈ యేడాది మధ్య నాటికి ప్రపంచంలో చైనా కంటే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ అవతరించనుంది. సంవత్సరం మధ్యనాటికి, భారత దేశ జనాభా 142 కోట్ల 86 లక్షలకు చేరుకుంటుందని, ఇది చైనా జనాభా కంటే 29 లక్షలు ఎక్కువగా ఉంటుందనిఅంచనా. 2011 సంవత్సరం నుంచి భారతదేశంలో జనాభా గణన జరగలేదు. కాబట్టి ఈ సమయంలో భారతదేశ జనాభా గురించి అధికారిక సమాచారం అందుబాటులో లేదు. కానీ 2020 సంవత్సరంలో నేషనల్ కమిషన్ ఆన్ పాపులేషన్ జనాభా అంచనాలపై ఒక నివేదికను విడుదల చేసింది. 2011, 2036 మధ్య అంటే 25 సంవత్సరాలలో భారతదేశ జనాభా 121 మిలియన్ల నుంచి 152 మిలియన్లకు పెరుగుతుందని పేర్కొంది. దీని ఫలితంగా జనాభా సాంద్రత చదరపు కిలోమీటరుకు 368 నుంచి 463 మందికి పెరుగుతుంది. అయితే భారతదేశంలో మునుపటి కంటే ఎక్కువ మంది ఎక్కువ కాలం జీవిస్తున్నారని, దేశంలో తక్కువ మంది పిల్లలు పుడుతున్నారని, దీని కారణంగా భారతదేశ జనాభా వృద్ధి రేటు తగ్గుతోందని నిపుణులు అంటున్నారు. వృద్ధి రేటు తగ్గినప్పటికీ భారతదేశ జనాభా పెరుగుతూనే ఉంది.అటువంటి పరిస్థితిలో దేశం అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంది. నానాటికీ పెరుగుతున్న జనాభా కారణంగా ఉత్పన్నమయ్యే అతిపెద్ద సవాలు సహజ వనరులపై పెరుగుతున్న ఒత్తిడి. సహజ వనరులలో భూమి, నీరు,అడవులు, ఖనిజాలు ఉన్నాయి. జనాభా పెరుగుదల కారణంగా ఈ వనరులు అవసరానికి మించి ఉపయోగిస్తున్నారు. ఫలితంగా వ్యవసాయ ఉత్పాదకతతోపాటు నీటికొరత ఏర్పడడమేకాకుండా పర్యావరణం




కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. పెరుగుతున్న జనాభా కారణంగా గృహ, రవాణా, ఆరోగ్యం, విద్యాసౌకర్యాలకు సంబంధించిన మౌలిక సదుపాయాలను విస్తరించాల్సిన అవసరం కూడా పెరుగుతుంది. భారీ జనాభా అవసరాలను తీర్చడం చాలా కష్టమైన పని అవుతుంది. జనాభాలో ఎక్కువమంది ప్రజలు దుర్భరమైన పరిస్థితుల్లో జీవించవలసి వస్తుంది. అధిక జనాభా కారణంగా పనిచేయగల సామర్థ్యం ఉన్నవారు కూడా పెద్ద సంఖ్యలో ఉంటారు. ఇంత మందికి ఉపాధి కల్పించడం పెద్ద సవాల్‌గా మారింది. నేటికీ భారతదేశంలో నిరుద్యోగ సమస్య పెరుగుతోంది. నానాటికీ పెరుగుతున్న జనాభా కారణంగా భవిష్యత్తులో ఈ సమస్య తీవ్రరూపం దాల్చవచ్చని తద్వారా కరువు కాటకాలు ఏర్పడుతాయి. ఉపాధి లేకపోవడం వల్ల ఆర్థిక అసమానత, పేదరికాన్ని పెంచడానికి పనిచేస్తుంది. దీని కారణంగా సామాజిక అశాంతి వ్యాప్తి చెందుతుంది. అధిక జనాభాకు విద్య,నైపుణ్యం కల్పించడం పెద్దసవాలే. ఎందుకంటే విద్యాసంస్థలు కాలక్రమేణా అవసరమైన వ్యక్తుల సంఖ్యకు అవగాహన కల్పించే నైపుణ్యం కల్పించే సామర్థ్యాన్ని కలిగిఉండకపోవచ్చు. దీని కారణంగా విద్యలో నాణ్యత లోపించి మెరుగైన ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయి. పేదరికం, అసమానత, పెరుగుతున్న జనాభా కారణంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారి సంఖ్య పెరగవచ్చు. దీనితోపాటు ఆదాయ అసమానతలు కూడా పెరిగే ప్రమాదం ఉంది. పేదరికాన్ని తగ్గించే ప్రయత్నాలను కానీ, పథకాలను కానీ సమాజంలోని అన్ని వర్గాలకు చేరవేయడం కూడా పెద్ద సవాలుగా మారుతుంది. మొత్తం మీద ఇది ప్రజల జీవన ప్రమాణాలలో లోతైన అసమానతలకు దారితీస్తుంది. వారి ఆరోగ్యం, విద్యను పొందగలుగుతుంది. పర్యావరణ సమస్యలు పెరుగుతాయి. పెరుగుతున్న జనాభా కారణంగా పర్యావరణంపై కూడా ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. పర్యావరణ పరిరక్షణకు అటవీ నిర్మూలన, వాయుకాలుష్యం, నీటి కాలుష్యం ప్రధాన సవాళ్లుగా మారుతాయి. భారతదేశ జనాభా పెరుగుదల రేటు మందగిస్తుంది. అయితే అటువంటి పరిస్థితిలో ప్రజల కోసం సమర్థవంతమైన విధానాలు, ప్రణాళికలను రూపొందించడం, అమలు చేయడం ప్రభుత్వాలకు పెద్ద సవాలు. భారతదేశంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా, వనరులను సమానంగా పంపిణీ చేసేలా, సామాజిక, ఆర్థిక అసమానతలను తొలగించగలిగేలా విధానాలు, ప్రణాళికలను రూపొందించడం ప్రభుత్వాలకు మరింత కష్టమవుతుంది. పెరుగుతున్న జనాభాకుసంబంధించిన ఆందోళన కారణంగా అనేకరకాలసామాజిక సవాళ్లు ఉత్పన్నమవుతాయి.అధిక జనాభా రద్దీని పెంచడమే కాకుండా పట్టణీకరణ పెరిగినప్పటికీ దీని కారణంగా నేరాలు పెరుగుతాయి. శాంతిభద్రతలను నిర్వహించడం కూడా కష్టమవుతుంది. భారతదేశంలో పెరుగుతున్న జనాభాకు సంబంధించి వివిధఆందోళనలు లేవనెత్తుతున్నాయి.ఏదేమైనా ముందస్తు ప్రణాళికలతో ఆయాసవాళ్లను ఎదుర్కొనే దిశగా పలుకీలక నిర్ణయాలను పాలకులు అమలుచేయాల్సిన అవసరం ఎంతైనాఉంది.●

# సింగరేణి గనికార్మిక జీవితాలు చీకటిమయం!

జె. సీతారామయ్య

నేటి సింగరేణి మండలం అనిపిలిచే కారేపల్లి మార్పు బొగ్గుగనుల వల్లనే అనేది స్పష్టం. బ్రిటిష్‌పాలన కాలంలో 1871లో అడవులగుండా భద్రాచలం యాత్రకు పోతున్న ప్రయాణికులు బొగ్గుట్ట సమీపాన విశ్రాంతి కోసం ఆగినప్పుడు వంట చేసుకునేందుకు కట్టెలతో పొయ్యిరాళ్లను పెట్టుకొని వంటచేస్తున్న సమయంలో రాళ్లు మండడాన్ని వారు గమనించారు. ఆ విషయాన్ని విన్న బ్రిటిష్ ప్రభుత్వం ఆ రాళ్లను తెప్పించి సర్వే ఆఫ్ ఇండియా అధికారి డాక్టర్ విలియం కింగ్ పరిశీలన చేసి బొగ్గును కనుగొన్నాడు. నల్లబంగారం దండిగా ఉన్నందుననే ఇల్లందు బొగ్గుట్ట అయింది. 1883లో బొగ్గుట్టలో బొగ్గు తవ్వకానికి భూగర్భ గనులను తెరిచారు. ఆనాడు ఇల్లందులో బొగ్గు తవ్వకం ప్రారంభమై నేటికీ 150 ఏళ్లు కావస్తున్నది.నేడు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కొమరం భీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాలకు విస్తరించిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ విస్తరించినది. సింగరేణికి జన్మనిచ్చి ఇల్లందు నేడు పాలకులు అనుసరిస్తున్న తప్పుడు విధానాలతో మూసివేస్తే కార్మికులు లేక స్మశానంలో ఉన్నట్లు బోరున విలపిస్తున్నది. ప్రారంభంలో ఇల్లందులో 44 బొగ్గు బావులు తీయడం జరిగింది. 1991 ముందు వరకు కూడా ఇల్లందులో పదిహేను వేలమందికిపైగా బొగ్గుగని కార్మికులు ఆరు బొగ్గుబావులు ఉండేవి. నేడు 500కు మించి కార్మికులు లేరంటే సింగరేణి కన్నతల్లిబొగ్గుట్ట పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. బావుల మూసివేతకు కార్మికులు లేకపోవడానికి ప్రధాన కారణం యాజమాన్యం, ప్రభుత్వాలకు ఉపరితల గనులు (ఓపెన్‌కాస్ట్)లపై ఉన్న మోజువల్లనే జరిగింది. 1991లో పివి నరసింహారావు ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాలు, నూతన పారిశ్రామిక విధానాల పేరుతో తెచ్చిన సరళీకరణ విధానాల ఫలితంగా బొగ్గురంగంలో అనవసర యాంత్రీకరణ కొరకు అవసరం లేని ఓపెన్‌కాస్ట్‌లను ప్రవేశపెట్టారు. మనదేశంలో భూగర్భగనులతో చేసే బొగ్గు తవ్వకాన్ని గాలికి వదిలిన ప్రభుత్వాలు 200 మీటర్లపైన ఉండే బొగ్గు తీయగలిగిన ఓపెన్ కాస్ట్‌లను అనుసరిస్తున్నారు.ఓపెన్ కాస్ట్‌లలో అధునాతన యంత్రాలను తెచ్చి తక్కువ మంది కార్మికులను వినియోగించి పంట పొలాలు, పర్యావరణాన్ని దెబ్బతీసి తీవ్రనష్టం చేసే ఓపెన్‌కాస్ట్‌లతో కొంతకాలం బొగ్గు తవ్వకాలు జరిగాయి. నేడు కోయగూడెం ఓపెన్‌కాస్ట్ మొదలుకొని అనేక ఓపెన్ కాస్ట్‌లను ప్రైవేట్ సంస్థలకు ప్రభు



త్వాలు అప్పగించాయి. ఇందులో బొగ్గు తవ్వకంతోపాటు గనిలో ఉన్న అన్ని పనులను కాంట్రాక్టర్ల ద్వారా చేయించి కేవలం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అనే బోర్డు మాత్రమే పెట్టి సూపర్వైజర్ చేసేందుకు కొందరు అధికారులను నియమించడం జరుగుతుంది. ఓపెన్‌కాస్ట్‌ల కారణంగా పైపైనున్న బొగ్గును తవ్వి తదుపరి మూసివేయడం జరుగుతుంది. ప్రస్తుత ఓపెన్ కాస్ట్ వల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 21 ఏరియా, 24 ఏరియా, స్టటిఫిట్ రియా, కొత్త పూసపల్లి, పాత పూసపల్లి, చెరువు కట్ట ఏరియా తదితర అనేక గ్రామాలు ఓసి వల్ల సమాధి చేయబడుతున్నాయి. ఈ గ్రామాలలో నివసిస్తున్న సుమారు 25వేల మంది ప్రజలు నిర్వాసితులు కానున్నారు. అంతేకాకుండా పంటలు పండించే 3,000 ఎకరాల భూములను ఓసితో కోల్పోవడం జరుగుతుంది. ఓపెన్ కాస్ట్‌కు సంబంధించి వేలాది ఎకరాల భూములు కోల్పోయి, ఇండ్లు కోల్పోయి, నిర్వాసితులుగా మారుతున్న రెండు జిల్లాల ప్రజలకు న్యాయం జరిగేది శూన్యం మాత్రమే. నష్టపరిహారం ఇస్తామనే మాటలు దగాకోరు పలుకులు మోసంతో కట్టె నీటి మూటలు మాత్రమే. ఇంతనష్టం జరిగినా ఓసి కొరకు 300 కోట్లు ఖర్చు పెట్టి ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించే ఈ ఓసి జీవితకాలం ఐదు సంవత్సరాలు మాత్రమే. ఈ ఓపెన్ కాస్ట్ వల్ల నిర్వాసితులైన ప్రజలకు 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నష్టపరిహారం చెల్లించబడలేదు. నష్టపరిహారం కోసం ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరగాల్సివస్తున్నది. సింగరేణిని బతికించుకునేందుకు సింగరేణికి జన్మనిచ్చిన బొగ్గుట్టను కాపాడుకునేందుకు పూనుకోవాలని ఇల్లందు ప్రాంత ప్రజలు, కార్మికులు కోరుకుంటున్నారు. ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం ఇందుకు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. సింగరేణికి జన్మనిచ్చిన ఇల్లందుకు ద్రోహం తలపెట్టవద్దని, ఇల్లందు ప్రాంతంలో భూతల్లి గర్భంలో దాగి ఉన్న బొగ్గును తవ్వేందుకు ఓపెన్ కాస్ట్‌ల ఆలోచన మాని భూగర్భ గనులు తీసేందుకు సిద్ధం కావల్సిన అవసరం ఉంది. దీని ద్వారా బొగ్గుట్టలో జిల్లాలో తెలంగాణ ప్రాంతంలో నిరుద్యోగ యువతీ యువకులకు సింగరేణిలో ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంటుంది. ఇప్పటికే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగుల జీవితాలతో ఆడుకొంటున్నాయి.ఎన్నికల సందర్భంలో తమ మేనిఫెస్టోలో యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోడీ, తెలంగాణలో ఇంటికి ఒక ఉద్యోగం కల్పిస్తామని కెసిఆర్‌లు అనేక సందర్భాల్లో హామీలు ఇచ్చారు. బొగ్గుట్టలో భూగర్భగనులను తవ్వకానికి పూనుకుంటే నిరుద్యోగ సమస్యను కొంత పరిష్కరించిన వారవుతారు. ప్రజాప్రయోజనాలు, దేశ ప్రయోజనాలు, సమాజప్రయోజనాల దృష్ట్యా భూగర్భ గనులవైపు ఆలోచనచేయాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

Ref: B1/124/2023, date: 26 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

## ఫారం - సి
### ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు

(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద),
(6/12 నియమం చూడండి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని భూసేకరణ నిమిత్తం దేవీపట్నం మండలం, అంగుళూరు గ్రామము నందు ఎ .37.34 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

మండలం: దేవీపట్నం — షెడ్యూలు — గ్రామం: అంగుళూరు

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | భూ స్వభావం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారునిపేరు | దిక్కులువివరములు | | | | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 31/3A | గయాళ్లు | | 0.55 | వలల నాగమ్మ (భర్త) సుబ్బారెడ్డి | 28 | 30 | 32 | 31/2.4 | -- |
| 2 | 31/3B | గయాళ్లు | | 0.54 | కోసు బుచ్చమ్మ (తండ్రి) పండుదొర | 28 | 30 | 32 | 31/2.4 | -- |
| 3 | 31/3C | గయాళ్లు | 2.57 | 0.80 | వలల సీతా రామిరెడ్డి (తండ్రి) పోసయ్య | 28 | 30 | 32 | 31/2.4 | -- |
| 4 | 31/3D | గయాళ్లు | | 0.68 | హనుమంతుల మంగాయమ్మ (భర్త)పుష్కర రావు | 28 | 30 | 32 | 31/2.4 | -- |
| 5 | 32/2 | రాళ్ళగుట్ట | | 0.49 | చెదల పోసమ్మ (భర్త)అచ్చిరెడ్డి | | | | | -- |
| 6 | 32/3 | రాళ్ళగుట్ట | | 0.29 | కడబాల సూరమ్మ (భర్త) లింగారెడ్డి | | | | | -- |
| 7 | 32/4 | రాళ్ళగుట్ట | | 0.38 | వలల బద్రమ్మ (భర్త) పెద్ద వెంకట రెడ్డి | | | | | -- |
| 8 | 32/5 | రాళ్ళగుట్ట | | 0.17 | వలల కాంతమ్మ, (భర్త) బద్రా రెడ్డి | | | | | -- |
| 9 | 32/6 | రాళ్ళగుట్ట | | 0.39 | చెదల మంగాయమ్మ (భర్త) రామిరెడ్డి | | | | | -- |
| 10 | 32/7 | రాళ్ళగుట్ట | 27.90 | 0.39 | కోన చిట్టమ్మ (భర్త) సుబ్బారావు | 31, 55 | 54 | 51, 52 | 9, 31 | -- |
| 11 | 32/8 | రాళ్ళగుట్ట | | 0.40 | వలల సత్యవతి (భర్త) రామస్వామి | | | | | -- |
| 12 | 32/9 | రాళ్ళగుట్ట | | 0.50 | చెదల లక్ష్మి (భర్త) అదిరెడ్డి | | | | | -- |
| 13 | 32/10 | రాళ్ళగుట్ట | | 0.25 | హనుమంతుల మంగాయమ్మ (భర్త) పుష్కరరావు | | | | | -- |
| 14 | 32/11 | రాళ్ళగుట్ట | | 0.66 | వలల నాగమ్మ (భర్త) సుబ్బారెడ్డి | | | | | -- |
| 15 | 55 | రాళ్ళగుట్ట | 0.69 | 0.32 | చెదల బద్రమ్మ (భర్త) వీరపురెడ్డి | 30, 29 | రిజర్వ్ ఫారెస్ట్ | 54, 56 | 32 | -- |
| 16 | 55/2A | గయాళ్లు | | 0.60 | వలల నాగమ్మ (భర్త) సుబ్బారెడ్డి | 55/1 | 55/1 | 55/6 | 55/1,3,4 | -- |
| 17 | 55/2B | గయాళ్లు | 2.17 | 0.51 | చెదల సుబ్బారెడ్డి (తండ్రి) పోసయ్య | 55/1 | 55/1 | 55/6 | 55/1,3,4 | -- |
| 18 | 55/2C | గయాళ్లు | | 0.50 | వలల సీతా రామిరెడ్డి (తండ్రి) పోసయ్య | 55/1 | 55/1 | 55/6 | 55/1,3,4 | -- |
| 19 | 55/2D | గయాళ్లు | | 0.56 | కోన చిట్టమ్మ (భర్త) సుబ్బారావు | 55/1 | 55/1 | 55/6 | 55/1,3,4 | -- |
| 20 | 56/2 | గయాళ్లు | | 0.61 | వలల నాగమ్మ (భర్త) సుబ్బారెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 21 | 56/2 | గయాళ్లు | | 0.68 | వలల సీతా రామిరెడ్డి (తండ్రి) పోసయ్య | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 22 | 56/2A | గయాళ్లు | | 2.03 | వలల అచ్చియ్యమ్మ (భర్త) పెద్ద వీరన్న | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 23 | 56/2H | గయాళ్లు | | 0.65 | వలల కాంతమ్మ (భర్త) బద్రా రెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 24 | 56/2AB | గయాళ్లు | | 0.72 | హనుమంతుల మంగాయమ్మ (భర్త) పుష్కరరావు | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 25 | 56/2AB | గయాళ్లు | | 0.36 | చెదల పోసమ్మ (భర్త) అచ్చిరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 26 | 56/2AC | గయాళ్లు | | 0.62 | చెదల బద్రమ్మ (భర్త) వీరపురెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 27 | 56/2 | గయాళ్లు | | 0.04 | వలల గన్నెమ్మ (భర్త) చిన వీరన్న | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 28 | 56/2B | గయాళ్లు | | 1.73 | వలల నాగమ్మ (భర్త) అచ్చిరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 29 | 56/2BC | గయాళ్లు | 23.60 | 0.60 | చెదల బద్రమ్మ (భర్త) వీరపురెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 30 | 56/2C | గయాళ్లు | | 1.42 | కడబాల సూరమ్మ (భర్త) లింగారెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 31 | 56/2D | గయాళ్లు | | 0.67 | గుమ్మడి సీతమ్మ (భర్త) పండయ్య | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 32 | 56/2D | గయాళ్లు | | 1.34 | కడబాల మల్లయ్యమ్మ (భర్త) అచ్చిరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 33 | 56/2E | గయాళ్లు | | 0.87 | వలల సత్యవతి (భర్త) రామస్వామి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 34 | 56/2F | గయాళ్లు | | 0.51 | వలల నాగమ్మ (భర్త) సుబ్బారెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 35 | 56/2F | గయాళ్లు | | 0.75 | వలల సత్యవతి (భర్త) రామస్వామి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 36 | 56/2G | గయాళ్లు | | 0.69 | వలల కాంతమ్మ (భర్త) బద్రారెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 37 | 56/2G | గయాళ్లు | | 0.04 | గుమ్మడి సీతమ్మ (భర్త) పండయ్య | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 38 | 56/2I | గయాళ్లు | | 0.69 | వలల బద్రమ్మ (భర్త) పెద్ద వెంకట రెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 39 | 56/2J | గయాళ్లు | | 0.68 | వలల బద్రమ్మ (భర్త) పెద్ద వెంకట రెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 40 | 56/2K | గయాళ్లు | | 0.69 | చెదల పండమ్మ (భర్త) గండిపోశయ్య | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 41 | 56/2L | గయాళ్లు | | 0.66 | చెదల పండమ్మ (భర్త) గండిపోశయ్య | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 42 | 56/2M | గయాళ్లు | | 0.84 | చెదల మంగాయమ్మ (భర్త) రామిరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 43 | 56/2N | గయాళ్లు | | 0.68 | చెదల మంగాయమ్మ (భర్త) రామిరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 44 | 56/2P | గయాళ్లు | | 0.66 | వలల పోసమ్మ (భర్త) బుచ్చిరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 45 | 56/2Q | గయాళ్లు | | 0.68 | కడబాల నరసమ్మ (భర్త) చిన వెంకటరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 46 | 56/2Q | గయాళ్లు | | 0.69 | వలల పోసమ్మ (భర్త) బుచ్చిరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 47 | 56/2R | గయాళ్లు | | 0.62 | కడబాల నరసమ్మ (భర్త) చిన వెంకట రెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 48 | 56/2U | గయాళ్లు | | 0.62 | వలల సీతా రామిరెడ్డి (తండ్రి) పోసయ్య | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 49 | 56/2W | గయాళ్లు | | 0.05 | కోసు సావిత్రి (భర్త) వెంకన్న దొర | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 50 | 56/2X | గయాళ్లు | | 0.73 | గుమ్మడి సీతమ్మ (భర్త) పండయ్య | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 51 | 56/2Z | గయాళ్లు | | 0.62 | చెదల పోసమ్మ (భర్త) అచ్చిరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 52 | 56/3A | గయాళ్లు | 2.50 | 1.38 | వలల గన్నెమ్మ (భర్త) చిన వీరన్న | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 53 | 56/3B | గయాళ్లు | | 1.12 | కోసు సావిత్రి (భర్త) వెంకన్నదొర | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 54 | 56/4A | గయాళ్లు | | 0.12 | కోసు సావిత్రి (భర్త) వెంకన్నదొర | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 55 | 56/4B | గయాళ్లు | 1.38 | 0.42 | వలల గన్నెమ్మ (భర్త) చిన వీరన్న | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 56 | 56/4C | గయాళ్లు | | 0.42 | వలల వెంకట రమణ (భర్త) చిన్నారెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 57 | 56/4D | గయాళ్లు | | 0.42 | వలల లక్ష్మి (భర్త) చిన వెంకటరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 58 | 56/5A | గయాళ్లు | | 0.10 | కోసు సావిత్రి (భర్త) వెంకన్నదొర | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 59 | 56/5B | గయాళ్లు | | 0.11 | వలల గన్నెమ్మ (భర్త) చిన వీరన్న | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 60 | 56/5C | గయాళ్లు | | 0.12 | వలల వెంకట రమణ (భర్త) చిన్నారెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 61 | 56/5D | గయాళ్లు | 2.50 | 0.11 | వలల లక్ష్మి (భర్త) చిన వెంకటరెడ్డి | 55 | 66 | 57, 59 | 53, 54 | -- |
| 62 | 56/5E | గయాళ్లు | | 0.42 | హనుమంతుల మంగాయమ్మ (భర్త) పుష్కరరావు | 55, RF | 66 | 57, 59 | 53, 54 | -- |
| 63 | 56/5I | గయాళ్లు | | 0.38 | చెదల పోసమ్మ (భర్త) అచ్చిరెడ్డి | 55, RF | 66 | 57, 59 | 53, 54 | -- |
| | మొత్తం: | | | 37.34 | | | | | | |

పని గంటల సమయంలో 15 ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం@ ధవళేశ్వరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎల్.ఎం.సి. యూనిట్-1, రాజమహేంద్రవరం@ ధవళేశ్వరం వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం @ ధవళేశ్వరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం@ ధవళేశ్వరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ విధమైన లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

భూసేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లైయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

# ఇడి బాస్‌కు మూడుసార్లు పొడిగింపుపై సుప్రీం చురకలు!

**న్యూఢిల్లీ, మే 4:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న సంజయ్‌కుమార్‌మిశ్రాకు మూడుసార్లు పదవీకాలం పొడిగింపుపై సుప్రీం చురకలువేసింది. 2021లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ పోస్టుకు ఒక్కసారి మాత్రమే అదికూడా స్వల్పకాలానికి మాత్రమే పొడిగింపుఉ ఒండాలని, సూపరాన్యుయేషన్ వయసుకు చేరిన తర్వాత మాత్రమే ఉండాలని, ఆ తర్వాత ఎలాంటి పొడిగింపులు మిశ్రాకు ఇవ్వకూడాదని తీర్పు చెప్పింది. ఇపుడు మిశ్రాకు మూడు సార్లు పదవీకాలం పొడిగించడం ఏమిటి? డైరెక్టరేట్‌లో మిశ్రా తప్ప మరెవ్వరూ సమర్థులైన అధికారులు లేరా? ఒకే ఒక్క వ్యక్తిని పదవిలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగించాలా అంటూ సుప్రీం మండిపడింది. మీరిచ్చిన వివరాలప్రకారం ఇడిలో మిశ్రా మినహా మరెవర్వరూ సమర్ధులు లేరన్నట్లు తెలుస్తోంది. 2023 తర్వాత ఈపోస్టు ఏమవుతుంది. ఆతడు ఎప్పుడు రిటైర్ అవుతారని జస్టిస్ బిఆర్‌గవాయి, విక్రమ్‌నాథ్, సంజయ్ కరోల్‌లతో కూడిన సుప్రీంబెంచ్ కేంద్రానికి చురకలువేసింది. కేంద్రం తరపున వాదనలు వినిపించిన తుషార్‌మెహతాను ఈ వివరాలివ్వాలని ఆదేశిం చింది. పరిపాలనాపరమైన కారణాలవల్ల మిశ్రాకు పొడి గించాల్సి వచ్చిం దని, ఫైనాన్షి యల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ భారత్‌కు ఇచ్చిన ర్యాంకుల కారణంగా ఆయన పదవీకాలం పొడిగింపు అని వార్యం అయిం దన్నారు. ఎవ్వరూ కూడా అతీతులు కాదని, అవసరమైన సమయాల్లో కొంతకాలం పొడిగింపు అవసరం అవుతుందని తుషార్‌మెహతా బెంచ్‌కు నివేదించారు. అయితే ఈపిటిషన్ దాఖలుచేసిన వారి స్థానికతపైన తుషార్ మెహతా ప్రశ్నించారు. ప్రజాప్రయోజన వ్యాజ్యాల పిటిషనర్లు మనీలాండరింగ్ చట్టానికి సవరణలు తీసుకురావడం, ఇడి బాస్‌కు పొడిగింపు ఇవ్వడంపై ప్రశ్నించడానికి వారికున్న అర్హతలను కూడా ప్రశ్నించారు. వివిధ పార్టీల సీనియర్‌నాయకులు ఇపుడు ఇడి నిఘాలో ఉన్నందున కొందరు రాజకీయ వ్యక్తులు దాఖలుచేసిన ఈపిటిషన్ చెల్లనేరదని ఆయన వాదించారు. ఈ అంశాలకు సంబంధించి వారికి ఎలాంటిప్రమేయం లేదని కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ నేతలు ఈ పిటిషన్‌ను దాఖలుచేసినట్లు తెలిపారు. అయితే మెహతా వాదనలను బెంచ్ తిరస్కరించింది. ఒక వ్యక్తి రాజకీయ పార్టీ సభ్యులు అయినంతమాత్రాన ఆయన్ను పిటిషన్ దాఖలు చేయనీయ కూడదా, కోర్టును ఆశ్రయించ దానికి ఆయన్ని అడ్డగించాలా అని బెంచ ప్రశ్నించింది. ప్రజాప్రయోజనం అనేది ప్రజల ప్రయోజనార్థమే ఉండాలని ప్రైవేటు వ్యక్తుల శ్రేయస్సుకోసం కాదని వాదించారు. తదుపరి వాదనలను ఈనెల 8వ తేదీకి వాయిదావేస్తున్నట్లు కోర్టుబెంచ్ స్పష్టంచేసింది.

# పెన్షన్ డబ్బు కోసం రెండేళ్లుగా ఫ్రీజర్‌లో మృతదేహం

**బ్రిస్‌బాండ్, మే 4**: ఓ వ్యక్తి పెన్షన్ డబ్బు కోసం 71 యేళ్ల వృద్ధుడి మృతదేహాన్ని రెండేళ్లపాటు ఫ్రీజర్ దాచాడు. బర్మింగ్‌హామ్‌లో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. బర్మింగ్‌హామ్ డౌన్‌టౌన్ క్లీవ్‌ల్యాండ్ టవర్ సమీపంలో డామియన్ జాన్సన్ (52), జాన్ వైన్‌రైట్(71) ఓ ఫ్లాట్‌లో నివసిస్తుంటారు. వైన్‌రైట్ 2018 సెప్టెంబరులో మరణించాడు. అయితే డామియన్ జాన్సన్ ఈ విషయాన్ని బయటకి చెప్పకుండా జాన్సన్ మృతదేహాన్ని ఇంట్లోనే దాచాడు. దాదాపు రెండేళ్లపాటు ఫ్రీజర్‌లో ఉంచాడు. ఈ లోపు వైన్‌రైట్‌కు వచ్చిన పెన్షన్ డబ్బును వ్యక్తిగత సరదాలకు వినియోగించుకున్నాడు. అంతేకాకుండా వైన్‌రైట్ కార్డులను కూడా ఉపయోగించేవాడు అని స్థానిక పోలీసులు తెలిపారు. 2020లో పోలీసులు వైన్‌రైట్ మృతదేహాన్ని కనుగొని జాన్సన్‌పై కేసు నమోదు చేశారు. నిందితుడి ఖాతా వివరాలపై పోలీసులు ఆరా తీయగా ఈ నిజాలు బట్టబయలయ్యాయి. గతంలో వైన్‌రైట్‌తో కలిసి జాన్సన్ ఒక జాయింట్ ఖాతా తెరిచాడు. వృద్ధుడికి వచ్చే పెన్షన్ డబ్బు అదే ఖాతాలో పడుతుండేది. వీటిని వినియోగించుకునేందుకు మృతుణ్ణి ఫ్రీజర్‌లో ఉంచినట్లు పోలీసుల ఎదుట జాన్సన్ అంగీక రించాడు. దీంతో అతనిని స్థానిక కోర్టులో హాజరు పర్చగా, ఖాతాను వినియోగి తంచు కునేందుకు జాన్సన్ అర్హుడని భావించిన కోర్టు, అతనికి బెయిల్ మంజూరు చేసింది. అయితే ఈ మొత్తం వ్యవహారంలో వృద్ధుడు ఎలా మరణించా డనేది బయట పడేలేదు. తదుపరి విచారణ కోసం న్యాయ మూర్తి కేసును నవంబరు 7కు వాయిదా వేశారు.

# ప్రపంచదేశాల్లో 68.64కోట్లకుపెరిగిన వైరస్ బాధితులు
## 68.68 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా,మే 4:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వేరియంట్లకుతోడు ఇన్‌ఫ్లుయేంజా కేసులు ఇపుడు ఆందోళన పెంచుతున్నాయి. గురువారం నాటికి ప్రపంచదేశాల్లో 68.74 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.68 లక్షలమందిచనిపోయారు. మరో 39,354 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.యూరోప్ దేశాల్లో మ ఒత్తం 24.89 కోట్లమందికికరోనాసోకి 20.53 లక్షలమందిచనిపోయారు. మరో 6412 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.98 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.29 లక్షలమందిచనిపోయారు. మరో 6521 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.97 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.67 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.44 లక్షలమందిచనిపోయారు. మరో 15,650మందిపరిస్థిఇ ఆందోళనగా ఉంది. రికవరీలు 20.05కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 1.45కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,134 మందిపరిస్థితి ఆందోలనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,95,475 మందిపరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,731 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,136 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.42 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 27,278 మందిచనిపోయారు. రికవరీలు 1.40 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 1,35,265 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆదేశాలు తమతమ హెల్త్ బులిటెన్లలోప్రకటించాయి.

# యుపిలో గ్యాంగ్ స్టర్ అనిల్ దుజానా ఎన్‌కౌంటర్

**లక్నో, మే 4:** ఉత్తర్‌ప్రదేశ్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. కరడుగట్టిన గ్యాంగ్‌స్టర్ అనిల్‌దుజానాను యుపిలోని ఎస్‌టిఎఫ్ పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. మీరట్‌లో గురువారం ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. పశ్చిమ యుపికి చెందిన అనిల్ దుజానాపై 18 హత్యలు, పలు దోపిడీలు, భూకబ్జాలు తదితర నేరాలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. అతనిపై 62 కేసులు నమోదయ్యాయి. బులంద్‌షహర్ పోలీసులు రూ,25 వేలు, నోయిడా పోలీసులు రూ.50 వేల రివార్డు ప్రకటించారు. ఓ హత్య కేసులో ఇటీవలే జైలు నుంచి విడుదలైన అతడు సాక్షులను బెదిరించినట్లు సమాచారం. దాంతో, అతడిని అరెస్ట్ చేయడానికి పోలీసులు వెళ్లగా..ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఉమేశ్‌పాల్ హత్య కేసులో ఇటీవలే గ్యాంగ్‌స్టర్, మాజీ ఎంపి అతీక్ అహ్మద్ కుమారుడు అసద్, మరో నిందితుడు గుల్హామ్‌లు పోలీసుల ఎన్‌కౌంటర్‌లో హతమైన విషయం తెలిసిందే. ఆ తర్వాత జరిగిన మరో ఘటనలో అతీక్ అహ్మద్, అతడి సోదరుడు అష్రఫ్‌లను పోలీసుల సమక్షంలోనే ముగ్గురు వ్యక్తులు కాల్చి చంపారు. యోగీ ఆదిత్యనాథ్ హయాంలో 2017 మార్చి 20 నుంచి యుపిలో ఇప్పటివరకు 184మంది క్రిమినల్స్‌ను పోలీసులు హతమార్చారు. ఎదురుకాల్పుల ఘటనల్లో 13మంది పోలీసులు కూడా చనిపోయారు.

# ఉగ్రవాదం, రష్యా ఉక్రెయిన్ యుద్ధం కీలక అజెండా

**న్యూఢిల్లీ, మే 4:** ఆర్థికపరస్పర సహకారం, దేశీయ కరెన్సీలను ట్రేడింగ్‌లో పరస్పరం మార్పిడికి అనుకూలించేవిధంగా ఒప్పందాలు వంటి అంశాలు షాంఘై సహకార సంస్థ సమావేశాల్లో కీలక అజెండాగా మారుతోంది. గోవాలోని బెనాలిమ్‌లో శుక్రవారం జరిగే విదేశాంగ మంత్రుల సమావేశం ఇందుకు వేదిక అవుతోంది. ఉక్రెయిన్‌యుద్ధం, రష్యాపై విధించిన ఆంక్షలు వంటి వాటిపై కూడా మధ్య ఆసియా దేశాల ప్రతినిదులు చర్చలు జరపాలనినిర్ణయించారు. ఎనిమిది మంది సభ్యులున్న రష్యా,చైనా, భారత్, పాకిస్థాన్, కజకిస్తాన్, కిర్గిజ్‌స్థాన్, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్ దేశాల విదేశాంగ మంత్రులు ఈ సమావేశానికి హాజరవుతున్నారు. కీలక అంశాలతోపాటు చైనా ప్రపంచ దేశాల్లో అనుసరిస్తున్న విస్తరణ ధోరణులపైనా చర్చలుజరగనున్నాయి. చైనా విదేశాంగమంత్రి క్విన్‌గాంగ్, రష్యా సెర్గి లావ్రోవ్, పాకిస్తాన్ బిలావల్‌భుట్టోజర్దారి, భారత విదేశాంగమంత్రి జైశంకర్ ఇతర దేశాల మంత్రులు ఈసమావేశంలోపాల్గొంటారు. ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్ల పాలనలో నెలకొన్న అనిశ్చితి, వివిధ వర్గాల ఆందోళనలపైనా సమావేశంలో చర్చిస్తారు. ప్రాంతీయ భద్రతా పరిస్థితులపైనా విదేశాంగ మంత్రులు ఈ సమావేశంలోప్రస్తావిస్తారని అంచనా. అయితే మొదటిసారి భారత్‌కు వస్తున్న పాక్ విదేశాంగ మంత్రి బిలావల్‌భుట్టో భారత్ విదేశాంగమంత్రుల మధ్య ద్వైపాక్షిక భేటీ ఉంటుందా లేదా అన్నది చూడాల్సి ఉంది. ఎస్‌సిఒ దేశాల్లో చైనా రష్యా దేశాలే ఇపుడు కీలకంగా వ్యవహరిస్తుంటే ఇపుడు భారత్‌సైతం ఈ కూటమికి కీలకంగా వ్యవహరిస్తోంది. నాటోకు ప్రత్యామ్నాయంగా ఎస్‌సిఒను రూపుదిద్దేదిశగా రష్యా,చైనాలు వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు కూడా ఈ సదస్సులోప్రస్తావనకు రావచ్చు.అంతేకాకుండా భారత్ నాలుగుదేశా లక్వాడ్‌కూటమిలో కూడా సభ్యదేశంగ ఆఉంది. అమెరికా,జపాన్, ఆస్ట్రేలియా దేశాలతోపాటు భారత్‌కూడా సభ్యదేశం. వాణిజ్యం, పెట్టుబడులు, కనెక్టివిటీ అంశాలే ఈ చర్చల్లో కీలకంగా రానున్నాయి. అలాగే ఉగ్రవాదంపై ఎదురవుతున్న సవాళ్లు, ఉక్రెయిన్ రష్యా యుద్ధం అంశాలనుకూడా ఈ సదస్సులో ప్రధాన అజెండాగా ఉన్నాయని తెలుస్తోంది. షాంఘై సహకారసంస్థను 2001లో రష్యా,చైనా, కిర్గిజ్ రిపబ్లిక్, కజకిస్తాన్, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్ దేశాల కూటమిగా ఆవిర్భవించింది. భారత్, పాకిస్థాన్ దేశాలను 2017లో శాశ్వత సభ్యదేశాలుగా చేర్చుకున్నాయి. 2005లో ఎస్‌సిఒకు భారత్ పరిశీలక దేశంగా వ్యవహరించింది. భద్రతాపరమైన అంశాలపరంగా ఎస్‌సిఒలో కొనసాగుతూ కీలక పరస్పర సహకారం పొందాలని భారత్‌నిర్ణయించింద.

Ref:No. B1/260 /2022, date: 24 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

## ఫారం నెం. VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్తాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

### రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.5.11 సెంట్ల భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం తూర్పుగోదావరి జిల్లా, కూనవరం మండలం, బొజ్జరాయిగూడెం (డి. పట్టా) గ్రామంనకు సంబంధించిన భూములు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబందిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్‌లను సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

### రూఢీ ప్రకటన

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.5.11 సెంట్ల భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

జిల్లా: అల్లూరి సీతారామరాజు — మండలం : కూనవరం — గ్రామం : బొజ్జరాయిగూడెం (డి.పట్టాభూమి)

| క్రమ సంఖ్య | సర్వే నెం | మొత్తం విస్తీర్ణం ఎ. సెం | భూ సేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెంట్లు | తరగతి | భూమితో సంబంధం వున్న వ్యక్తి పేరు / చిరునామా | అనుభవదారు/ అనుభవదారు/ ఆసక్తి గల వారు | పరిహద్దులు | | | | చెట్లు మరియు కట్టడము వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | |
| 3. | 7/5 | 0.75 | 0.75 | మెరక | తుర్రం ముత్తయ్య తండ్రి కన్నయ్య | పులి కృష్ణయ్య తండ్రి బొజ్జి పులి వెంకటేశ్వర్లు తండ్రి బొజ్జి | 7/3,6 | 11 | 7/6ఎ | 7/3 | -- |
| 4. | 4/02 | 1.65 | 1.65 | మెరక | సోడె కన్నమ్మ భర్త కన్నయ్య | సోడె పెద కన్నయ్య తండ్రి లచ్చయ్య మిడియం కృష్ణం రాజు, తండ్రి మిడియం రమేష్ తండ్రి సుబ్బయ్య పుల్లి ఆదేమ్మ భర్త శ్రీరాములు | 44/1 | 42 | 44/2బి | 46 | మిర్చి జోన్నలు |
| | | 5.11 | 5.11 | | | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, వి.ఆర్.పురం యూనిట్-2, చింతూరు నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం లోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూ సేకరణ వలన నిర్వాసితులయిన వారు ఎవ్వరును లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref:No. B1/293 /2022, date: 25 -04-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

## ఫారం నెం. VII

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావసం, పునఃస్తాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 125, సబ్ రూల్ (1) ననుసరించి)

### రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణం య.14.13 సెంట్లును ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపు నిమిత్తం, అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం, దేవీపట్నం గ్రామంనకు సంబంధించిన భూములు అవసరమైనవని ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరం, 30వ చట్టం లోని 15వ విభాగంననుసరించి సంబందిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ). పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరంవారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన సంస్థ అవసరమగు నిధులను సమకూర్చినందున. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టం లోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

### రూఢీ ప్రకటన

ప్రత్యే కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణం య.14.13 సెంట్ల భూమిని ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూల్

జిల్లా: అల్లూరి సీతారామరాజు — మండలం : దేవీపట్నం — గ్రామం : దేవీపట్నం

| క్రమ సంఖ్య | సర్వే నెం. స.డి.నెం. | వర్గీకరణ | మొత్తం విస్తీర్ణం య. సెంట్లు | భూ సేకరణ క్రింద విస్తీర్ణం య.సెంట్లు | సంబందిత ఆసామి పేరు మరియు చిరునామా | సరిహద్దులు | | | | చెట్లు / కట్టడములు వగైరా వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 123 | పుంజ | 1.78 | 1.78 | కానెం తమ్మయ్య (తండ్రి) చిన్నయ్య | కొండ | కొండ | కొండ | 122 | -- |
| 2 | 125/1 | పుంజ | 0.42 | 0.42 | కంగల పొట్టి దొర (తండ్రి) సంకురు దొర | కొండ | 61 | 125-2 | కొండ | -- |
| 3 | 125/2 | పుంజ | 0.84 | 0.84 | కుంజం కొటమ్మ (భర్త) సుబ్బారావు | కొండ | 61 | 125-3 | 125-1 | -- |
| 4 | 125/3 | పుంజ | 0.89 | 0.89 | కుంజం సూరమ్మ (భర్త) వెంకన్న దొర | కొండ | 61 | కొండ | 125-2 | -- |
| 5 | 126 | పుంజ | 1.41 | 1.41 | కుంజం పండు దొర (తండ్రి) రాజన్నదొర | కొండ | 63 | కొండ | కొండ | -- |
| 6 | 128 | పుంజ | 1.41 | 1.41 | మడకం తమ్మన్న దొర (తండ్రి) చిన్నప్పదొర | 63 | కొండ | కొండ | 65 | -- |
| 7 | 129/1 | పుంజ | 4.15 | 4.15 | కుంజం పండు దొర (తండ్రి) సంకురు దొర | కొండ | 79 | కొండ | 66,69 | -- |
| 8 | 129/2 | పుంజ | 1.58 | 1.58 | కుంజం వీరభద్రం (తండ్రి) భోడిదొర | 129-1 | 69 | 79 | 66 | -- |
| 9 | 98/2 | పుంజ | 1.65 | 1.65 | బుజారి కడమ్మ (భర్త) అబ్బాయిరెడ్డి | 100 | 117 | 99 | 94 | -- |
| మొత్తము | | | | 14.13 | | | | | | |

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎడమ ప్రధాన కాలువ యూనిట్-1, రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పని వేళలలో ఏ సమయం. లోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

చట్టం లోని అంశములను అనుసరించి శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ) వారిచే తయారు చేయబడిన నివేదిక ఆధారంగా ఈ సేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు మరియు ప్రాజెక్ట్ నిర్వాసిత కుటుంబములు ఎవ్వరూ లేరూ.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గానీ తొలగించుట గానీ,చేయవలెను.

సం//- పి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

# నాలుగవ రోజు పోటీలోనూ పట్టు వీడని క్రీడాకారులు

**తిరుపతి (క్రీడ), మే 4, ప్రభాతవార్త:** నాలుగవ రోజు పోటీలోనూ పట్టువీడకుండా క్రీడాకారులు విజయం సాధించారు. ఖోఖో పురుషుల విభాగంలో గంటూరు పై విశాఖ పట్నం విజయం సాధించింది. కృష్ణ పై విజయనగరం విజయం



సాధించింది. అనంతపురం పై ప్రకాశం విజయం సాధించింది. చిత్తూరు పై ఈస్ట్ గోదావరి విజయం సాధించింది. రన్నింగ్ రేస్ మహిళల విభాగంలో విశాఖపట్నం 25 పాయింట్లుతో మొదటి స్థానం సాధించింది. అనంతపురం 13 పాయింట్లుతో మొదటి స్థానం సాధించింది. కర్నూల్ 12 పాయింట్లుతో మూడో స్థానం సాధించింది. రన్నింగ్ రేస్ పురుషుల విభాగంలో విజయనగరం 21 పాయింట్ల కైవసం చేసుకుని మొదటి స్థానంలో నిలిచింది. విశాఖపట్నం 14 పాయింట్ల కైవసం చేసుకుని రెండో స్థానంలో నిలిచింది. వెస్ట్ గోదావరి 12 పాయింట్లు కైవసం చేసుకుని మూడో స్థానంలో నిలిచింది. వెయిట్ లిఫ్టింగ్ మహిళా విభాగంలో వెస్ట్ గోదావరి 14 పాయింట్లు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. శ్రీకాకుళం 14 పాయింట్లు రెండవ స్థానంలో నిలిచింది. గుంటూరు 11 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచింది. వెయిట్ లిఫ్టింగ్ పురుషుల విభాగంలో వెస్ట్ గోదావరి 14 పాయింట్లు మొదటి స్థానంలో నిలిచింది. కర్నూల్ 19 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఈస్ట్ గోదావరి 15 మూడో స్థానంలో నిలిచింది. పురుషుల టీం చాంపియన్‌షిప్ బ్యాట్మెంటన్ పురుషుల విభాగం వెస్ట్ గోదావరి మొదటి స్థానం సాధించింది. కడప రెండవ స్థానం సాధించింది. కృష్ణ మూడవ స్థానాన్ని సాధించింది. మహిళల టీం చాంపియన్‌షిప్ బ్యాట్మెంటన్ మహిళల విభాగంలో గెలిచిన జిల్లాలు వెస్ట్ గోదావరి మొదటి స్థానం, కృష్ణ రెండవ స్థానం, కడప మూడవ స్థానాన్ని సాధించిందని సెట్విన్ సిఈవో డా. వి. మురళీకృష్ణ పర్యవేక్షణలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై. ప్రవీణ్, కర్నూల్ జాయింట్ సెక్రెటరీ ఆర్. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణామూర్తికి విశేషపూజలు
# భక్తి శ్రద్ధలతో మోకరిల్లిన భక్తులు

**శ్రీకాళహస్తి,మే 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న గురుదక్షిణామూర్తికి హారతులిస్తున్న దృశ్యం

గురువు దక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తుల సందడి సంబరాలు చోటు చేసుకున్నాయి. స్వామికి రక రకాల ద్రవ్యాలను సమర్పించారు. ప్రధానార్చకులు కరుణాకర్ గురుకల్ సారధ్యంలోపూజలు నిర్వహించగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సేవల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపుతున్నారు. వచ్చిన భక్తులకు సపరిచర్యలు అందించారు. చదువుల రేడుకు చందనాలంకారం: చదువుల గురువు గురు దక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్య పూజలు,అభిషేకాలకు అలరారు తున్నారు. ఈ నేపధ్యంలో గురువారం ాంచారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు. క్షేత్రపాలకునికి షోడషా భిషేకాలు: శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణా మూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వ హించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయం భువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గి స్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్ఓ నాగభూషణం నాయక్, శ్రీనివాసరాజు స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు,అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# రైల్వే ట్రాక్‌పై సెల్‌ఫోన్ మాట్లాడుతూ రైలు ఢీకొనటంతో కార్మికుడు మృతి

**జగ్గయ్యపేట, మే 4, ప్రభాతవార్త :** నిర్లక్ష్యంగా రైల్వే ట్రాక్‌పై సెల్‌ఫోన్ మాట్లాడుతున్న వ్యవసాయ కార్మికుడు మురుగన్ (35)ను రైలు ఢీకొనటంతో మృతి చెందాడు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణశివారులోని కె అగ్రహారం పోవు మార్గంలో రైల్వే బ్రిడ్జి ప్రాంతంలోని పద్మావతినగర్‌లో గురువారం సాయంత్రం ఈప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తమిళనాడు రాష్ట్రానికి చెందిన నలుగురు వరికోత మిషన్ కార్మికులు రైల్వే ట్రాక్ ఎక్కి ఫోన్‌లో మాట్లాడుతున్నారు. వీరి ఫోన్ సంభాషణల్లో మునిగిపోయి గూడ్స్ రైలు వస్తున్న విషయాన్ని గమనించకపోవటంతో ప్రమాదం జరిగింది. నలుగురిలో ముగ్గురు పక్కకు తప్పుకోగా మురుగన్‌ను రైలు ఢీ కొట్టింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. జగ్గయ్యపేట పట్టణ ఎస్ఐ సంఘటన ప్రాంతానికి వెళ్ళి పరిశీలించి రైల్వే పోలీసులకు సమాచారం అందజేశారు.

# వర్షపునీటితో నిండిన వెలిగొండ ప్రాజెక్టు సొరంగాలు

- కొట్టుకుపోయిన లోకో రైలు పట్టాలు
- నీళ్లు తోడేందుకు అధికారులు చర్యలు

పెద్దదోర్నాల, మే4, ప్రభాతవార్త: గత రెండు రోజులుగా అటవీ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో పెద్దదోర్నాల మండలం కొత్తూరు వద్ద శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు కాలువలు వర్షపు నీటితో నిండిపోయాయి. దీంతో రెండవో



టన్నల్ (రెండో సొరంగం) సుమారు 18 అడుగులు మేర వర్షం నీరు చేరి నీటితో మునిగిపోగా మొదటి సొరంగం పాక్షికంగా నిండింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు అడవిలో నుంచి వర్షపు నీరు వెలిగొండ కాలువల్లో చేరింది. నీటి ఉధృతికి సొరంగంలోనికి లోకో రైల్ పట్టాలు కొట్టుకుపోయాయి. యంత్రాలు పూర్తిగా తడిచిపోయాయి. పనిముట్లు వస్తువులు నీటిలో మునిగిపోయాయి. కార్మికుల వస్తువులు కూడా నీటిలో మునిగిపోయాయి. దీంతో అధికారులు అప్రమత్తమై సొరంగాలలో చేరిన నీటిని యంత్రాలతో బయటికి తోడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏదిఏమైనప్పటికి భారీ వర్షాలు కురిసి శ్రీశైలం ప్రాజెక్టు డ్యాంకు వరద నీరు చేరిందంటే వెలిగొండ ప్రాజెక్టు హెడ్ రెగ్యులేటర్ వైపుకు వరద నీరు మల్లుతుంది. అయితే అక్కడ ఏమైనా లీకేజీలు ఉంటే శ్రీశైలం డ్యాంకు వరద నీరు చేకముందే హెడ్ రెగ్యులేటర్ వద్ద ఏమైనా లీకులు ఉంటే ముందస్తుగా భద్రతా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు అధికారులు కోరుతున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకునే చందంగా లేకుండా పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తు ఎరిగి భద్రతా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు.

# దుర్గ గుడి సూపరింటెండెంట్ లాకర్ నుండి 177.9 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్న ఎసిబి అధికారులు

- 1585 గ్రాముల వెండి వస్తువులను కూడ స్వాధీనం చేసుకున్న వైనం
- రాజమండ్రి ఎసిబి స్పెషల్ జడ్జి కోర్టులో హాజరుపరుస్తామన్న అధికారులు

**విజయవాడ క్రైం,మే 4,ప్రభాతవార్త:** విజయవాడ,దుర్గ గుడిలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న వాసా నగేష్‌పై ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టాడంటూ ఎసిబి అధికారులు కేసు నమోదు చేసి దాడులు చేసిన వైనం పాఠకులకు తెలిసిందే. ఈ దాడుల్లో కుమ్మరిపాలెం లోని లోటస్ లెజెండ్ అపార్ట్‌మెంట్,ఫ్లాట్ నెంబర్ ఎఫ్-34 లోని నివాసం,తూరు ,పశ్చిమ గోదావరి జిల్లాల లోని భీమడోలు,ద్వారకా తిరుమల,నిడదవోలు మరి కొన్ని చోట్ల ఎసిబి అధికారులు తనిఖీలను నిర్వహించారు. ఆయన ఇంటిలో 1,17.91 లక్షల నగదు,209.10 గ్రాముల బంగారం,ద్వారకా తిరుమలలో జి'4 ఇల్లు,తాడేపల్లి గూడెంలో ఇల్లు,జంగారెడ్డి గూడెంలో ఇల్లు,నిడదవోలులో ఇంటి ప్లాట్,ఇల్లు,సుజుకి వ్యాగన్-ఆర్ కారు,రెండు యాక్టివా స్కూటర్లను గుర్తించారు. గురువారం అతని భార్య,కుమారుడు,మధ్యవర్తుల సమక్షంలో అతని పేరున ఉన్న యూనియన్ బ్యాంకు లాకర్‌ను తెరిచారు. అందులో 177.9 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు 1585 గ్రాముల వెండి వస్తువులను కూడ ఎసిబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాజమండ్రి స్పెషల్ జడ్జి కోర్టులో నగేష్‌ను హాజరుపర్చనున్నట్లు అధికారులు తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ అరెస్ట్. పటమట సబ్ రిజిస్ట్రార్ అజ్జా రాఘవరావుపై నమోదైన ఆదాయానికి మించి ఆస్థుల కేసులో అతనితో పాటు డాక్యుమెంట్ రైటర్లు,సాధారణ ప్రజల నుండి వసూలు చేసి ఎస్ఆర్‌ఒకు అందచేసిన ప్రైవేటు వ్యక్తులైన మట్లి సుబ్బారెడ్డి,వెంపటాపు దుర్గాప్రసాద్,తమ్మిరెడ్డి శివ కిరణ్‌లను అరెస్ట్ చేసిన అధికారులు గురువారం విజయవాడ ఎసిబి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి వారికి 14 రోజుల పాటు రిమాండును విధించారు.



అర్జ రాఘవరావుకు భార్య పేరుతో రావరప్పాడు వద్ద జి ప్లస్ డూప్లెక్స్ ఇల్లు,కుమారుని పేరుతో పులిగడ్డ అవనిగడ్డ వద్ద ఖాళీ స్థలం,కుమారుని పేరుతో అన్నపూర్ణ టవర్స్‌లో ఫ్లాట్,గుండాల వద్ద కుమారుని పేరుతో రెండు ప్లాట్లు,ఎస్‌బిఐ కాలనీ విజయవాడలో ఒక ఫ్లాట్ కుమారుని పేరుతో,అవనిగడ్డ వద్ద మరొక ఫ్లాట్,వోక్స్ వాగన్ పోలో కార్,స్కోడా కార్,రెండు థార్ జీప్‌లు,రెండు ద్విచక్ర వాహనాలు,1580 గ్రాముల బంగారు ఆభరణాలు,రూ.12లక్షల71వేల950 నగదు,18 లక్షల విలువ చేసే గృహోపకరణాలు,7 లక్షల విలువ గలిగిన ప్రామిసరీ నోట్లు,ఇతర పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు రిమాండ్ రిపోర్టులో పొందుపర్చారు.

# రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్‌గా పల్లె రవికుమార్‌గౌడ్



**హైదరాబాద్, మే 4 ప్రభాతవార్త:** రాష్ట్ర గీతా కార్మిక సహకార ఆర్థిక సంస్థ కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా సీనియర్ జర్నలిస్టు పల్లె రవికుమార్ గౌడ్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ పదవిలో పల్లె రవికుమార్ రెండేండ్ల పాటు కొనసాగనున్నారు.నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం, బొడంగిపర్తి గ్రామానికి చెందిన పల్లె రవికుమార్ జర్నలిస్టుగా వివిధ దినపత్రికలలో సుదీర్ఘకాలం పనిచేశారు.ఆయన భార్య పల్లె కల్యాణి ప్రస్తుతం చండూరు ఎంపిపిగా కొనసాగుతున్నారు.కమ్యూనిస్టు కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన పల్లె రవికుమార్‌గౌడ్ విద్యార్థి దశలోనే మునుగోడు సెగ్మెంట్లో ఫ్లోరైడ్ సమస్య, నిరుద్యోగం, ఉద్యోగాల కల్పనతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారు.తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఏర్పాటులో కీలకంగా ఉన్న రవికుమార్‌గౌడ్ జర్నలిస్టులను, వివిధ పార్టీల నేతలను ఏకం చేసి పోరుబాట పట్టించారు.ఈ సందర్భంగా పల్లె రవి కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన పాత్రను గుర్తించి తనకు కార్పొరేషన్ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై బిఆర్ఎస్ పోరుబాట

- రానున్న ఎన్నికల్లో ఎపిలోని అన్నీ స్థానాల్లో బిఆర్ఎస్ పోటీ
- ఢిల్లీలో ఎపి బిఆర్ఎస్ చీఫ్ డాక్టర్ తోట చంద్రశేఖర్

**గుంటూరు కలెక్టరేట్, మే 4, ప్రభాతవార్త :** మతతత్వ బిజేపిని దేశంలో అడ్డుకునే సత్తా భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు కె.చంద్రశేఖర్‌రావుకు మాత్రమే ఉందని ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ పేర్కొన్నారు.గురువారం ఢిల్లీలో జరిగిన బిఆర్ఎస్ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ తోట తెలంగాణా సిఎం కేసిఆర్‌కు దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ ఢిల్లీలో తెలుగువారికి సగర్వ వేదికగా బిఆర్ఎస్ భవన్ నిలుస్తుందని ఆకాంక్షించారు.ఓవైపు కేసిఆర్ అభివృద్ధి విధానాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుండగా మరోవైపు బిజేపి నాయకత్వం మతాల మధ్య చిచ్చు రాజేసి ప్రజల మధ్య వైషమ్యాలు ఉసిగొల్పుతుందని ఎద్దేవ చేశారు.దక్షిణాది రాష్ట్రాల్లోనే కేసిఆర్ నాయకత్వానికి ప్రజల నుండి అపూర్వ ఆదరణ లభిస్తుందని కొనియాడారు.దేశ రాజధానిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలకోసం బిఆర్ఎస్ భవన్‌ను అతి తక్కువ కాలంలోనే నిర్మించి కేసిఆర్ రికార్డు సృష్టించారన్నారు.ఇరు తెలుగు రాష్ట్రాల్లో బిఆర్ఎస్‌కు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందనడానికి బిఆర్ఎస్ లోకి వేలాదిమంది చేరికలే నిదర్శనంగా నిలుస్తాయని స్పష్టంచేశారు.రాబోయే ఎన్నికల్లో ఏపిలో 25లోక్‌సభ,175అసెంబ్లీ స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు పోటీచేస్తారని ప్రకటించారు.విభజన హామీలు రాబట్టుకునే సత్తా ఒక్క బిఆర్ఎస్‌కి మాత్రమే ఉందని అభిప్రాయపడ్డారు.రానున్న కాలంలో జాతీయ రాజకీయాల్లో తెలుగు వారికి సముచిత స్థానం దక్కుతుందని ఆకాంక్షించారు.బిఆర్ఎస్ భవన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి కేటి రామారావుతో పాటు పలువురు తెలంగాణా మంత్రులతో డాక్టర్ తోట చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

# వైభవంగా నృసింహాజయంతి అభిషేకాలు

**తిరుమల,మే 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం వైభవంగా నృసింహాస్వామి జయంతి వేడుకలు జరిగాయి. ప్రతి ఏటా వైశాఖమాసంలో నిర్వహిస్తారు. తిరుమలఆలయం మొదటిప్రాకారంలో గర్భాలయానికి ఈశాన్యంవైపు మండపంలో పడమరగా యోగ నరసింహాస్వామి ఉప ఆలయం ఉంది. యోగముద్రలో ఉన్న ఈ విగ్రహాన్ని శాస్త్రప్రకారం రూపొందించారు. స్వామివారికి నాలుగుచేతులుంటాయి. పైచేతుల్లో శంఖుచక్రాలు, క్రింది చేతులతో ధ్యాననిష్టను సూచిస్తాయి.



ఇక్కడ స్వామివారు సగంభాగం మానవరూపంలో, మరో సగభాగం శ్రీవారి అవతారమైన సింహం రూపంలో ఉంటారు. ఉదయం విశేష అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం వసంతమండపంలో నరసింహాస్వామి స్వామి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి ,అర్చకులు పాల్గొన్నారు.

# ఎస్వీఅన్నప్రసాదానికి రూ.10లక్షలు విరాళం

**తిరుమల,మే 4 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నప్రసాద ట్రస్ట్‌కు తిరుమలలోని ఆస్థానమండపంకు చెందిన దుకాణాదారులు 10లక్షలు రూపాయలు విరాళాల చెక్కును అందజేశారు .2014 వ సంవత్సరం వరకు



మెట్లోత్సవం సందర్భంగా మొదటిఘాట్‌లో 7వమైలు ఆంజనేయస్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నదానం నిర్వహిస్తూ వచ్చారు. 2014 నుంచి అన్నదానకార్యక్రమాన్ని టిటిడి నిలిపవేసింది. ఆ మొత్తాన్ని గురువారం అన్నప్రసాదానికి 10లక్షలు రూపాయలు విరాళంగా దుకాణాదారులు రఘు,మునికృష్ణా తదితరులు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.

నాలుగేళ్ల చిన్నారిపై 'హత్యాచారం' కేసులో

# దోషికి క్షమాభిక్ష నిరాకరించిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, మే 4:** మహారాష్ట్రలో నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడి హత్యగావించిన కేసులో దోషికి క్షమాభిక్ష పెట్టేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిరాకరించారు. 2008 నాటి ఈ కేసులో దోషి వసంతసంపత్ దుపారే దాఖలు చేసిన క్షమాభిక్ష పిటిషన్‌ను ఆమె తిరస్కరించారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయం గురు వారం వెల్లడించింది. ఈ యేడాది మార్చి 28న దుపారే క్షమాభిక్ష పిటిషన్‌ను కేంద్ర హోంశాఖ.. రాష్ట్రపతి కార్యాలయానికి సిఫా రసు చేసింది. ఈ పిటిషన్‌ను ఏప్రిల్ 10న రాష్ట్రపతి ముర్ము తిరస్కరించారని రాష్ట్రపతి సెక్రటేరియట్ తెలిపింది.



**కేసు వివరాలు..**

2008లో మహారాష్ట్రలో ఓ నాలుగేళ్ల బాలికపై వసంతసంపత్ దుపారే(అప్పటికి అతని వయసు 46 యేళ్లు) అత్యాచారం జరిపి, అనంతరం హత్యగావించాడు. చిన్నారి పొరుగింట్లో ఉండే దుపారే..తినుబండారాల ఆశ చూపి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం ఆ బాలికను బండరాళ్లతో మోది హత్య చేశాడు. చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దుపారేను అరెస్ట్ చేశారు. దీనిపై విచారణ జరిపిన ట్రయల్ కోర్టు దుపారేను దోషిగా తేల్చి మరణశిక్ష విధించింది. ఆ శిక్షను బాంబే హైకోర్టు సమర్థించింది. ఈ తీర్పుపై దుపారే 2014లో సుప్రీంకోర్టుకు వెళ్లాడు. అక్కడ కూడా ఊరట లభించలేదు. మరణశిక్షను సుప్రీంకోర్టు సమర్థించింది. దాంతో, ఆ తీర్పును పునఃసమీక్షించాలని కోరుతూ 2016లో మరో పిటిషన్ వేశాడు. ఆ రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు 2017లో కొట్టివేసింది. అతడు చేసింది అత్యంత హేయమైన నేరమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. దాంతో, అతడు రాష్ట్రపతిని క్షమాభిక్ష కోరగా తిరస్కరించారు.

# ప్రజాసంఘాలు, పార్టీల ఆందోళనతో ఉద్రిక్తత

## ప్రొఫెసర్ కోదండరామ్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీ సహా పలువురి అరెస్టు




ప్రసంగిస్తున్న టిజెఎస్‌చీఫ్ ప్రొఫెసర్ కోదండరామ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 4, ప్రభాతవార్త:** రైతుల పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాల నేతలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం ఇవ్వడానికి బయలుదేరిన రైతు సంఘాల నేతల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో రైతు స్వరాజ్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు, పంటనష్టాలు, పంటల బీమా అవసరం అనే అంశంపై వివిధ రాజకీయ పార్టీలతో పాటు రైతు సంఘాల ప్రతినిధులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయా లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఉద్దేశంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలవాలని నిర్ణయించింది. ఆ నిర్ణయం మేరకు తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్, సోషల్ డెమొక్రటిక్ ఫోరం కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీ, రైతు స్వరాజ్యవేదిక నేతలు రవి కన్నెగంటి, విస్సా కిరణ్, టివివి అధ్యక్షుడు అంబటి నాగయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నేత డి.సుధాకర్ ఎస్‌డిఎఫ్ నాయకలు సంఘం రెడ్డి, పృథ్విరాజ్, వెంకటయాదవ్ తదితరులు బయలు దేరడానికి ఉపక్రమించారు. మంత్రులను కలవడానికి అనుమతులు లేవని పోలీసులు వీరందరిని అరెస్టుచేసి వివిధ పోలీసుస్టేషన్‌లకు తరలించారు.

అధికారులు, మంత్రులు అందుబాటులో ఉండడం లేదని, సమస్యలను విన్నవించుకోవడానికి పరిస్థితులు అనుకూలంగా లేవని, కోర్టు తిర్పులిస్తే అమలు చేయని పరిస్థితి రాష్ట్రంలో ఉందని అన్నారు. ఇందులో భాగంగానే రైతుస్వరాజ్య వేదిక రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి సంబంధిత శాఖ మంత్రులను, అధికారులను కలవాలని నిర్ణయించిందని, అక్కడికి వెళ్లడానికి ఎటువంటి అనుమతులు లేవనే కారణంతో తమను అక్కడికి వెళ్లనివ్వకుండా అడ్డున్నారని మండిపడ్డారు. అన్నిరాజకీయ పార్టీలతో కూడిన ప్రతినిధి బృందాన్ని కలవడానికి అనుమతి ఇవ్వాలని, రైతుల బాధలు తెలుసుకోవాలని, తక్షణ చర్యలు అమలు చేయాలని, తక్షణంగా నిధుల విడుదలకు సంబంధించి జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇవ్వాల్సిన పరిహారాన్ని ఇవ్వకుండా గత కొన్ని నెలల నుంచి వాయిదా వేసుకుంటూ వస్తున్న పరిహారాన్ని వెంటనే చెల్లించాలని, వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని, దీనికి సంబంధించి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్‌చేశారు.

తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీ, మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి మాట్లాడుతూ ఏ రైతుకు కూడా రుణ సౌకర్యం దొరకడం లేదని, వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకుంటూ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు లేవు, కల్లాలు లేవని, ప్రభుత్వానికి ఎన్ని వినతిపత్రాలు సమర్పించినా కూడా ప్రయోజనం లేకుండాపోయిందని అన్నారు. సిఎం కెసిఆర్ 2.2లక్షల ఎకరాల్లో ఎకరానికి రూ.10వేలు విపత్తు సహాయం ఇస్తామని కౌలు రైతులు సాగుచేస్తున్న చోట వారి అకౌంట్లలో వేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అయితే నష్టపోయిన రైతుల జాబితా తయారు చేయడంలో వేలాది మంది బాధిత రైతుల పేర్లు నమోదు కాలేదన్నారు.

# అందుబాటులో నీట్-2023 అడ్మిట్‌కార్డులు

**రాష్ట్రం నుంచి 70వేల మంది వరకు దరఖాస్తు 24 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ**

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) యూజీ -2023కు సంబంధించిన అడ్మిట్ కార్డ్స్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) అందుబాటులో ఉంచింది. దేశవ్యాప్తంగా సుమారు 15 లక్షల మంది వరకు నీట్(యూజీ)-2023కి దరఖాస్తు చేసుకు న్నారు. ఈ నెల 7న దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష జరగనుంది. పరీక్షను మధ్యా హ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఎన్‌టీఏ పూర్తి చేసింది. దేశవ్యాప్తంగా 499 నగరాలు, పట్టణాల్లో నీట్ పరీక్షను నిర్వహిస్తున్నారు. తెలుగుతోపాటు మొత్తం 13 ప్రాంతీయ భాషల్లో నీట్‌ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఎంబీబీఎస్, బీడీఎస్‌తోపాటు వైద్య రంగానికి అనుబంధంగా ఉన్న మొత్తం 10 కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నీట్(యూజీ) పరీక్షను జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలోనూ హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్‌లో మొత్తం 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఈ ఏడాది 17 ప్రభుత్వ, 24 ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో అడ్మిషన్లకు అవకాశం ఉంది. నీట్ పరీక్ష ముగిసి ఫలితాలు వెలువడే సమయానికి మరికొన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుమతి వచ్చే అవకాశం ఉంటుందని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. గత ఏడాది రాష్ట్రంలో 61,207 మంది నీట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 59,296 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 35,148 మంది అర్హత సాధించారు.

# గీత కార్మికులంటే కెసిఆర్‌కు ఎందుకంత చులకన?

- రైతు బీమా తరహాలో గీత బీమా ఏర్పాటు చేయాలి
- మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్



**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** గీత కార్మికులంటే సిఎం కెసిఆర్‌కు ఎందుకు అంత చులకనా అంటూ నమాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్ ప్రశ్నించారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వ కుంట్ల కుటుంబం కులవృత్తులను కూడా క్రమంగా కైవసం చేసుకుంటుందన్నారు. సిఎం కెసిఆర్‌కు తొమ్మిది సంవత్సరాల తరువాత, ఎన్నికల ముందు గీత కార్మికులు గుర్తుకు వచ్చారన్నారు. రైతు భీమీ తరహాలో గీత కార్మికులకు భీమా అందిస్తున్నట్లు కెసిఆర్ ప్రకటించారన్నారు. రైతు భీమాలో సహజ మరణం అయినా యాక్సిడెంట్ అయినా రూ.5లక్షల అందిస్తున్నారన్నారు. అదే గీత కార్మికులు చెట్టుపై నుంచి పడి మరణిస్తే రూ.5లక్షలు ఇస్తామని అంటున్నారు. గీత కార్మికులు అంటే కెసిఆర్‌కు ఎందుకంత చులకనా అన్నారు. గీత కార్మికులు కెసిఆర్ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.

రైతు బీమా తరహాలో గీత భీమా ఏర్పాటు చేయాలన్నారు. ట్యాంక్‌బండ్‌పై నీరా కేఫ్ పెట్టారని, అయితే ప్రభుత్వం నీరా కేఫ్ పెట్టడం వల్ల గీత కార్మికులు ఏం లాభం అన్నారు. టానిక్, ఎలైట్ వైన్ మార్టులు అన్ని కెసిఆర్ కుటుంబం చేతుల్లోనే ఉన్నాయన్నారు. కల్లు కాంపౌండ్‌ను కూడా సర్కార్ కైవసం చేసుకోవాలని చూస్తుందన్నారు.

గీత కార్మికులకు ట్రైనింగ్ ఇచ్చి వారికి లైసెన్సు ఇచ్చి నీరా కేఫ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. గొల్లకుర్మలను సిఎం కెసిఆర్ మోసం చేస్తున్నారని, వారిపై మనీ లాండరింగ్ కేసులు పెట్టాలి. డబ్బులు ముందు తీసుకుని గొర్లు ఎప్పుడు ఇస్తారో తెలియడం లేదన్నారు. డబ్బులు తీసుకున్నప్పుడే గొర్లు ఇవ్వాలన్నారు. కెసిఆర్ సర్కార్ పంచ భూతాలను కూడా వదలడం లేదన్నారు. చట్టబద్దమైన కరప్షన్‌లో కెసిఆర్ ప్రభుత్వం ఆరి తేరిందన్నారు. లీగల్‌గా ఎలా దందా చేయాలో ఇతర రాష్ట్రాలకు నేర్పిస్తున్నారన్నారు.

బిసి కులాలను కెసిఆర్ అణచి వేస్తున్నాడని ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్‌రావు అన్నారు. అన్ని కులాలది అదే పరిస్థితి నెలకొందన్నారు. సబ్సిడీలు తొలగించారని, యూనిట్‌కు రూ.2లు ఉంటే దాన్ని రూ.8లకు పెంచారన్నారు. గొర్లపంపిణీ మళ్లీ లబ్దిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఇలాంటి మోసపూరిత ధోరణిని కెసిఆర్ సర్కారు మానుకోవాలన్నారు.

## నంది అవార్డులపై ఎవరూ ప్రతిపాదన చేయలేదు

### సినిమాటోగ్రఫీ మంత్రి శ్రీనివాసయాదవ్

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** సినీ పరిశ్రమలో నంది అవార్డుల విషయమై తమకు ఎవరూ ప్రతిపాదన చేయలేదని సినిమాటోగ్రఫీ మంత్రి టి శ్రీనివాసయాదవ్ అన్నారు. ?ఇప్పటి వరకూ పురస్కారాలు ఇవ్వాలని తమను ఎవరూ అడగలేదని స్పష్టం చేశారు. నంది అవార్డుల వివాదంపై హైదరాబాద్‌లో గురువారం ఆయన స్పందిస్తూ వచ్చే ఏడాది తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డులు ఇచ్చే విషయమై ఆలోచన చేస్తామని తెలిపారు. ఎవరు పడితే వారు అడిగితే పుస్కారాలు ఇవ్వరని వ్యాఖ్యానించారు. తెలంగాణలో సినీ పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగానూ సహకరిస్తుందన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయిన తర్వాత రెండు రాష్ట్రాల్లోనూ నంది అవార్డులు ఇచ్చేందుకు ఆసక్తి లేదని ఇటీవల సినీ పరిశ్రమ నుండి కొంత మంది విమర్శలు చేశారు. సినీ నిర్మాతలు ఆదిశేషగిరిరావు, అశ్వినీదత్‌లు ఇటీవల అవార్డులపై వ్యాఖ్యలు చేశారు. ఇది వరకు నంది అవార్డులకు విలువ ఉండేదని, అయితే ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని ఆదిశేషగిరిరావు, నంది అవార్డులు ఇచ్చే రోజులు రెండు మూడేళ్లలో వస్తాయని ఆశ్వనీదత్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## 6 వరకు ఐసెట్ దరఖాస్తుల స్వీకరణ

### అపరాధ రుసుంతో 18వ తేదీ వరకు అవకాశం

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2023కి దరఖాస్తు చేసుకోవడానికి మే 6 వరకు అవకాశం కల్పించారు. మే 6 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు ఐసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ పి వరలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలపారు. అపరాధ రుసుం 250తో మే 12 వరకు.. రూ. 500 అపరాధ రుసుంతో మే 18 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు ప్రకటించారు. పరీక్షను ఈ నెల 26, 27 తేదిల్లో నిర్వహించనున్నారు. ప్రతి రోజూ రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు. తెలంగాణలో 16 రీజినల్ కేంద్రాల్లో.. ఏపీలో 4 రీజినల్ కేంద్రాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 75 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అభ్యర్థులు తమ దరఖాస్తుల్లో తప్పులను సరి చేసుకోవడానికి ఈ నెల 12 నుంచి 15 వరకు అవకాశం కల్పించినట్టు కన్వీనర్ ప్రకనటలో స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 44వేలకు పైగా దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు.

## అధికారుల వార్డుల స్థానంలో కమిటీలను ఏర్పాటు చేయాలి

### మున్సిపల్ శాఖ మంత్రికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** అధికారులతో నడిచే ప్రస్తుత వార్డు కార్యాలయాల స్థాపనను నిలిపివేసి వాటి స్థానంలో వార్డు కమిటీలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి గురువారం మంత్రికి ఒక లేఖ రాశారు. ప్రతీ మున్సిపల్ వార్డులో స్థానికులతో వార్డు కమిటీలు వేయాలని రాజ్యాంగం నిర్దేశిస్తోందన్నారు. ఇక జిహెచ్ఎంసిలోని ప్రతీ వారడ్డులో స్థానికులు, మహిళలు, నిష్ణాతులు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో వార్డు కమిటీ నియమించాలని చెప్పారు. వార్డు కమిటీలు జిహెచ్ఎంసికి ప్రజలకకు మధ్య వారధిగా పనిచేస్తాయని, మున్సిపల్ పాలనలో పారదర్శకత, పనుల్లో అవినీతి అరికట్టడం వంటి వాటిని వార్డు కమిటీలు నిర్వహిస్తాయన్నారు. అయితే జిహెచ్ఎంసి ఎన్నికలు జరిగి మూడేళ్లు అయినా వార్డు కమిటీల నియామకంపై ఇంతవరకూ ఎటువంటి చర్యలూ తీసుకోలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. మరోపక్క రాజ్యాంగం ప్రకారం వార్డు కమిటీలను నియమించకుండా దానికి సమాంతరంగా వార్డు స్థాయిలో 10 మంది అధికారఉలతో పాలనకై నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ఈ చర్య ప్రజలను పాలనలో, నిర్ణయంలో భాగస్వాములు చేసే బదులుగా తమ సమస్యలకకు పరిష్కారం చూపమని అధికారులను వేడుకునే పరిస్థితి కల్పిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం వీటికి బదులుగా స్థానికులతో వార్డు కమిటీలను నియమించాలని మంత్రికి సూచించారు.

## సక్రమంగా ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

**నిడమనూరు, మే 4 ప్రభాతవార్త:** సక్రమంగా ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపిస్తూ రైతులు మందు డబ్బాలు పట్టుకుని మండల పరిధిలోని ఊట్కూరు స్టేజి వద్ద నల్లగొండ రహదారిపై గురువారం ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి రోజులు గడుస్తున్నా నిర్వాహకులు కొనుగోలు చేయకుండా అలసత్వం వహిస్తున్నారని, దీంతో వర్షాలకు ధాన్యం తడిచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత 10 రోజులుగా ధాన్యం రాశులు పోసి



నల్లగొండ రహదారిపై గురువారం ధర్నా చేస్తున్న రైతులు

ఉంచామని, కాంటాలు వేయడం లేదని, కాంటాలు వేసిన ధాన్యం కూడా ఎగుమతి చేయడం లేదని ఆరోపించారు. వర్షానికి తడిసిన ధాన్యాన్ని మిల్లుల వద్ద తేమ శాతం పేరుతో క్వింటాకు 2 నుండి 4 కెజిల వరకు కట్ చేస్తున్నారని రైతులు వాపోయారు. విషయం తెలుసుకున్న నిడమనూరు తహసీల్దార్ ప్రమీల, హాలియా తహసీల్దార్ మంగలు సంఘటనా స్థలానికి చేరుకుని రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో తగిన న్యాయం చేస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. రైతుల ధర్నాతో రహదారి భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో నిడమనూరు, హాలియా ఎస్ఐలు శోభన్‌బాబు, క్రాంతికుమార్‌లు, సిబ్బంది ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నర్సింహా, ఏఈవో మహేష్, పోలీస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## టేక్మాల్‌లో స్వతంత్రసమరయోధుడు మృతి

**టేక్మాల్, మే 4, ప్రభాతవార్త:** టేక్మాల్‌లో స్వతంత్ర సమరయోదుడు మంచితనానికి మారుపేరు దానదయ గుణశిలి చల్ల వీర్ సంగప్ప (100) గురువారం శివైక్యం చెందారు. ఈయన మృతి పట్ల మండల నాయకులు నిమ్మరమేష్, భక్తులవీరప్ప, కిశోర్, అనిల్, సాగర్, సిద్దయ్య, భాస్కర్, సలీం, మోక్తార్, యశ్వంత్‌రెడ్డి, రవి, అవినాష్, శేఖర్‌రెడ్డి, సాయిలు, మాణిక్యంలు ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేస్తూ సంతాపం తెలియజేశారు. ఆయన అంతక్రియాలు స్వగ్రామైన టేక్మాల్‌లో శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు తెలిపారు.



చల్లవీర్ సంగప్ప (ఫైల్)

## వైద్య, ఆరోగ్య శాఖలో 1,331 కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ

### ఉత్వర్వుల ప్రతులను యూనియన్ ప్రతినిధులకు అందించిన మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య శాఖలోని 7 విభాగాల్లో మొత్తం 1331 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమ బద్ధీకరిస్తూ వైద్య, ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వుల ప్రతులను వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు గురువారం యూనియన్ల ప్రతినిధులకు స్వయంగా అందజేశారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించినట్టు మంత్రి స్పష్టం చేశారు.



రెగ్యులరైజేషన్ ఆదేశాలు పొందిన వారిలో కుటుంబ సంక్షేమ విభాగంలో 68 మంది మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్(ఫీమేల్) డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ విభాగంలో 72 మంది, డైరక్టర్ ఆఫ్ పబ్లిక్‌హెల్త్‌లో 156 మంది ఫార్మసిస్ట్, 177 మంది ల్యాబ్ టెక్నిషియన్లు, ఇద్దరు పారామెడికల్ ఆప్ల మాలమిక్, 837 మంది మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్(మేల్), ఆయూష్ విభాగానికి చెందిన 19 మంది మెడికల్ ఆఫీసర్లు ఉన్నారు. సీఎం కేసీఆర్ నిర్ణయం వల్ల ఒక్క వైద్య, ఆరోగ్య శాఖలోనే 1331 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు క్రమ బద్ధీకరణ పొందారని మంత్రి హరీష్ రావు తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమ బద్ధీకరణ చేయడం పట్ల యూనియన్ల ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. ఎంతోమంది కలలను సాకారం చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపారని సంతోషం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్‌ను జన్మాంతం గుర్తు పెట్టుకుంటామన్నారు. ఇందుకు సహకరించిన మంత్రి హరీష్ రావుకు యూనియన్ల నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## టిసిఎస్ సంస్థకు బాంబు బెదరింపు కాల్

### పరుగులు పెట్టిన మాదాపూర్ పోలీసులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మే 4, ప్రభాతవార్త:** మాజీ సెక్యూరిటీ ఉద్యోగి చేసిన నిర్వాకంతో మాదాపూర్ పోలీసులు పరుగులు పెట్టారు. తాను గతంలో పనిచేసిన సంస్థకు బాంబు బెదిరింపు కాల్ చేసి పోలీసులు, సాఫ్ట్‌వేర్ సంస్థ నిర్వాహకులను బయపెట్టాడు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... మాదాపూర్‌లోని టాటా కన్సల్టెన్సీ సంస్థ(టిసిఎస్)కు బుధవారం మద్యాహ్నం ఓ అజ్ఞాత వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. సంస్థలో బాంబు ఉన్నట్లు చెప్పడంతో అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు బాంబు స్క్వాడ్‌ను రంగంలోకి దించి తనిఖీలు చేపట్టారు. సంస్థలో ఉన్న ఉద్యోగులను మొత్తం బయటకు పంపించి, పూర్తిగా తనిఖీలు చేశారు. చివరికి ఎటువంటి బాంబు లేదని గుర్తించడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు బాంబు బెదిరింపు కాల్‌పై విచారణ చేపట్టి ఫోన్ చేసిన వ్యక్తిని మాజీ సెక్యూరిటీ ఉద్యోగిగా గుర్తించారు. అతన్ని పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక బృందంతో గాలింపు చేపట్టారు.

## బొగ్గు ప్లాంట్ల లోడింగ్ సామర్థ్యం పెంపు

### సింగరేణి సిఎండి శ్రీధర్

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** సింగరేణిలోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌ల (సిహెచ్‌పి) లోడింగ్ సామర్థ్యాన్ని పెంచేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం సిహెచ్‌పి లోడింగ్ సామర్థ్యం 109 మిలియన్ టన్నులు ఉండగా, దాన్ని 133 మిలియన్ టన్నులకు పెంచాలని ఆ సంస్థ సీఎండీ శ్రీధర్ సూచించారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈ ఏడాది సింగరేణి 75 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంతో పాటు, మరో రెండేళ్లలో 85 మిలియన్ టన్నులను పెంచనున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా కొత్త సిహెచ్‌పిలను నిర్మించాల్సి ఉందన్నారు. రానున్న కాలంలో బొగ్గు ఉత్పత్తి 85 మిలియన్ టన్నులకు చేరనున్న దృష్ట్యా 2025-26 నాటికి ఏడాదికి 23 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కొత్త సిహెచ్‌పిలను అందుబాటులోకి తేవాలని చెప్పారు.

### కర్ణాటక ఎన్నికల్లో ఓటేసే ముందు జై బజరంగబలి

## నినాదం చేయమనడం రాజ్యాంగ విరుద్ధం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** కర్ణాటక ఎన్నికలోలన ఓటు వేసే ముందు జై బజరంగబలి అని నినాదాలు చేయాలని ఓటర్లకు ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు రాజ్యాంగ విరుద్ధమని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. ఇండియా లౌకిక దేశమని, రాజ్యాంగంపై ప్రధాని ప్రమాణం చేసి.. దానిని ఉల్లంఘిస్తూ శ్రీరాముని పేరుతో, బజరంగబలి పేరుతో ఓట్లు అడగడమేంటని కూనంనేని ప్రశ్నించారు. ప్రధాని హోదాలో ఉన్న వ్యక్తి రాజనీతిజ్ఞుడిగా వ్యవహరించాలే తప్ప.. రాజకీయాలు, ఎన్నికల్లో ఓట్ల కోసం స్థాయిని తగ్గించుకొని మాట్లాడటం ప్రధాని హుందాతనం కాదన్నారు. ప్రధాని వ్యాఖ్యలపై తక్షణమే ఎన్నికల కమిషన్ స్పందించి.. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

## సామల చెరువులో పడి ముగ్గురు మృతి

- మృతులందరూ హైదరాబాద్ వాసులే



ప్రమాదం జరిగిన చెరువు వద్దకు చేరుకున్న జనం

**వర్గల్, మే 4, ప్రభాతవార్త:** హైద్రాబాద్‌కు చెందిన ఇద్దరు యువకులతో పాటు మూడు సంవత్సరాల బాలుడు సెల్ఫీ ఫోటోలు దిగడానికి వెళ్లి చెరువులో పడి మృతిచెందిన సంఘటన వర్గల్ మండలం నెంటూర్ గ్రామ శివారులో గురువారం చోటుసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి బేగంపేట పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జగద్గిరిగుట్టలోని శ్రీనివాస్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఉస్సేన్ గురువారం సిద్దిపేటలో జరుగుతున్న ఫంక్షన్‌కు కుటుంబ సభ్యులతో కలిసి బయల్దేరగా గజ్వేల్ మండలం మక్తమాసాన్‌పల్లి వద్ద ఉన్న తన సడ్డకుడు మహ్మద్ గౌస్‌పాషాను కలిసి వెళ్దామని వచ్చాడు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో మహ్మద్ గౌస్‌పాషా వ్యవసాయ భూమి వద్దకు వెళ్ళగా అక్కడికి దగ్గరలో ఉన్న నెంటూర్ గ్రామ శివారులోని సామల చెరువు వద్దకు ఫోటోలు దిగడం కోసం మహ్మద్ ఉస్సేన్ నడిపి సడ్డకుడు సర్దార్ కుమారుడు షేక్ ఖైసర్(26), ఖైసర్ అన్న కుమారుడు షేక్ ముస్తఫా(3), ఉస్సేన్ కుమారుడు మహ్మద్ సోహాల్(17) ముగ్గురు కలిసి వెళ్లారు. అక్కడ ఫోటోలు దిగుతున్న సమయంలో జెసిబి గుంతలో మొదటగా షేక్ ముస్తఫా పడడంతో అతనిని రక్షించడానికి సోహాల్ అందులోకి దిగాడు. దీంతో ఇరువురు చెరువులో మునిగిపోవడంతో వారిని రక్షించడానికి ఖైసర్ దిగాడు. దీంతో ముగ్గురు చెరువులో మునిగి మరణించినట్లు పేర్కొన్నారు. ఈ సంఘటన సమాచారం తెలుసుకున్న పరిసర గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో చెరువు వద్దకు చేరుకున్నారు. ముగ్గురు మృతిచెందగా వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నారు. చెరువులో నుండి బయటకు తీసిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించి కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పేరు చెబితే ఆ పార్టీలు భయపడుతున్నాయి!

### బిజెపి నేత విజయశాంతి

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పేరు చెబితనే మిగితా రాజకీయ పార్టీలు భయపడుతున్నాయని, ఏం చేయాలో పాలుపోని పరిస్థితి ఉందని బిజెపి నేత విజయశాంతి అన్నారు. గురువారం ట్విట్టర్ వేదికగా స్పందించారు. మహారాష్ట్రలో ఒక చిన్న రైతు సంఘం ఎన్నికలలో కూడా కోట్ల రూపాయలు పంచి అదే స్థాయిలో ముందెన్నడూ అక్కడ లేని విధంగా ఇతర రాజకీయ పార్టీలు డబ్బు పంపిణీ చేయాల్సిన దుర్మార్గాన్ని తయారు చేశారన్నారు.

ముమ్ముందు దేశమంతా ఇదే భ్రష్టాచార వ్యవస్థను బిఆర్ఎస్ పేరుతో, తెలంగాణలలో దోపిడి చేయబడిన లక్షల కోట్ల అవినీతి ధన తోడ్పాడుతో దేశంలోని అన్ని పార్టీల ఖర్చు తానే భరిస్తామని కెసిఆర్ వెళ్తున్న విధానం, మొత్తం భారత ప్రజాస్వామ్య వ్యవస్థను అవహేళన చేసి, నియంతృత్వ ఫ్యూడల్ ధోరణికి దారి చేస్తున్న పరిస్థితి కావచ్చేమో అని వ్యాఖ్యలు చేశారు. అటు ఏపిలో జనసేన పార్టీని కూడా వెయ్యికోట్ల ప్రలోభంలో మోసగించి దెబ్బ తియాలనే కుట్ర జరుగుతుందన్నారు. ఇక అవినీతికి వ్యతిరేకంగా అన్నాహజారే స్ఫూర్తితో పుట్టిన అమ్ ఆద్మీపార్టీకి బిఆర్ఎస్ కుటుంబం ఢిల్లీ, పంజాబ్‌లలో తెచ్చిన పెట్టిన స్కాంల సమస్యలతో ఆప్ అసలుకే నాశనమయ్యేట్లు అనిపిస్తుందని ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

## కోల్ ఇండియా చీఫ్‌గా మల్లికార్జునప్రసాద్

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** దేశంలోనే కీలకమైన కోల్ ఇండియా లిమిటెడ్‌కు ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ (సీఎండీ)గా పోలవరపు మల్లిఖార్జున ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు కోల్ ఇండియా సీఎండీ పదవికి ప్రసాద్ పేరును ప్రభుత్వ రంగ సంస్థల సెలక్షన్ బోర్డు (పీఈఎస్‌బీ) సిఫారసు చేసింది. కోల్ ఇండియా లిమిటెడ్ చీఫ్ పదవి కోసం ఏడుగురు పోటీ పడ్డారు. వీరిని పీఈఎస్‌బీ ఇంటర్వ్యూ చేసిన తదుపరి ప్రసాద్ పేరును ఎంపిక ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా ప్రసాద్ ప్రస్తుతం రాంచీ కేంద్రంగా పనిచేస్తున్న కోల్ ఇండియా అనుబంధ సంస్థ అయిన సెంట్రల్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ సీఎండీగా ఉన్నారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి మైనింగ్ ఇంజనీరింగ్‌లో పట్టాను పొందిన మల్లిఖార్జున ప్రసాద్ ధన్‌బాద్‌లోని ఐఎస్ఎంలో ఎంటెక్ చేశారు. 1984లో ఆయన వెస్టర్న్ కోల్ ఫీల్డ్స్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా కెరేర్‌ను ప్రారంభించారు. తదుపరి నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్, నార్తర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్‌లో పనిచేశారు. 2019 సంవత్సరంలో భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ సీఎండీగా నియమితులయ్యారు.

## హైకోర్టు రహదారిలో వ్యక్తి దారుణ హత్య

### చార్మినార్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన హంతకుడు

**హైదరాబాద్ (చార్మినార్), మే 4 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీలో పది వేల రూపాయల అప్పు విషయంలో జరిగిన గొడవలో సులభ్ కాంప్లెక్స్‌లో పని చేసే కార్మికుడు దారుణ హత్యకు గురైన సంఘటన గురువారం ఉదయం చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పట్ట పగలు అందరూ చూస్తుండగా హైకోర్టుకు ముందున్న నడి రోడ్డుపై హత్య జరిగింది. హత్య జరిగిన వెంటనే హంతకుడు చార్మినార్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొ ంగి పోయాడు. చార్మినార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి.గురునాయుడు కథనం ప్రకారం.. కర్ణాటకు చెందిన మిధున్ అలియాస్ రాజు (35) గత కొన్ని సంవత్సరాలు నుంచి హైకోర్టు రహదారి ప్రక్కనే ఉన్న ఓ సులబ్ కాంప్లెక్స్‌లో పని చేస్తున్నాడు. కాగా భవానీనగర్‌కు ఆజం (38) సులబ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న రోడ్డు మీద తోపుడు బండిపై పండ్ల వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం ఆజం మిధున్ వద్ద పదివేల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. అప్పుగా తీసుకున్న డబ్బుల విషయంలో వారిద్దరి మధ్య గొడవ జరుగుతున్నది. ఈ విషయాన్ని ఆజం వరుసకు సోదరుడైన భవానీనగర్‌కు చెందిన షేక్ గౌస్‌కు తెలిపాడు. గురువారం ఉదయం వారిద్దరు కలిసి సులబ్ కాంపెక్స్ వద్దకు వచ్చారు. మిధున్‌తో వారు డబ్బుల అప్పు విషయంలో గొడవకు దిగారు. కోపంలో షేక్ గౌస్ కత్తితో మిధున్‌పై దాడి చేయటంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న చార్మినార్ ఎసిపి రుద్రభాస్కర్, ఇన్‌స్పెక్టర్ గురునాయుడు, డిఐ మల్లేశంలు హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. నిందితుడు చార్మినార్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. ఈ కేసును చార్మినార్ పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## సచివాలయ భవన నాణ్యతపై పరిశీలన చేయించాలి

- రూ.1,600 కోట్ల ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సచివాలయ నిర్మాణంపై దర్యాప్తు చేయించాలని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. గురువారం ఈ మేరకు ట్వీట్ చేశారు. సచివాలయ నిర్మాణంతో నాణ్యతకు తిలో దకాలు ఇచ్చారన్నారు. భవన నిర్మాణ నాణ్యతపై పరిశీలన చేయించాలన్నారు. రూ.1600 కోట్ల ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎంఎస్‌సి పొలిటికల్ సైన్స్ చదివానని చెప్పే అపరమేధావి కెసిఆర్ ఏం కట్టినా మహాద్భుతమే అన్నారు. ప్రపంచం మెచ్చిన కాళేశ్వరం కడితే ఒక్క వరదకే మునిగిందన్నారు. దేశం మెచ్చిన యాదాద్రి కడితే చిన్న వానకే చిందరవందరగా మారిందన్నారు.

రాష్ట్రం మెచ్చిన సచివాలయం కడితే గోడలు బీటలు వారిందన్నారు. రెండు జల్లులకే నీటి ఎత్తిపోతల, జనం మెచ్చిన పరీక్షలు పెడితే పేపర్ లీకులు, సర్కారుకు లింకులు అన్నారు. సారు ఏం చేసినా, ఏం కట్టినా అవినీతి చిట్టాలు, అక్రమాల పుట్టాలు అన్నారు.

**ఢిల్లీ రాజకీయాల మీద సోయి తెలంగాణ రైతుల మీద లేదు**

దొరగారికి ఢిల్లీ రాజకీయాల మీద ఉన్న సోయి, తెలంగాణ రైతుల మీద లేదని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. రైతులకు పరిహారం ఎగ్గొటి, వెన్నుపోటు పొడవడంలో కెసిఆర్ దిట్ట అన్నారు. గతంలో పరిహారం పేరుతో మిర్చి రైతులను నిండుగా ముంచిందన్నారు. ఇప్పుడు వరి రైతులను నట్టేటా ముంచాలని చూస్తుందు అన్నారు. పది రోజుల్లో పరిహారమని నెల రోజులైనా రూపాయి ఇవ్వలేదన్నారు. అకాల వర్షాలకు 10లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినా దొరకు కనిపించడం లేదన్నారు. పంట నష్ట జరిగినా దానికి పరిహారం ప్రకటించకుండా తడిసిన ధాన్యం కొంటామని చెప్పి, మళ్లీ ఢిల్లీకి పయణం అయ్యాడన్నారు. రైతులు కన్నీరు పెడుతుంటే కల్లాల్లో ఉండాల్సిన ముఖ్యమంత్రి దేశ దోపిడికి ఢిల్లీకి పయణం అయ్యాడన్నారు. ఇదేనా కిసాన్ సర్కార్, తెలంగాణ సంపదంతా కొల్లగొట్టి ఇక్కడ గడీలు, ఢిల్లీలో కోటలు కడుతుండు దొర అన్నారు. తడిసిన ధాన్యం కొనడమే కాకుండా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



# ఆటపాటలతో వ్యాయామం..

చిన్నారుల ఎదుగుదలకు పోషకాహారం మాత్రమే కాదు.. ఆటపాటలతో వ్యాయామం కూడా ముఖ్యం మరి ఆ వ్యాయామాలను చేయించాలంటే పెద్దవాళ్లు.. పిల్లలతో కలిసి అడుగేసి ఉత్సాహాన్ని నింపాల్సిందేనని సూచిస్తున్నారు నిపుణులు.

శారీరక సామర్థ్యంపై పిల్లలకు అవగాహన కలిగించడం సులువు కాదు. అందుకే.. డ్యాన్స్‌లా చేయిస్తే ఆసక్తిగా ముందు కొస్తారు. అది వ్యాయామంగా మారి వారి కండరాలు బలోపేతమవుతాయి. ఆన్‌లైన్‌లో డ్యాన్స్ తరహాలో పలు వ్యాయామ తరగతులు నిర్వహిస్తున్నారు. పెద్దలు కూడా వారితో అడుగు కదిపితే, పిల్లల్లోనూ ఉత్సాహం పెరుగుతుంది. దాంతో ఇద్దరికీ శారీరక, మానసికారోగ్యం. ఆరద్యంగా పిల్లలను వ్యాయామం చేయమని.. పెద్దవాళ్లు టివి ఎదుటో, ఫోన్లతోనో కూర్చోకూడదు. ఆరోగ్యకరమైన అలవాట్లను చిన్నారులు పెద్దవాళ్ల నుంచే నేర్చుకుంటారు. కుటుంబసభ్యులంతా కలిస్తే ఆ ఉత్సాహమే వేరు. ప్రతి ఆటా, డ్యాన్స్‌లోనూ పిల్లలనే నాయకత్వం వహించమంటే చాలు. ఇక వెనుకడుగు వేయరు. కొత్తగా .. ఆటపాటలతో మొదలైన వ్యాయామాలు నెమ్మదిగా కొత్త విషయాలవైపు మరలేలా పిల్లలను ఉత్సాహపరచాలి. సైకిల్ తొక్కడం లేదా ఈత, టెన్నిస్, ఫుట్‌బాల్ వంటివి నేర్చుకునేలా ప్రోత్సహించాలి. ఇవి వారిలో శ్రద్ధను పెంచుతాయి. ఆటల్లో చిన్నచిన్న పోటీలు పెట్టి బహుమతులను అందించాలి. వీటిల్లో పెద్దవాళ్లు కూడా పాల్గొంటే అందరికీ ఆరోగ్యం, సంతోషం. బంధాలూ బలపడతాయి. ❑

# లాంగ్ జర్నీలో జుట్టు జాగ్రత్తలు

రయ్‌మంటూ బైక్ మీద రోడ్డు ట్రిప్ వెళ్లడం, ఎక్కువ దూరం ప్రయాణించడం థ్రిల్లింగ్‌గా ఉంటుంది. అయితే అన్ని ప్రాంతాల్లో ఒకే వాతావరణం ఉండదు. ఎక్కువ సమయం తడి, పొడి గాలులు, ఎండకు ఎక్స్‌పోజ్ అవడం వల్ల చర్మం, కేశాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. కాబట్టి బైక్‌పై



లాంగ్ జర్నీకి వెళ్లేవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటంటే...

**చర్మం రక్షణం..** ▶ ఎండలు పెరుగుతున్న సమయం ఇది. ఎక్కువ సమయం ఎండలో ప్రయాణించడం వల్ల చర్మం మీద దద్దుర్లు ఏర్పడడం, చర్మ కణజాలం దెబ్బతినడం, చర్మం రంగు మారడం వంటివి సాధారణం. అలాంటప్పుడు బయటకు వెళ్లే ముందు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం వల్ల ఎండ ప్రభావం నుంచి చర్మాన్ని కాపాడుకోవచ్చు. ▶ ప్రయాణ దూరం ఎక్కువ ఉన్నప్పుడు చర్మం నీటిని కోల్పోతుంది. అలా జరగకుండా క్లీన్సర్ వాడాలి. తరువాత హైడ్రేటింగ్ మాయిశ్చరైజర్ రాసుకోవాలి. నీళ్లు ఎక్కువ తాగాలి. దాంతో చర్మం తాజాగా, ఆరోగ్యంగా మారుతుంది. ▶రోడ్డు మీద దుమ్ముచర్మ రంధ్రాల్లో చేరడంవల్ల అవి మూసుకుపోయి మొటిమలు ఏర్పడతాయి. జిడ్డు చర్మం ఉన్నవారిలో ఈ సమస్య మరీ ఎక్కువ. అప్పుడు వెట్ వైపర్స్ వెంట ఉంటే ఏ ఇబ్బంది లేకుండా సాగిపోవచ్చు. వీటితో తుడుచుకుంటే చర్మం పొడిగా, గరుకుగా మారదు. ▶ ప్రయాణ సమయంలో చర్మానికి గాలి తగిలేలా ఉండే దుస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి. హెవీ మేకప్ మానుకోవాలి. దాంతో చర్మం తొందరగా అలసిపోయినట్టు కనపించదు. అలానే మేకప్ కిట్‌లో లిప్‌బామ్ ఉం డేలా చూసుకోవాలి.

**కేశ సంరక్షణ ..** ▶ బైక్ మీద ప్రయాణించే సమయంలో జుట్టును లూజుగా వదిలేయడం అంత మంచిది కాదు. తడి, పొడి గాలుల వల్ల కురులు చిక్కుపడి దెబ్బతినే అవకాశం ఉంది అందుకే వెంట్రుకలను చక్కగా జడలేదా కొప్పు వేసుకోవాలి. ▶ సూర్యరశ్మి కారణంగా వెంట్రుకలు దెబ్బతినకుండా హైడ్రేటింగ్ సీరమ్ రాసుకోవాలి. ఇది కేశాలకు వేడ తగలనీయదు. కురులను బలంగా మారుస్తుంది. గమ్యం చేరిన తరువాత షాంపూతో తలస్నానం చేయాలి. కండీషనర్ చేసు కోవాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే ప్రయాణాన్ని ఆస్వాదిస్తూ గమ్యం చేరుకోవచ్చు. ❑

# పిల్లల కథల ఎటిఎం !




పఠనం ఒక మానసిక వైద్యం లాంటిది. అందుకే కాస్త ఒత్తిడిగా అనిపించినప్పుడు మనకు నచ్చిన పుస్తకం చదివి రిలాక్స్ అవుతుంటాం. అయితే మామూలుగానే అయినా, సబ్జెక్టుల్లో భాగంగానే అయినా.. ఓ పెద్ద పుస్తకం చదవడానికి పిల్లలు నీరసించిపోతారు. విషయమంతా సరళంగా, చిన్న కథ రూపంలో ఉంటే ఎంత బాగుంటుందో అనుకునే వారూ ఎక్కువే! సరిగ్గా ఇలాంటి ఆలోచనే చేశారు. హైదరాబాద్‌కు చెందిన **అపర్ణా విశ్వనాథమ్.** ఈ క్రమంలోనే తన టీమ్‌తో కలిసి 'స్టోరీ బాక్స్' (లైబ్రరీ సొల్యూషన్స్) ను రూపొందించారామె. కథలు, గేయాలు, ఆసక్తికర విశేషాలు, పూజిల్స్.. ఇలా సమాచారమంతా చిన్న బాక్స్‌లో పొందుపరిచి.. మనకు కావాల్సింది ఎంచుకోగానే క్షణాల్లో ప్రింట్ వచ్చేలా చిన్నారుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నారు. పిల్లల్లో పఠనాసక్తిని, అదే సమయంలో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించే లక్ష్యంతోనే దీన్ని రూపొందించామంటోన్న అపర్ణ. తన 'స్టోరీ బాక్స్' ప్రయాణాన్ని తెలుసుకుందాం..

నేను పుట్టి పెరిగిందంతా హైదరాబాద్‌లోనే! ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చేశాను. ఆపై 'ఐఐఎం-కలకత్తా'లో 'ఫైనాన్స్-ఎకనామిక్స్' విభాగాల్లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశా. చదువు పూర్తయ్యాక 'ఫిలిప్స్ ఇండియా', 'ఇక్రా'.. వంటి సంస్థల్లో సుమారు 10 ఏళ్ల పాటు పనిచేశా. ఆపై కొన్నేల్లపాటు పలు సోషల్ ఎంటర్‌ప్రైజెస్‌కు కన్సలెంట్స్‌గా విధులు నిర్వర్తించా.

**ఎన్జీవోతో మొదలుపెట్టి....** కొన్నేళ్ల తర్వాత విద్యారంగంలోకి అడుగుపెట్టిన నేను. 2016లో నా స్నేహితులతో కలిసి 'బుక్‌మార్క్ ట్రస్ట్' పేరుతో ఓ సైన్స్ సెంటర్‌ను ఏర్పాటుచేశా. పిల్లలకు సైన్స్ మోడల్స్‌ను పరిచయం చేసి.. వాటి ద్వారా ప్రయోగాత్మకంగా ఈ సబ్జెక్టును నేర్పించడమే దీని వెనకున్న ముఖ్యోద్దేశం. సైన్స్ మోడల్స్‌తో మొదలుపెట్టి విండ్స్ స్కల్ప్చర్స్ కూడా డిజైన్ చేశాం. ఏరో డైనమిక్ ఫోర్సెస్ ఉపయోగించి తయారుచేసిన ఈ విండ్స్ స్కల్ప్చర్స్‌తో పిల్లలు సరదాగా ఆడుకుంటూనే.. సైన్స్‌ని సులభంగా నేర్చుకోగలుగుతారు. మరోవైపు ఇవి ఆ ప్రదేశానికి అందాన్నీ జోడించ గలుగుతాయి. ప్రస్తుతం హైదరాబాద్ కర్నూలు, ముంబయిల్లో పలు చోట్ల ఇవి అందుబాటులో ఉన్నాయి.

**సవాళ్లకు సవాలుగా..** ఇలా ఎన్జీవో విధుల్లో నిమగ్నమై ఉన్నప్పుడే.. పుస్తక పఠనం విషయంలో పిల్లలు ఎదుర్కొంటున్న పలు సమస్యల్ని గుర్తించ గలిగా. చాలామంది పిల్లలకు స్కూళ్లలో గ్రంథాలయాలు అందు బాటులో లేవు. ఒకవేళ ఉన్నా అన్ని రకాల పుస్తకాలు అందులో దొరక్కపోవచ్చు. అందరూ వాటిని కొనలేకపోవచ్చు. కొందామనుకున్నా ఏది కొనాలో తెలియని పరిస్థితి. దీనికి తోడు చిన్నారులకు పెద్ద పెద్ద గ్రంథాల్లాంటి పుస్తకాలు చూస్తే భయం, బోరింగ్! ఇలా ఇవన్నీ వారిని పఠనంపై అసక్తి కొరవడేలా చేస్తున్నాయని నాకు అర్థమైంది. ఇలా కాకుండా.. రోజుకో చిన్న కథ చొప్పున వారితో చదివిస్తే.. కొన్నాళ్లకు పఠనం అలవాటవుతుంది. ఆపై పెద్ద పుస్తకాలు చదవడానికీ పిల్లలు వెనకడుగు వేయరనిపించింది. పైగా పఠనం వల్ల విద్య, సామాజికంగా, కెరీర్ పరంగా వివిధ అంశాల గురించి అవగాహన పెరగడమే కాదు. తమ చుట్టూ జరిగే ప్రతి విషయాన్నీ సులభంగా అర్థం చేసుకునే నేర్పు పిల్లల్లో పెరుగుతుంది. సరిగ్గా ఈ ఆలోచనలతో ఉన్నప్పుడే ఫ్రాన్స్‌లో ఉన్న 'స్టోరీ మెషీన్' గురించి ఓ ఆర్టికల్ చదివాను. ఐడియా నచ్చింది. ఈ ఆలోచనకు మరింత పదును పెట్టగా వచ్చిన అంతిమ ఫలతమే ఈ 'సోరీ బాక్స్'. 2020లో దీనికి అంకురార్పణ చేశాం.



**బటన్ నొక్కితే కథ సిద్ధం...** చూడ్డానికి చిన్న పెట్టెలా ఉండే దీన్ని సమాచార/సాహిత్య ఎటిఎంగా చెప్పుకోవచ్చు. ఇందులో కొన్ని ఆప్షన్లుంటాయి. కథ/గేయం, బుక్స్ ఇన్ పార్ట్స్, ఫ్యాక్ట్స్, పజిల్స్ అనే నాలుగు ఆప్షన్లుంటాయి. డిఫికల్టీ లెవెల్ ప్రకారం గ్రేడ్ చేసుకున్నాక ఎంచుకున్న ఆప్షన్లుంటాయి. డిఫికల్టీ ప్రకారం గ్రేడ్ చేసుకున్నాక ఎంచుకున్న ఆప్షన్‌ను బట్టి క్షణాల్లో ప్రింట్ వచ్చేస్తుంది. ఇక ఇందులోని ప్రతి ఆప్షన్‌ని పిల్లల సబ్జెక్టులకు అనుసంధానం చేస్తూ కంటెంట్‌ని రూపొందిస్తున్నాం. అంతేకాదు.. ప్రింట్ కోసం ఉపయోగించే పేపర్ దగ్గర్నుంచి ప్రింటర్ దాకా.. పర్యావరణ హితంగా ఉండేలా జాగ్రత్తపడుతున్నాం. మా 'సోర్టరీ బాక్స్'తో మీకు కావాలినుకున్నా సమాచారాన్ని/ సాహిత్యాన్ని ఏ భారతీయ భాషలోనైనా క్షణాల్లో ప్రింట్ తీసుకోవచ్చు. ఇక నెలరోజులకోసారి రిమోట్ ద్వారా ఆయా చోట్ల ఉన్న స్టోరీ బాక్సుల్ని అప్‌డేట్ చేస్తాం. ❑

# బాబుకు పనులు నేర్పాలి..

ఈ రోజుల్లో అమ్మాయిలు ఈ పని చేయాలి, అబ్బాయిల ఆ పని మాత్రమే చేయాలి అంటే కుదరదు అంటున్నారు మానసిక నిపుణులు. చిన్నప్పటి నుంచి వివక్ష లేకుండా పిల్లల్ని పెంచాలని సూచిస్తున్నారు. అబ్బాయిలకీ ఇంటి పనులు నేర్పాల్సిన అవసరం ఉందంటున్నారు.

**జీవితంలో భాగం..** ఇంటి పని జీవితంలో ఓ భాగం చదువుకున్నప్పుడు, ఉద్యోగం చేస్తున్నప్పుడు లేదా వివాహమైన తర్వాతా ప్రతి పనీ తెలిసి ఉంటేనే సునాయాసంగా జీవితంలో ముందుకు వెళ్లగలుగుతారు. ఉద్యోగం ఎంత ముఖ్యమో.. ఆహారం కూడా అంతే ముఖ్యం. అటువంటప్పుడు వంట నేర్చుకోవడంలో తప్పు లేదు. ప్రతి పనినీ తెలుసుకుని ఉంటే ఎవరిపైనా ఆధారపడాల్సిన పనిలేదు. అలా జరగాలంటే చిన్నప్పటి నుంచిమగపిల్లలకూ ఇంటి పని నేర్పితేనే భవిష్యత్తులో రాణిస్తారు.

**. అమ్మను చూసి..** ఇంట్లో అమ్మ మాత్రమే పని చేస్తూ, నాన్న ఖాళీగా కూర్చుంటే ఆ ప్రభావం పిల్లలపై పడుతుంది. అందుకే తల్లిదండ్రులు పనిని పంచుకుంటూ, పిల్లలకూ చిన్నచిన్న పనులు నేర్పాలి. పాత్రలు కడగడం, కూరగాయలు కోయడం, ఇంటిని శుభ్రం చేయడం వంటి పనులన్నీ బాల్యం నుంచే నేర్పించాలి. అలసటగా అనిపించకుండా ఆడుతూ పాడుతూ చేయగలిగే చిన్న చిన్న పనులు అప్పగిస్తే చాలు. పిల్లలు బాధ్యత తెలుసు కుంటారు. పని అంతా ఒక్కరే కాకుండా ఎందుటివారు కూడా పంచుకోవాలనే ఆలోచన వారిలో బాల్యం నుంచే మొదలవుతుంది.

**శుభ్రత..** బాల్యం నుంచి ఎవరి గదిని వారే శుభ్రం చేసుకోవడం



పిల్లలకు అలవాటు చేస్తే చాలు. పరిశుభ్రతపై అవగాహనే కాకుండా, ఎవరి పని వారు చేసుకోవడంలో ఎంత సంతోషం దాగి ఉందో తెలుసుకుంటారు. అమ్మకు సాయం చేయడం శిక్షణగా మారుతుంది. ఇతరుకలు చేయూతనందించడం, తోబుట్టువు లేదా భార్య కష్టపడుతుంటే సాయం చేయడం వంటివన్నీ చిన్నప్పుడు అమ్మ నుంచి నేర్చుకుంటేనే వీలవుతాయి. ఇదొక క్రమశిక్షణగా కాకుండా రోజూవారీ పనుల్లాగే నేర్పితేనే పిల్లలకూ కష్టమనిపించదు. ❑

# చర్మం పొట్టులా రాలకుండా..

పొడిచర్మం ఉన్న కొందరిలో చలి కాలంలో ముక్కు చుట్టూ, పెదాలకు ఇరు వైపులా, బుగ్గలు, నుదురుపై చర్మం పొరలు పొరలుగా రాలి చూడ్డానికి ఇబ్బందిగా కనిపిస్తుంది. ఈ సమస్యకు పరిష్కారం ఏంటో చూడండి..


రసాయనరహిత ఉత్పత్తులు.. ఈ కాలంలో రసాయన, అధిక గాఢత ఉండే సబ్బులు, వాష్‌ల జోలికి వెళ్లొద్దు. వీటివల్ల సమస్య అధికమవుతుంది. సల్ఫేట్ లేని, పారాబెన్ రహిత ఉత్పత్తులను ఎంచుకోవాలి. ఇవి గాఢత తక్కువగా ఉండి చర్మానికి కావాల్సిన తేమను అందిస్తాయి.

**బాదం, విటమిన్-ఇ తప్పనిసరి..** ఈ రెండింటినీ ఈ కాలంలో ఉపయోగించడం వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. వీటితో చర్మానికి మర్దనా చేయడం వల్ల కావాల్సిన తేమ లభించి ఆరోగ్యంగా, తాజాగా ఉంటుంది. **మృత కణాలు..** వారానికి ఒకటి రెండుసార్లు మైల్డ్ స్క్రబ్‌తో మృత కణాలను తొలగించాలి. మాయిశ్చరైజర్ మరవొద్దు.. మాయిశ్చరైజర్, సన్‌స్క్రీన్ వాడకం తప్పనిసరి. ఈ రెండూ చర్మాన్ని రక్షిస్తాయి. వీటన్నింటినీ పాటిస్తే చలికాలంలో చర్మం పొరలుగా రాలే సమస్య ఉత్పన్నం కాదు. ❑



# ఈ వయసులో మతిమరుపా ?

**ప్రతీది మర్చిపోవడం,** అయోమయం, దేనిమీదా దృష్టి పెట్టలేకపోవడం, దిగులుతో ఇబ్బంది పడటం.. ఈ పరిస్థితినే 'బ్రెయిన్‌ఫాగ్' అంటారు. స్త్రీలలో మెనోపాజ్ సమయంలో ఎక్కువగా ఎదురయ్యే ఈ సమస్య కెరియర్‌కీ సవాల్‌గా మారుతుందంటోంది మెల్‌బోర్న్‌లోని మెనాస్ విశ్వవిద్యాలయ అధ్యయనం. ఇందులో ఇంకా అనేక ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. నెలసరులు పూర్తిగా ఆగిపోయిన దశలో దాదాపు సగం మంది జ్ఞాపకశక్తి సమస్యలతో బాధపడుతున్నారట. చాలామందికి ఎదుటివ్యక్తి పేరు కూడా చప్పున స్ఫురణకు రా సతమతమవుతూంటారట. ఈ సమస్యలు పని వాతావరణంలో



ఉత్పాదకతని దెబ్బతీయడంతోపాటు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయేలా చేస్తాయట. అండాశయాలు విడుదల చేసే ఒక రకం హార్మోన్ విడుదల ఆగిపోయి అది మెదడుపై ప్రభావం చూపించడమే ఈ పరిస్థితికి కారణం అంటున్నారు అధ్యయనవేత్తలు. దీన్నుంచి ఉపశమనానికి.. ముందు నుంకే రోజూ ధ్యానం చేయడం, అనవసర మందుల వాడకాన్ని తగ్గించుకోవడం మార్గాలని సూచిస్తున్నారు. ❑

# నరుడే నారాయణుడు

**84 లక్షల జీవుల్లో** కేవలం మనిషికి మాత్రమే తన స్పందనను నోటి ద్వారా తెలుయపర్చ గలడు. మూగజీవాలు ఎంతో వేదనకు గురయినా అవి వాటి బాధను నోటితో వ్యక్తపరచలేవు. అలాగే సుఖాన్నయినా, సంతోషాన్నయినా అవి ఆటలో వ్యక్తీకరించలేవు. కానీ మనిషి మాత్రమే తన బాధనుకానీ, సంతోషాన్ని కానీ మాటతో తన మాటలతో ఇతరులకు చెప్పగలుగతాయి. బయటకు వ్యక్తీకరించి, ఆలోచించి తనకు యిష్టం కల్గించేదా లేదా తన బాధను మాత్రమే మిగిల్చేది అయితే ఆ విషయాన్ని తననుంచి దూరం చేసుకోగలడు. ఇంత వివేచన ఉన్న జన్మ మాత్రం సర్వప్రాణికోటలో మనుష్యజన్మాకే ఉండి. కనుక తన వివేచనతో తన ఆలోచనలతో ఉన్నతుడుగా ఎదగ దానికి ప్రయత్నం చేస్తే నరుడు నారాయణుడు కాగలుగుతాడని ఎన్నో పురాణాలు చెప్పున్నాయి. నారాయణుడు అనే భగవంతుడు ఎక్కడోలేడని, ప్రతిమనిషిలోను చైతన్యరూపం లో కన్పిస్తూ ఉంటాడని అందుకే మరోమనిషికి సహాయం చేయడమంటే మానవసేవ చేస్తేనే అది మాధవసేవగా మారుతుందని అంటారు. మానవసేవ అంటే కేవలంతోటి మనుష్యులకే కాదు తోటి ప్రాణులందరికి సేవచేయడం అనేది ముఖ్యం. ఈ సేవద్వారానే మనిషికి ఆనందం వస్తుంది. ఇది నిర్వచించలేని ఆనందం. ఇంద్రియాలవల్ల ఇచ్చే ఆనం దం కేవలం అప్తకాలమే ఉంటుంది. కానీ ఇతర ప్రాణులకు సేవ చేసినప్పుడు వచ్చే ఆనందం గురు వచ్చినప్పుడల్లా మనస్సును ఆహ్లాదపరుస్తుంది. కనుక శాశ్వతమయిన ఆనందాన్ని మనిషి కోరుకోవాలికానీ తాత్కాలిక సంతోషాలకు సమయాన్ని



వెచ్చించ కూడదు. జీవితం అన్నాక సుఖాన్ని ఆహ్వానించిన వారిమవుతాం. దుఃఖం వచ్చినపుడు కూడా కుంగి పోకుండా దేనివల్ల ఈ దుఃఖం సంప్రాప్తమైందో ఆలోచించి ఆ దుఃఖకర మయిన సంఘటనకు కారణమేమిటో కనుక్కొ ని తిరిగి ఆ సంఘటన పునరావృతం కాకుండా చూసుకుంటే దుఃఖం కల్గించే బాధను కూడా దూరం చేసుకోవచ్చు. ఇక్కడ ఆనందం లేక సంతోషం నాకు కావాలనుకో వడం కూడా పొరపాటనిపిస్తుంది. మనిషి ఒంటరి జీవి కాదు. కనుక సంతోషం కూడా నలుగురికి అందాలను కోవాలి. నలుగురూ సంతోషిస్తున్నప్పుడు మాత్రమే ఏ మనిషియినా తన యొక్క సంతోషాన్ని వెలువరించగల్గుతాడు. అందరూ దుఃఖితులై ఉన్నప్పుడు తనలో అపారమయిన ఆనందం కలిగినా దాన్ని వ్యక్తీకరిం చేందుకు పరిస్థితులు సహకరించవు. పైగా ఒకవేళ ఆ సమయంలో ఆనందాని వ్యక్త పరిచినా నలుగురు అవహేళన చేస్తారు. కనుక సంతోషమనేది మనకు మాత్రమే రావాలి అనుకోకూడదు. నల్గురూ ఆనందం కావచ్చు. ఇక్కడ కూడా నలుగు బాగుం డాలన్న సత్యాన్ని బోధిస్తుంది కాలం కనుక తోటి ప్రాణికి సేవచేసి దానిద్వార సంతోషం పొందగలిగితే దాన్ని మించిన ఆనందం, సంతోషం మరొకటి ఉండవు అని చెప్పవచ్చు. ❑



# మునగలో ఔషధ గుణాలు..

దక్షిణాదిన అన్ని వర్గాల వారికి అత్యంత ప్రియమైన మునక్కాయలు దేశీ సూపర్ ఫుడ్ అన్న విషయం మీకు తెలుసా, కేవలం రుచి కోసం మీరు వీటిని ఫేవరెట్ ఫుడ్‌గా తిన్నప్పటికీ మునగలో ఉన్న ఔషధగుణాలు, పోషకాల గురించి మీకు తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఆఖరికి రోజూ కాసిన్ని మునగ ఆకులు నూరి చిన్న ఉండలా చేసుకుని తిన్నా చాలా మీకు పలు రోగాల నుంచి ఉపశమన కచ్చితంగా లభిస్తుందని ఇటు వైద్యులు పోషకాహార నిఫునులు చెబుతున్నారు. మీరు సంప్రదాయ మెడిసిన్, ఆల్టర్నేటివ్ **మెడిసిన్ ప్రియులైతే..** ఆయుర్వేద ప్రకారం కూడా మునక్కాయలు చాలా మంచివి. మునగ ఆకుతోకూడ, పప్పు చేసుకున్నా, మునగ చెట్టు పువ్వుతో ఫ్రై లేదా కర్రీ చేసుకున్నా చాలా మంచిది. కొందరూ రోజూ మునగను తమ మెనూలో చేర్చుకునేం దుకు మునగ ఆకులు ఎండు బెట్ట, నువ్వుల పొడిలా మునగ ఆకు పొడి చేసుకుని తింటారు. మునక్కాయల కూర, సాంబారు, చారు, మిక్స్ వెజిటబుల్ సాంబార్, పికిల్.. ఇలా ఏదైనా లొట్టలేసుకుని లాగించేస్తాం. ఇక దీన్ని నాన్‌వెజ్‌లో కలిపి వండుకోవటం మరోపాపులర్‌డిష్.

**బ్లడ్ ప్యూరి ఫయర్..** ఎండకాలంలో ఎక్కువగా ఇవి లభిస్తాయి. మునగ కాయలు, ఆకులు, పూలు అన్నీ ఆరోగ్య కరమే.. మార్చ్- ఏప్రిల్‌లో వీటిని తప్ప కుండా తినాలని చెబుతారు. ఇటీవల కాలంలో ఏడాది పొడవునా డ్రమ్ స్టిక్ మార్కెట్లో లభిస్తు న్నాయి. ఐరన్ పుష్కలం గా ఉన్న మునగాకు, కాయలు అనీమిక్ వారికి చాలా మంది చేస్తుంది. ఇందులోని విటమిన్స్, మినరల్స్ బ్లడ్ గ్లూకోజ్‌ను నియంత్రిం చేలా పనిచేస్తుంది కనుక డయాబెటిక్స్ ఉన్న వారికి ఇవి చాలా మంచిది. మంచి బ్లడ్‌ప్యూరిఫ యర్‌గా పనిచేసే మునగ యాక్నేవంటి చర్మ సమస్యలకు చెక్ పెడుతుంది. రక్తాన్ని శుద్ధి చేస్తుంది కనుక పింపుల్స్ మీ జోలికి రావు.

**చికెన్ పాక్స్‌కు విరుగుడు ..** విటమిన్ బి, విటమిన్ ఎ, ఫోలిక్ యాసిడ్ ఇతర పోషకాలు పుష్కలంగా ఉన్నాయి కనుక ఇవి తింటే మీ చర్మం కాంతివంతంగా ఉన్నాయి కనుక ఇవి తింటే మీ చర్మం కాంతివంతంగా, చక్కని పట్టులాంటి కురులు మీకు సొంతమవుతాయి. మునగలో ఉన్న ఔషధ గుణాలు చికెన్ పాక్స్‌కు విరుగుడుగా సమర్థవంతంగా పని చేస్తాయి. చికెన్ పాక్స్‌ను తట్టుకునే రోగనిరోధక శక్తి కూడా మీకు మునగతో వస్తుంది. ఈ సూపర్ పవర్ఫుల్ వెజిటబుల్‌ను రెగ్యులర్‌గా తింటే బ్లడ్ ప్రెజర్ లెవెల్‌ను నియంత్రించి, గుండె జబ్బులకు మిమ్మల్ని దూరంగా ఉంచుతుంది. ఎముకలు దృఢంగా ఉంచేలా డ్రమ్ స్టిక్ పనిచేస్తాయి.

**ఆస్తమాకు చెక్....** ఎందుకంటే ఇందులో క్యాల్షియం, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. సంతానోత్పత్తికి కూడా మునక్కాయ, మునగ ఆకులు చక్కగా పనిచేస్తాయి. మునగ ఆకుల కూరను ఉత్తరాది రాష్ట్రాల్లో వండుకోవటానికి ప్రత్యేక కారణం ఉంది. ఇది ఆస్తమాకు చక్కగా పనిచేస్తుంది. ❑



# నాలుగవ రోజు పోటీలోనూ పట్టు వీడని క్రీడాకారులు

**తిరుపతి (క్రీడ), మే 4, ప్రభాతవార్త:** నాలుగవ రోజు పోటీలోనూ పట్టువీడకుండా క్రీడాకారులు విజయం సాధించారు. ఖోఖో పురుషుల విభాగంలో గంటూరు పై విశాఖ పట్నం విజయం సాధించింది. కృష్ణ పై విజయనగరం విజయం



సాధించింది. అనంతపురం పై ప్రకాశం విజయం సాధించింది. చిత్తూరు పై ఈస్ట్ గోదావరి విజయం సాధించింది. రన్నింగ్ రేస్ మహిళల విభాగంలో విశాఖపట్నం 25 పాయింట్లుతో మొదటి స్థానం సాధించింది. అనంతపురం 13 పాయింట్లుతో మొదటి స్థానం సాధించింది. కర్నూల్ 12 పాయింట్లుతో మూడో స్థానం సాధించింది. రన్నింగ్ రేస్ పురుషుల విభాగంలో విజయనగరం 21 పాయింట్ల కైవసం చేసుకుని మొదటి స్థానంలో నిలిచింది. విశాఖపట్నం 14 పాయింట్ల కైవసం చేసుకుని రెండో స్థానంలో నిలిచింది. వెస్ట్ గోదావరి 12 పాయింట్లు కైవసం చేసుకుని మూడో స్థానంలో నిలిచింది. వెయిట్ లిఫ్టింగ్ మహిళా విభాగంలో వెస్ట్ గోదావరి 14 పాయింట్లు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. శ్రీకాకుళం 14 పాయింట్లు రెండవ స్థానంలో నిలిచింది. గుంటూరు 11 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచింది. వెయిట్ లిఫ్టింగ్ పురుషుల విభాగంలో వెస్ట్ గోదావరి 14 పాయింట్లు మొదటి స్థానంలో నిలిచింది. కర్నూల్ 19 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఈస్ట్ గోదావరి 15 మూడో స్థానంలో నిలిచింది. పురుషుల టీం చాంపియన్‌షిప్ బ్యాట్మెంటన్ పురుషుల విభాగం వెస్ట్ గోదావరి మొదటి స్థానం సాధించింది. కడప రెండవ స్థానం సాధించింది. కృష్ణ మూడవ స్థానాన్ని సాధించింది. మహిళల టీం చాంపియన్‌షిప్ బ్యాట్మెంటన్ మహిళల విభాగంలో గెలిచిన జిల్లాలు వెస్ట్ గోదావరి మొదటి స్థానం, కృష్ణ రెండవ స్థానం, కడప మూడవ స్థానాన్ని సాధించిందని సెట్విన్ సిఈవో డా. వి. మురళీకృష్ణ పర్యవేక్షణలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై. ప్రవీణ్, కర్నూల్ జాయింట్ సెక్రెటరీ ఆర్. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్‌పై సెల్‌ఫోన్ మాట్లాడుతూ రైలు ఢీకొనటంతో కార్మికుడు మృతి

**జగ్గయ్యపేట, మే 4, ప్రభాతవార్త :** నిర్లక్ష్యంగా రైల్వే ట్రాక్‌పై సెల్‌ఫోన్ మాట్లాడుతున్న వ్యవసాయ కార్మికుడు మురుగన్ (35)ను రైలు ఢీకొనటంతో మృతి చెందాడు. ఎన్‌టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణశివారులోని కె అగ్రహారం పోవు మార్గంలో రైల్వే బ్రిడ్జి ప్రాంతంలోని పద్మావతినగర్‌లో గురువారం సాయంత్రం ఈప్రమాదం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తమిళనాడు రాష్ట్రానికి చెందిన నలుగురు వరికోత మిషన్ కార్మికులు రైల్వే ట్రాక్ ఎక్కి ఫోన్‌లో మాట్లాడుతున్నారు. వీరి ఫోన్ సంభాషణల్లో మునిగిపోయి గూడ్స్ రైలు వస్తున్న విషయాన్ని గమనించకపోవటంతో ప్రమాదం జరిగింది. నలుగురిలో ముగ్గురు పక్కకు తప్పుకోగా మురుగన్‌ను రైలు ఢీ కొట్టింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. జగ్గయ్యపేట పట్టణ ఎస్ఐ సంఘటన ప్రాంతానికి వెళ్ళి పరిశీలించి రైల్వే పోలీసులకు సమాచారం అందజేశారు.

## రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్‌గా పల్లె రవికుమార్‌గౌడ్



**హైదరాబాద్, మే 4 ప్రభాతవార్త:** రాష్ట్ర గీతా కార్మిక సహకార ఆర్థిక సంస్థ కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా సీనియర్ జర్నలిస్టు పల్లె రవికుమార్ గౌడ్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పదవిలో పల్లె రవికుమార్ రెండేండ్ల పాటు కొనసాగనున్నారు. నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం, బొడంగిపర్తి గ్రామానికి చెందిన పల్లె రవికుమార్ జర్నలిస్టుగా వివిధ దినపత్రికలలో సుదీర్ఘకాలం పనిచేశారు. ఆయన భార్య పల్లె కల్యాణి ప్రస్తుతం చండూరు ఎంపిపిగా కొనసాగుతున్నారు. కమ్యూనిస్టు కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన పల్లె రవికుమార్‌గౌడ్ విద్యార్థి దశలోనే మునుగోడు సెగ్మెంట్లో ఫ్లోరైడ్ సమస్య, నిరుద్యోగం, ఉద్యోగాల కల్పనతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఏర్పాటులో కీలకంగా ఉన్న రవికుమార్‌గౌడ్ జర్నలిస్టులను, వివిధ పార్టీల నేతలను ఏకం చేసి పోరుబాట పట్టించారు. ఈ సందర్భంగా పల్లె రవి కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన పాత్రను గుర్తించి తనకు కార్పొరేషన్ పదవిని ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా నృసింహాజయంతి అభిషేకాలు



**తిరుమల,మే 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం వైభవంగా నృసింహాస్వామి జయంతి వేడుకలు జరిగాయి. ప్రతి ఏటా వైశాఖమాసంలో నిర్వహిస్తారు. తిరుమలఆలయం మొదటిప్రాకారంలో గర్భాలయానికి ఈశాన్యంవైపు మండపంలో పడమరగా యోగ నరసింహాస్వామి ఉప ఆలయం ఉంది. యోగముద్రలో ఉన్న ఈ విగ్రహాన్ని శాస్త్రప్రకారం రూపొందించారు. స్వామివారికి నాలుగుచేతులుంటాయి. పైచేతుల్లో శంఖుచక్రాలు, క్రింది చేతులతో ధ్యాననిష్టను సూచిస్తాయి. ఇక్కడ స్వామివారు సగంభాగం మానవరూపంలో, మరో సగభాగం శ్రీవారి అవతారమైన సింహం రూపంలో ఉంటారు. ఉదయం విశేష అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం వసంతమండపంలో నరసింహాస్వామి స్వామి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి ,అర్చకులు పాల్గొన్నారు.

## వర్షపునీటితో నిండిన వెలిగొండ ప్రాజెక్టు సొరంగాలు

- కొట్టుకుపోయిన లోకో రైలు పట్టాలు
- నీళ్ల తోడేందుకు అధికారులు చర్యలు

పెద్దదోర్నాల, మే4, ప్రభాతవార్త: గత రెండు రోజులుగా అటవీ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో పెద్దదోర్నాల మండలం కొత్తూరు వద్ద శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట కాలువలు వర్షపు నీటితో నిండిపోయాయి. దీంతో రెండవో



టన్నల్ (రెండో సొరంగం) సుమారు 18 అడుగులు మేర వర్షం నీరు చేరి నీటితో మునిగిపోగా మొదటి సొరంగం పాక్షికంగా నిండింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు అడవిలో నుంచి వర్షపు నీరు వెలిగొండ కాలువల్లో చేరింది. నీటి ఉధృతికి సొరంగంలోనికి లోకో రైల్ పట్టాలు కొట్టుకుపోయాయి. యంత్రాలు పూర్తిగా తడిచిపోయాయి. పనిముట్లు వస్తువులు నీటిలో మునిగిపోయాయి. కార్మికుల వస్తువులు కూడా నీటిలో మునిగిపోయాయి. దీంతో అధికారులు అప్రమత్తమై సొరంగాలలో చేరిన నీటిని యంత్రాలతో బయటికి తోడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏదిఏమైనప్పటికి భారీ వర్షాలు కురిసి శ్రీశైలం ప్రాజెక్ట డ్యాంకు వరద నీరు చేరిందంటే వెలిగొండ ప్రాజెక్ట హెడ్ రెగ్యులేటర్ వైపుకు వరద నీరు మల్లుతుంది. అయితే అక్కడ ఏమైనా లీకేజీలు ఉంటే శ్రీశైలం డ్యాంకు వరద నీరు చేకముందే హెడ్ రెగ్యులేటర్ వద్ద ఏమైనా లీకులు ఉంటే ముందస్తుగా భద్రతా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు అధికారులు కోరుతున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకునే చందంగా లేకుండా పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తు ఎరిగి భద్రతా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు.

## తెలుగు రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై బిఆర్ఎస్ పోరుబాట

- రానున్న ఎన్నికల్లో ఎపిలోని అన్నీ స్థానాల్లో బిఆర్ఎస్ పోటీ
- ఢిల్లీలో ఎపి బిఆర్ఎస్ చీఫ్ డాక్టర్ తోట చంద్రశేఖర్

**గుంటూరు కలెక్టరేట్, మే 4, ప్రభాతవార్త :** మతతత్వ బిజేపిని దేశంలో అడ్డుకునే సత్తా భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు కె.చంద్రశేఖర్‌రావుకు మాత్రమే ఉందని ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం ఢిల్లీలో జరిగిన బిఆర్ఎస్ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ తోట తెలంగాణా సిఎం కేసిఆర్‌కు దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ ఢిల్లీలో తెలుగువారికి సగర్వ వేదికగా బిఆర్ఎస్ భవన్ నిలుస్తుందని ఆకాంక్షించారు. ఓవైపు కేసిఆర్ అభివృద్ధి విధానాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుండగా మరోవైపు బిజేపి నాయకత్వం మతాల మధ్య చిచ్చు రాజేసి ప్రజల మధ్య వైషమ్యాలు ఉసిగొల్పుతుందని ఎద్దేవ చేశారు. దక్షిణాది రాష్ట్రాల్లోనే కేసిఆర్ నాయకత్వానికి ప్రజల నుండి అపూర్వ ఆదరణ లభిస్తుందని కొనియాడారు. దేశ రాజధానిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలకోసం బిఆర్ఎస్ భవన్‌ను అతి తక్కువ కాలంలోనే నిర్మించి కేసిఆర్ రికార్డు సృష్టించారన్నారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో బిఆర్ఎస్‌కు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందనడానికి బిఆర్ఎస్ లోకి వేలాదిమంది చేరికలే నిదర్శనంగా నిలుస్తాయని స్పష్టంచేశారు. రాబోయే ఎన్నికల్లో ఏపిలో 25లోక్‌సభ, 175అసెంబ్లీ స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు పోటీచేస్తారని ప్రకటించారు. విభజన హామీలు రాబట్టుకునే సత్తా ఒక్క బిఆర్ఎస్‌కి మాత్రమే ఉందని అభిప్రాయపడ్డారు. రానున్న కాలంలో జాతీయ రాజకీయాల్లో తెలుగు వారికి సముచిత స్థానం దక్కుతుందని ఆకాంక్షించారు. బిఆర్ఎస్ భవన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి కేటి రామారావుతో పాటు పలువురు తెలంగాణా మంత్రులతో డాక్టర్ తోట చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

# దక్షిణామూర్తికి విశేషపూజలు
# భక్తి శ్రద్ధలతో మొకరిల్లిన భక్తులు

**శ్రీకాళహస్తి,మే 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో



**శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న గురుదక్షిణామూర్తికి హారతులిస్తున్న దృశ్యం**

గురువు దక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తుల సందడి సంబరాలు చోటు చేసుకున్నాయి. స్వామికి రక రకాల ద్రవ్యాలను సమర్పించారు. ప్రధానార్చకులు కరుణాకర్ గురుకల్ సారధ్యంలోపూజలు నిర్వహించగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సేవల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. వచ్చిన భక్తులకు సపరిచర్యలు అందించారు. చదువుల రేడుకు చందనాలంకారం: చదువుల గురువు గురు దక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్య పూజలు,అభిషేకాలకు అలరారు తున్నారు. ఈ నేపధ్యంలో గురువారం ~ంచారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు. క్షేత్రపాలకునికి షోడషా భిషేకాలు: శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణా మూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గి స్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచిపోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్ఓ నాగభూషణం నాయక్, శ్రీనివాసరాజు స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు, అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# దుర్గ గుడి సూపరింటెండెంట్ లాకర్ నుండి 177.9 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్న ఎసిబి అధికారులు

- 1585 గ్రాముల వెండి వస్తువులను కూడ స్వాధీనం చేసుకున్న వైనం
- రాజమండ్రి ఎసిబి స్పెషల్ జడ్జి కోర్టులో హాజరుపరుస్తామన్న అధికారులు

**విజయవాడ క్రైం,మే 4,ప్రభాతవార్త:** విజయవాడ,దుర్గ గుడిలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న వాసా నగేష్‌పై ఆదాయానికి మించి ఆస్థులు కూడబెట్టాడంటూ ఎసిబి అధికారులు కేసు నమోదు చేసి దాడులు చేసిన వైనం పాఠకులకు తెలిసిందే. ఈ దాడుల్లో కుమ్మరిపాలెం లోని లోటస్ లెజెండ్ అపార్ట్‌మెంట్,ఫ్లాట్ నెంబర్ ఎఫ్-34 లోని నివాసం,తూరు ,పశ్చిమ గోదావరి జిల్లాల లోని భీమడోలు,ద్వారకా తిరుమల,నిడదవోలు మరి కొన్ని చోట్ల ఎసిబి అధికారులు తనిఖీలను నిర్వహించారు. ఆయన ఇంటిలో 1,17.91 లక్షల నగదు,209.10 గ్రాముల బంగారం,ద్వారకా తిరుమలలో జీ4 ఇల్లు,తాడేపల్లి గూడెంలో ఇల్లు,జంగారెడ్డి గూడెంలో ఇల్లు,నిడదవోలులో ఇంటి ప్లాట్,ఇల్లు,సుజుకి వ్యాగన్-ఆర్ కారు,రెండు యాక్టివా స్కూటర్లను గుర్తించారు. గురువారం అతని భార్య,కుమారుడు,మధ్యవర్తుల సమక్షంలో అతని పేరున ఉన్న యూనియన్ బ్యాంకు లాకర్‌ను తెరిచారు. అందులో 177.9 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు 1585 గ్రాముల వెండి వస్తువులను కూడ ఎసిబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రాజమండ్రి స్పెషల్ జడ్జి కోర్టులో నగేష్‌ను హాజరుపర్చనున్నట్లు అధికారులు తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ అరెస్ట్. పటమట సబ్ రిజిస్ట్రార్ అజ్జా రాఘవరావుపై నమోదైన ఆదాయానికి మించి ఆస్థుల కేసులో అతనితో పాటు డాక్యుమెంట్ రైటర్లు,సాధారణ ప్రజల నుండి వసూలు చేసి ఎస్ఆర్ఓకు అందచేసిన ప్రైవేటు వ్యక్తులైన మట్లి సుబ్బారెడ్డి,వెంపటాపు దుర్గాప్రసాద్,తమ్మిరెడ్డి శివ కిరణ్‌లను అరెస్ట్ చేసిన అధికారులు గురువారం విజయవాడ ఎసిబి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి వారికి 14 రోజుల పాటు రిమాండును విధించారు.



అర్జ రాఘవరావుకు భార్య పేరుతో రావరప్పాడు వద్ద జి ప్లస్ డూప్లెక్స్ ఇల్లు,కుమారుని పేరుతో పులిగడ్డ అవనిగడ్డ వద్ద ఖాళీ స్థలం,కుమారుని పేరుతో అన్నపూర్ణ టవర్స్‌లో ప్లాట్,గుండాల వద్ద కుమారుని పేరుతో రెండు ప్లాట్లు,ఎస్‌బిఐ కాలనీ విజయవాడలో ఒక ప్లాట్ కుమారుని పేరుతో,అవనిగడ్డ వద్ద మరొక ప్లాట్,వోక్స్ వాగన్ పోలో కార్,స్కోడా కార్,రెండు థార్ జీపులు,రెండు ద్విచక్ర వాహనాలు,1580 గ్రాముల బంగారు ఆభరణాలు,రూ.12లక్షల71వేల950 నగదు,18 లక్షల విలువ చేసే గృహోపకరణాలు,7 లక్షల విలువ గలిగిన ప్రామిసరీ నోట్లు,ఇతర పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు రిమాండ్ రిపోర్టులో పొందుపర్చారు.

## ఎస్వీఅన్నప్రసాదానికి రూ.10లక్షలు విరాళం

**తిరుమల,మే 4 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నప్రసాద ట్రస్ట్‌కు తిరుమలలోని ఆస్థానమండపంకు



చెందిన దుకాణాదారులు 10లక్షలు రూపాయలు విరాళాల చెక్కును అందజేశారు .2014 వ సంవత్సరం వరకు మెట్లోత్సవం సందర్భంగా మొదటిఘాట్‌లో 7వమైలు ఆంజనేయస్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నదానం నిర్వహిస్తూ వచ్చారు. 2014 నుంచి అన్నదానకార్యక్రమాన్ని టిటిడి నిలిపివేసింది. ఆ మొత్తాన్ని గురువారం అన్నప్రసాదానికి 10లక్షలు రూపాయలు విరాళంగా దుకాణాదారులు రఘు,మునికృష్ణా తదితరులు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు.

నాలుగేళ్ల చిన్నారిపై 'హత్యాచారం' కేసులో

## దోషికి క్షమాభిక్ష నిరాకరించిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, మే 4:** మహారాష్ట్రలో నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడి హత్యగావించిన కేసులో దోషికి క్షమాభిక్ష పెట్టేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిరాకరించారు. 2008 నాటి ఈ కేసులో దోషి వసంతసంపత్ దుపారే దాఖలు చేసిన క్షమాభిక్ష పిటిషన్‌ను ఆమె తిరస్కరించారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయం గురు వారం వెల్లడించింది. ఈ యేడాది మార్చి 28న దుపారే క్షమాభిక్ష పిటిషన్‌ను కేంద్ర హోంశాఖ.. రాష్ట్రపతి కార్యాలయానికి సిఫా రసు చేసింది. ఈ పిటిషన్‌ను ఏప్రిల్ 10న రాష్ట్రపతి ముర్ము తిరస్కరించారని రాష్ట్రపతి సెక్రటేరియట్ తెలిపింది.



**కేసు వివరాలు..**

2008లో మహారాష్ట్రలో ఓ నాలుగేళ్ల బాలికపై వసంతసంపత్ దుపారే(అప్పటికి అతని వయసు 46 యేళ్లు) అత్యాచారం జరిపి, అనంతరం హత్యగావించాడు. చిన్నారి పొరుగింట్లో ఉండే దుపారే..తినుబండారాల ఆశ చూపి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం ఆ బాలికను బండరాళ్లతో మోది హత్య చేశాడు. చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దుపారేను అరెస్ట్ చేశారు. దీనిపై విచారణ జరిపిన ట్రయల్ కోర్టు దుపారేను దోషిగా తేల్చి మరణశిక్ష విధించింది. ఆ శిక్షను బాంబే హైకోర్టు సమర్థించింది. ఈ తీర్పుపై దుపారే 2014లో సుప్రీంకోర్టుకు వెళ్లాడు. అక్కడ కూడా ఊరట లభించలేదు. మరణశిక్షను సుప్రీంకోర్టు సమర్థించింది. దాంతో, ఆ తీర్పును పున:సమీక్షించాలని కోరుతూ 2016లో మరో పిటిషన్ వేశాడు. ఆ రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు 2017లో కొట్టివేసింది. అతడు చేసింది అత్యంత హేయమైన నేరమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. దాంతో, అతడు రాష్ట్రపతిని క్షమాభిక్ష కోరగా తిరస్కరించారు.

# ప్రజాసంఘాలు, పార్టీల ఆందోళనతో ఉద్రిక్తత




ప్రసంగిస్తున్న టిజెఎస్‌చీఫ్ ప్రొఫెసర్ కోదండరామ్

## ప్రొఫెసర్ కోదండరామ్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీ సహా పలువురి అరెస్టు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 4, ప్రభాతవార్త:** రైతుల పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాల నేతలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం ఇవ్వడానికి బయలుదేరిన రైతు సంఘాల నేతల ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో రైతు స్వరాజ్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు, పంటనష్టాలు, పంటల బీమా అవసరం అనే అంశంపై వివిధ రాజకీయ పార్టీలతో పాటు రైతు సంఘాల ప్రతినిధులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయా లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఉద్దేశంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలవాలని నిర్ణయించింది. ఆ నిర్ణయం మేరకు తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్, సోషల్ డెమోక్రటిక్ ఫోరం కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళీ, రైతు స్వరాజ్యవేదిక నేతలు రవి కన్నెగంటి, విస్సా కిరణ్, టివివి అధ్యక్షుడు అంబటి నాగయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నేత డి.సుధాకర్ ఎస్‌డిఎఫ్ నాయకలు సంఘం రెడ్డి, పృథ్విరాజ్, వెంకటయాదవ్ తదితరులు బయలు దేరడానికి ఉపక్రమించారు. మంత్రులను కలవడానికి అనుమతులు లేవని పోలీసులు వీరందరిని అరెస్టుచేసి వివిధ పోలీసుస్టేషన్‌లకు తరలించారు.

అధికారులు, మంత్రులు అందుబాటులో ఉండడం లేదని, సమస్యలను విన్నవించుకోవడానికి పరిస్థితులు అనుకూలంగా లేవని, కోర్టు తిర్పులిస్తే అమలు చేయని పరిస్థితి రాష్ట్రంలో ఉందని అన్నారు. ఇందులో భాగంగానే రైతుస్వరాజ్య వేదిక రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి సంబంధిత శాఖ మంత్రులను, అధికారులను కలవాలని నిర్ణయించిందని, అక్కడికి వెళ్లడానికి ఎటువంటి అనుమతులు లేవనే కారణంతో తమను అక్కడికి వెళ్లనివ్వకుండా అడ్డున్నారని మండిపడ్డారు. అన్నిరాజకీయ పార్టీలతో కూడిన ప్రతినిధి బృందాన్ని కలవడానికి అనువతి ఇవ్వాలని, రైతుల బాధలు తెలుసుకోవాలని, తక్షణ చర్యలు అమలు చేయాలని, తక్షణంగా నిధుల విడుదలకు సంబంధించి జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇవ్వాల్సిన పరిహారాన్ని ఇవ్వకుండా గత కొన్ని నెలల నుంచి వాయిదా వేసుకుంటూ వస్తున్న పరిహారాన్ని వెంటనే చెల్లించాలని, వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి పంటల భీమా పథకాన్ని అమలు చేయాలని, దీనికి సంబంధించి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్‌చేశారు.

తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీ, మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి మాట్లాడుతూ ఏ రైతుకు కూడా రుణ సౌకర్యం దొరకడం లేదని, వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి రుణాలు తీసుకుంటూ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో కొనుగోలు కేంద్రాలు లేవు, కల్లాలు లేవని, ప్రభుత్వానికి ఎన్ని వినతిపత్రాలు సమర్పించినా కూడా ప్రయోజనం లేకుండాపోయిందని అన్నారు. సిఎం కెసిఆర్ 2.2లక్షల ఎకరాల్లో ఎకరానికి రూ.10వేలు విపత్తు సహాయం ఇస్తామని కౌలు రైతులు సాగుచేస్తున్న చోట వారి అకౌంట్లలో వేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. అయితే నష్టపోయిన రైతుల జాబితా తయారు చేయడంలో వేలాది మంది బాధిత రైతుల పేర్లు నమోదు కాలేదన్నారు.

## అందుబాటులో నీట్-2023 అడ్మిట్‌కార్డులు

### రాష్ట్రం నుంచి 70వేల మంది వరకు దరఖాస్తు 24 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ

**హైదరాబాద్, మే 4, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) యూజీ -2023కు సంబంధించిన అడ్మిట్ కార్డ్స్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) అందుబాటులో ఉంచింది. దేశవ్యాప్తంగా సుమారు 15 లక్షల మంది వరకు నీట్(యూజీ)-2023కి దరఖాస్తు చేసుకు న్నారు. ఈ నెల 7న దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష జరగనుంది. పరీక్షను మధ్యా హ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఎన్‌టీఏ పూర్తి చేసింది. దేశవ్యాప్తంగా 499 నగరాలు, పట్టణాల్లో నీట్ పరీక్షను నిర్వహిస్తున్నారు. తెలుగుతోపాటు మొత్తం 13 ప్రాంతీయ భాషల్లో నీట్‌ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఎంబీబీఎస్, బీడీఎస్‌తోపాటు వైద్య రంగానికి అనుబంధంగా ఉన్న మొత్తం 10 కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నీట్(యూజీ) పరీక్షను జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలోనూ హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్‌లో మొత్తం 24 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఈ ఏడాది 17 ప్రభుత్వ, 24 ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో అడ్మిషన్లకు అవకాశం ఉంది. నీట్ పరీక్ష ముగిసి ఫలితాలు వెలువడే సమయానికి మరికొన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుమతి వచ్చే అవకాశం ఉంటుందని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. గత ఏడాది రాష్ట్రంలో 61,207 మంది నీట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 59,296 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 35,148 మంది అర్హత సాధించారు.




## ప్లే ఆఫ్స్‌రేసుల్లోకి ఐపిఎల్ టీమ్స్ పరుగులు!

**ముంబయి:** ఐపిఎల్ 2023సీజన్ సెకండాఫ్ రసవత్తరంగా సాగుతున్నది. స్టేడియంలలో పరుగులు ర్యాలీ తీస్తున్నారు. భారీ లక్ష్యాలు కూడా తల్లకిందులవుతున్నాయి. 200కుపైగాచేసిన టార్గెట్‌కూడా గెలుపుపై గ్యారంటీ ఇవ్వడంలేదు. 200కుపైగా పరుగులుచేసిన జట్లుకూడా పరాజయాన్ని చవిచూస్తున్నాయంటే ఈసీజన్‌లోపోటీ తీవ్రంగా ఉందని చెప్పవచ్చు. ఈసీజన్ మ్యాచ్‌లన్నీ బౌలర్లకు నైట్‌మేర్‌గానే మారుతున్నాయి. బ్యాటర్లు తెగించి ఆడుతున్నారు. కౌంటర్ అటాక్‌కు దిగుతున్నారు. ఫియర్‌లెస్ క్రికెట్ ఆడటానికి ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఇక ప్లే ఆఫ్స్ సమీపిస్తున్న కొద్దీ మ ఆ్యచ్‌లు మరింత రంజుగా మారుతున్నాయి. జట్లమధ్య తీవ్రపోటీ నెలకొంటున్నది. గెలిచి తీరాలన్న కసి కనిపిస్తోంది. ప్లే ఆఫ్స్ రేసులో ఉండాలన్న పట్టుదల పెరిగింది. ఇపుడు ముంబయి ఇండియన్స్ టాప్ పొజిషన్‌కు దూసుకుపోతోంది. ప్రస్తుతం ఆరోస్థానంలో నిలిచింది. అలాగే చెన్నై సూపర్‌కింగ్స్, ముంబయి ఇండియన్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ ఈసీజన్‌లో ప్లే ఆఫ్స్ చేరతాయని అంచనాలు వేస్తున్నారు. లక్నో, రాజస్థాన్, పంజాబ్‌కింగ్స్ ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు ఉన్నప్పటికీ ఇతర జట్లు పాయింట్ల పట్టికలో పటిష్టంగా ఉండటంతోపాటు బ్యాటింగ్ బౌలింగ్ ఫీల్డింగ్‌ల్లో సమర్థంగా ఉన్నాయి. అందువల్ల ఇప్పటికే చెప్పలేమని ఫ్యాన్స్ అంచనా. 12 పాయింట్లతో గుజరాత్ టైటాన్స్ సిఎస్కే 11 పాయింట్లతోను, ఆ తర్వాత రాయల్‌ఛాలెంజర్స్ బెంఘలూరు, ముంబయి ఇండియన్స్ పదేసి చొప్పున ఐదు, ఆరుస్థానాల్లో ఉన్నాయి. ఈ జట్లన్నీ ఐదుకుపైగా మ్యాచ్‌లు ఆడాల్సి ఉన్న నేపథ్యంలో ప్లే ఆఫ్స్ ఇపుడు ఆసక్తికరంగా మారింది.

## పదేపదే రిటైర్మెంట్‌పై ఎందుకు ప్రశ్నలు?



**ముంబయి:** రిటైర్మెంట్‌పై చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్ర సింగ్‌ధోనీని పదేపదే ప్రశ్నించడంతో భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ తప్పుపట్టాడు. ప్రతిసారి ఇదే ప్రశ్నతో ధోనీని ఇబ్బందిపెట్టడం సరికాదన్నాడు. రిటైర్మెంట్‌పై వచ్చే ప్రశ్నలకు ధోనీ సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని వీరూ వ్యాఖ్యలుచేసాడు. ధోనీకి అన్నీ తెలుసునని సరైన సమయంలో అభిమానులందరికీ తెలిసేలా ప్రకటిస్తాడని అన్నాడు. బుధవారం లక్నోసూపర్‌జెయింట్స్, చెన్నై జట్లు తలపడ్డాయి. టాస్ సందర్భంగా వ్యాఖ్యాత డానీ మోరిసన్ రిటైర్మెంట్‌పై ధోనీని అడిగాడు. ఇదే చివరి సీజన్‌కదా అని ప్రశ్నించాడు. నాకు చివరిసీజన్ అని మీరు డిసైడ్ చేసుకున్నారు నేనుకాదు అంటూ దోనీ తెలివిగా సమాధానం ఇచ్చాడు. దీనితో వెంటనే తేరుకున్న డేనీ మోరిసన్ వచ్చే ఏడాదికూడా నువ్వు ఆడతావని తెలుసంటూ బదులిచ్చాడు.ధోనీని ప్రశ్నించడంపైవీరేంద్ర సెహ్వాగ్ అసహనం వ్యక్తంచేసాడు. తరచుగా ఇదే ప్రశ్నను అడగాల్సిన అవసరం ఏముందని అన్నాడు. రిటైర్మెంట్ అనేద ఇదోనీ ఇష్టం అని ధోనీ ఏదైనా చెప్పాలనుకుంటే ఫ్యాన్స్ అందరికీ చెపుతాడని, ధోనీనుండి నాకు ఇదే చివరిసీజన్ అని చెప్పించాలని ఆకామెంటేటర్ భావించి ఉండవచ్చునిఅన్నాడు.

## ఆసియా పవర్‌లిఫ్టింగ్‌లో సాదియా రికార్డు

**తిరువనంతపురం:** కేరళలో జరుగుతున్న ఆసియా పవర్ లిఫ్టింగ్‌పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎస్ సాధియా ఆల్మస్ సత్తా చాటింది. మంగళగిరికి చెందిన సాదియా 57 కిలోల జూనియర్ విభాగంలో మూడు గోల్డ్‌మెడల్స్‌తోపాటు ఒక కాంస్యపతకం సాధించి రికార్డు క్రియేట్‌చేసింద.ఇ సాధియా కోచ్ తండ్రి ఎస్‌కె సంధాని తెలిపాడు. కాగాపోటీల్లో అల్మస్ స్క్వాట్‌లో 57 కిలోల విభాగంలో 190 కిలోల బరువు ఎత్తి ప్రపంచ రికార్డు సృష్టించింది. సాధియా ఆల్మస్‌ను రాష్ట్ర పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ పవర్‌లిఫ్టింగ్ సెక్రటరీ సూర్యనారాయణ తదితరులు అభినందించారు.

# అర్షదీప్‌పై తిలక్‌వర్మ రివెంజ్!

**మొహాలి:** పంజాబ్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ బ్యాటర్ తెలుగు కుర్రాడు తిలక్‌వర్మ చెలరేగిపోయాడు. 215 లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఆరంభంలోనే కెప్టెన్ రోహిత్‌శర్మ వికెట్‌పడిపోయింది కామెరాన్ గ్రీన్‌సైతం 23 త్వరగానే పెవిలియన్‌చేరాడు. ఇషాన్‌కిషణ్ 75, సూర్యకుమార్ 66 పరుగులతో పంజాబ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు.అయితే 17వ ఓవర్ తొలి బంతికి ఇషాన్‌కిషన్‌ను అర్షదీప్‌సింగ్ ఔట్‌చేసాడు. అప్పటికి ముంబై స్కోరు 178 పరుగులు. రోహిత్‌సేన గెలిచేందుకు 23 బంతుల్లో 37 పరుగులు అవసరం ఈదశలో క్రీజులోకి వచ్చిన తిలక్‌వర్మ తొలిరెండు బంతులకు ఏమీచేయలేదు. తర్వాత మూడు బంతులను సిక్సర్లు, బౌండరీగా మలిచాడు. దీనితో ఆఓవర్‌లో 16 పరుగులు వచ్చాయి. శామ్‌కరన్‌వేసిన 18వ ఓవర్‌లో 9 పరుగులొచ్చాయి. అర్షదీప్‌సింగ్ వేసిన 19 ఓవర్ ఐదో బంతికి భారీ సిక్స్ బాది ముంబయికి విజయం అందించాడు. ఇషాన్‌కిషన్, తిలక్‌వర్మ దెబ్బకు అర్షదీప్‌సింగ్ 3.5 ఓవర్లలో 66 పరుగులు ఇచ్చుకున్నాడు.ఐపిఎల్‌లో ఆతడికి ఇదే మోస్ట్ ఎక్స్‌పెన్సివ్ స్పెల్ కావడం గమనార్హం. అలాగే గత నెల 22న తలపడినపుడు పంజాబ్ 13 పరుగుల తేడాతో గెలిచింది. ఆమ్యాచ్‌లోకూడా పంజాబ్ 214 పరుగులుచేస్తే ముంబయి 201కే పరిమితం అయింది. చివరి రెండు ఓవర్లలో 31పరుగులు అవసరం అయ్యాయి. చివరి ఓవర్‌లో ముంబయి విజయానికి 16 పరుగులు అవసరం అయితే చివరిగా బౌలింగ్‌చేసిన అర్షదీప్‌సింగ్ అద్భుతంచేసాడు. మొదటి బంతికి డేవిడ్ సింగిల్‌తస్తే రెండోబంతికి పరుగులేమీరాలేదు. మూడో బంతికి తిలక్‌వర్మ భారీ షాట్ ఆడాలనిచూసి యార్కర్‌వేసిన అర్షదీప్ మిడిల్‌స్టంప్‌ను విరగ్గొట్టాడు. తార్వత బంతిని అలాగేవేసిన అర్షదీప్ నెహాల్ వదేరాను అదేరీతిలో ఔట్‌చేసి మిడిల్‌స్టంప్‌బ్రేక్‌చేసాడు. ఆ ఓవర్‌లో అర్షదీప్ రెండేరెండుపరుగులివ్వడంతో పంజాబ్ 13ప రుగుల తేడాతో గెలిచింది.








## రిచర్డ్స్‌పై కోహ్లీ ఇన్‌స్టా పొగడ్తలు

**ముంబయి:** టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీ మరోసారి నెట్టింట వైరల్ అయ్యాడు. లెజెండరీక్రికెటర్‌ను పొగడ్తలతో ముంచెత్తుతూ విరాట్ ఇన్‌స్టా స్టోరీస్‌లో పెట్టినపస్టు ఇపుడు వైరల్ అయింది లక్నోతో మ్యాచ్ అనంతరం గంభీర్‌తో వాగ్వాదం తర్వాత విరాట్‌సోషల్‌మీడియాలో వరుసపోస్టులు పెడుతున్నాడు. ఈక్రమంలో వెస్టిండీస్‌క్రికెట్ దిగ్గజం వివ్‌రిచర్డ్స్ ఇచ్చిన ఓ ఇంటర్వ్యూపై కోహ్లీ స్పందించాడు. తానుక్రికెట్ ఆడే రోజుల్లో ఐపిఎల్ వంటి టి20 లీగ్ ఉంటే టెస్టు కెరీర్‌ముగిసాక తప్పకుండా ఆడేవాడినని రిచర్డ్స్ తెలిపాడు. దీనిపై కోహ్లీ తన ఇన్‌స్టాలో ది రియల్‌బాస్ అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. విండీస్ తరపున అరివీర భయంకర బ్యాటర్లలో వివ్‌రిచర్డ్స్ ఒకడు. టెస్టుల్లోనే 86.07 సగటుతో పరుగులు తీసాడు. నేను ఆడేరోజుల్లో ఐపిఎల్, సిపిఎల్ టోర్నీలు ఉంటే నా టెస్టు కెరీర్‌ముగిసాక తప్పకుండా ఆడేవాడినని, ఇలాంటి లీగ్‌లు అటే నాకెంతో ఇష్టం అని రిచర్డ్స్ చెప్పాడు. దీనితో రిచర్డ్స్‌పై పొగడ్తలు కురిపిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో కోహ్లీ పోస్టులుపెట్టాడు. ఈనేపథ్యంలో రిచర్డ్స్‌ను ఏ జట్టు అయినా కోచ్ లేదా మెంటార్‌గా ఆహ్వానిస్తుందేమో చూడాలి.

## ఈ ఇద్దరు కెప్టెన్ల కామెడీయే సెపరేట్!


**మొహాలి:** పంజాబ్‌కింగ్స్, ముంబయి ఇండియన్స్‌మధ్య జరిగిన మ్యాచ్‌లో రోహిత్‌కు ధావన్‌కు ఉన్న సాన్నిహిత్యం మరోసారి స్పష్టం అయింది. ఇద్దరు కెప్టెన్లు కలిసి ఓపెనర్లుగా టీమిండియాలో బౌలర్లకు వణుకుపుట్టించేవిధంగా పరుగులు ర్యాలీ చేసారు. సహజంగానే రోహిత్‌కు కొంత సరదా గుణం ఉంది.



పంజాబ్‌తోమ్యాచ్‌లో టాస్ గెలిచిన వెంటనే పంజాబ్‌కెప్టెన్ శిఖర్ ధావన్‌వైపుచూసి నువ్వుచెప్పు నన్ను ఏంచేయమంటావో అని అడిగాడు. ముందుగా బౌలింగ్ ఎంచుకో అని శిఖర్ సలహా ఇచ్చాడు. అంతేనంటావా అయితే ఒకే అంటూ ముందుగా బౌలింగ్ చేస్తాంఅని రోహిత్‌చెప్పాడు. మొహాలి మంచి బ్యాటింగ్‌పిచ్ భారీస్కోర్లు నమోదవుతాయి. మా బ్యాటర్లు టార్గెట్లు ఛేదిస్తారు కాబటి మేం ఛేజింగ్‌చేసేస్తామని హిట్ మ్యాన్‌చెప్పాడు. టీమిండియా ఓపెనర్లుగా ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోసారు. వన్డేలు, టి20లు కలిపి వీరిద్దరూ 6891 పరుగులుచేసారు. టెస్టుల్లో మాత్రం ఓపెనర్లుగా వీలుపడలేదు. అత్యధిక స్కోర్లు మాత్రంచేసారు. ఐపిఎల్‌లో ఎలాగోలా మ్యాచ్ గెలవడమే లక్ష్యంగా ఉన్నా ధావన్ మాత్రం తనతీరు మారలేదు. రోహిత్ అడగ్గానే నిజాయితీగా తన మన సులో మాట చెప్పాడు. చిత్తులమారి తెలివి ఉపయో గించి బ్యాటింగ్‌తీసుకో అని చెప్పలేదు. స్నేహతుడు అడగ్గానే తనైతే ఏంచేసేవాడో అదేచెప్పాడు. అందుకే రోహిత్ ధావన్ ఫీల్డింగ్ తీసుకోమన్నాడని తీసుకుం టున్నాన్నాడు. ధావన్ అంచనాయే నిజం అయింది. పంజాబ్ 210 పరుగులుచేసినా ముంబయి మరో ఏడు బంతులు ఉండగానే లక్ష్యంఛేదించింది. అయితే ఎటొచ్చీ వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం ఈ మ్యాచ్‌లో మరోసారి స్పష్టం అయింది. టాస్ గెలిచిన వెంటనే రోహిత్ ఇలా చేయడం కొత్తేమీ కాదు. ఈ ఏడాదే న్యూజిలాండ్‌తో వన్డేసిరీస్ సందర్భంగా రెండో వన్డేలో టాస్ గెలిచిన రోహిత్ బ్యాటింగా ఫీల్డింగా అనేది చెప్పలేదు. తనమీద చేతిని పెట్టుకుని కాసేపు ఆలోచించినట్లు నటించి బౌలింగ్‌ఫస్ట్ అన్నాడు. దీనితో కివీస్ కెప్టెన్ టామ్ లాథమ్ నవ్వుకున్నాడు.

## దివాలాకు మరో యుఎస్ బ్యాంకు !

**వాషింగ్టన్, మే 4:** అమెరికాలో సామాన్యులు వణికిపోతున్నారు. ఎప్పుడు ఎలాంటి వార్త బాంబులా నెత్తిన పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఒకపక్క యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లను పెంచుకుంటూ పోతోంటే, మరో పక్క బ్యాంకులు వరుసగా కుప్పకూలుతున్నాయి. దీంతో చాలా మంది గందరగోళ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. తాజాగా ఫెడ్ చైర్మన్ పావెల్ వడ్డీ రేట్లను 25బేసిస్ పాయింట్ల మేర




పెంచుతూ తమ పోరాటం ద్రవ్యోల్బణం అదుపులోకివచ్చేంత వరకు ఆగదని తేల్చి చెప్పారు. దీనిపై చాలా మంది సామాన్యులు స్పందిస్తూ తర్వాత దివాలా తీయనున్న అమెరికా బ్యాంకు ఏమిటోనని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో అమెరికాకు చెందిన పసిఫిక్ వెస్ట్రన్ బ్యాంకు పేరు తెర మీదకు వచ్చింది. దీనికిముందు మూడు యుఎస్ బ్యాంకులు దివాలా తీసిన విషయం విదితమే. ఒక నివేదికలో వెల్లడైన వివరాల ప్రకారం గతంలో కుప్పకూలిన బ్యాంకుల మాదిరిగా తాము కూడా రెగ్యులేటరీ పరిస్థి తులను ఎదుర్కోవాల్సి ఉంటుందేమోనని పసిఫిక్ వెస్ట్రన్ ఆందోళన చెందుతోంది. ఇలాంటి పరిస్థితులు రాకుండా చూసుకోవాలని ప్రయత్నిస్తోంది. అయితే నిధులు సమీకరించాలా లేక అమ్మేయాలా అని అన్వేషించడం ఆందోళనకు కారణమవుతోంది. ఈ క్రమంలో బ్యాంకు కుప్పకూలే అవకాశం ఉందని అనేక మంది భావిస్తున్నారు. దీంతో బ్యాంకు స్టాక్ దాదాపు 50శాతానికిపైగా క్రాష్ అయింది. కాలిఫోర్నియాతో పాటు దర్హామ్, నార్త్ కరోలినా, డెన్వర్, కొలరాడోలో ప్యాక్‌వెస్ట్ శాఖలను కలిగి ఉంది. దీనికి ముందు మార్చి చివరిలో పెట్టుబడి సంస్థ అట్లాస్ ఎస్‌పి పార్టనర్స్ నుంచి బ్యాంకు దాదాపు 1.4 బిలియన్ డాలర్ల నిధులను సేకరించింది. తాజాపరిస్థితులతో అమెరికాలోని ప్రాంతీయ బ్యాంకులు ఒత్తిడిలో ఉన్నాయి. ప్యాక్‌వెస్ట్ షేర్లు 52 శాతం క్షీణించగా, వెస్ట్రన్ అలయన్స్ షేర్లు 23 శాతం మేరక్షీణించింది. ఇదేక్రమంలో జియోన్ బాన్‌కార్ప్, కొమెరికా అండ్ ఫస్ట్ హారిజోన్ బ్యాంకులు కూడా నష్టపోయాయి.

## గోఫస్ట్ బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్!

**ముంబై, మే 4:** మే నెల ప్రారంభానికి ముందు వరకు గో ఫస్ట్ విమాన యాన సంస్థ తన సేవలను విజయవంతంగా కొనసాగించింది. అయితే ఈ క్రమంలో కంపెనీ ఏప్రిల్ 30 వరకు అన్ని చెల్లింపులను పూర్తిచేసింది. కానీ అకస్మాత్తుగా డబ్బు కొరతతో విమానాలను నడపలేమంటూ దివాలాకు దాఖలు చేసింది. కంపెనీకి ఉన్న మొత్తం 54 విమానాల్లో 28 గ్రౌండెడ్ కాగా, కేవలం 26 మాత్రమే సేవలను అందిస్తున్నాయి. అయితే కంపెనీ స్వచ్ఛంద దివాలాకు వెళ్లడంతో లీజర్లు చర్యలు ప్రారంభించారు. లీజు అగ్రిమెంట్లను టర్మినేట్ చేయడంతో పాటు ఖాతాలను స్తంభింపచేస్తున్నారు. కంపెనీకి తిరిగి కాపాడేందుకు అవకాశం ఉన్నందున మధ్యంతర తాత్కాలిక మారటోరియంను గో ఫస్ట్ కోరుతోంది. ఈ క్రమంలో కంపెనీ ఎన్‌సిఎల్‌టిలో మొదటి విచారణకు వెళ్లింది. కంపెనీ ఏప్రిల్ నెలలో రూ.293 కోట్లను పంప్ చేసింది. మధ్యంతర మారటోరియం విధించకపోతే విమానాలు సీజ్ చేయబడతాయని, లీజులు




రద్దుచేయబడి, ఖాతాలు స్తంభిస్తాయని గో ఫస్ట్ కోర్టుకు వెల్లడించింది. గో ఫస్ట్ కుప్పకూలితే గుత్తాధిపత్యానికి కారణమవుతుందని కంపెనీ కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం గో ఫస్ట్‌కి ఇంధనం, జీతాలు, ఎయిర్‌పోర్ట్ ఖర్చులు మొదలైన వాటికి చెల్లించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం సింగపూర్ నుంచి ఆర్బిట్రేషన్ అవార్డును అమలు చేయాలని తాము ఆశిస్తున్నట్లు కంపెనీ కోర్టుకు తెలిపింది. డిసెంబరు వరకు ప్రతి నెల 10 సర్వీస్డ్ ఇంజిన్‌లను సరఫరా చేయాలని ఎస్‌ఐఏసి ఆర్బిట్రేషన్ ప్రాట్ అండ్ విట్నీని ఆదేశించింది.

ఈ క్రమంలో కంపెనీని పునరుద్ధరించేందుకు కంపెనీ అన్ని అవకాశాలను పరిశీలిస్తోంది. కంపెనీలోని అనుభవజ్ఞులు కంపెనీని నడపలేని పరిస్థితుల్లో దివాలా నిపుణులు ఎలా నడపగలరని కోర్టు గో ఫస్ట్‌ను ప్రశ్నించింది.

ఆర్థికంగా నష్టాలు ఎదుర్కొంటున్న గోఫస్ట్ ఎయిర్‌వేస్ సంస్థ మరిన్ని సర్వీసులను రద్దు చేసింది. తొలుత మే 3, 4, 5 తేదీల్లో సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ఆ సంస్థ తాజాగా 9వ తేదీ వరకు సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆపరేషనల్ కారణాల వల్ల సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ఆ సంస్థ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఆయా తేదీల్లో టిక్కెట్లు బుక్ చేసుకున్న వారికి పూర్తి టిక్కెట్ సొమ్మును వాపసు చేయనున్నట్లు సంస్థ వెల్లడించింది. దాదాపు రూ.350 కోట్ల మేర సొమ్మును రిఫండ్ చేయాల్సి ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. మరోవైపు మే 15 వరకు టిక్కెట్ల విక్రయాలను నిలిపివేస్తున్నట్లు ఆ సంస్థ డిజిసిఎకు వెల్లడించిది. ఈ నేపథ్యంలో పూర్తి టిక్కెట్ సొమ్మును రిఫండ్ చేయాలని ఆదేశించినట్లు డిజిసిఎ వెల్లడించింది.

## యూనిటీలో 600 మందిపై వేటు!

**వాషింగ్టన్, మే 4:** ప్రముఖ విడియో గేమ్ సాఫ్ట్‌వేర్ సంస్థ 'యూనిటీ' మరోసారి లేఆఫ్స్‌కు శ్రీకారం చేట్టింది. వరల్డ్ వైడ్‌గా ఆ సంస్థలో పనిచేస్తున్న 8శాతంతో సుమారు 600 మంది ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. మెరుగైన ఫలితాలు సాధించేలా సంస్థలోని అన్నీ విభాగాల్లో పునర్నిర్మాణం అవసరమని భావిస్తున్నామని, కాబట్టే వరుసగా మూడో దఫా ఉద్యోగుల్ని తొలగిస్తున్నట్లు ఆ సంస్థ సిఇఒ జాన్ రిక్సిటిఎల్లో యుఎస్ సెక్యూరిటీ అండ్ ఎక్చేంజ్ కమిషన్ ఫైలింగ్‌లో తెలిపారు. 'యూనిటీ'కి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 8 వేల మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. యేడాది వ్యవధిలో మూడుసార్లు ఉద్యోగులకు పింక్ స్లిప్‌లు జారీచేసింది. తొలిసారి గత యేడాది జూన్‌లో 225 మంది సిబ్బందిని ఇంటికి సాగనంపగా, ఈ యేడాది ప్రారంభంలో 284 మందిని, తాజాగా 600 మందికి ఉద్వాసన పలుకుతున్నట్లు సిఇఒ జాన్ స్టాక్ మార్కెట్ ఫైలింగ్‌లో తెలిపారు. కొవిడ్-19 అదుపులోకి రావడంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సిబ్బందికి వర్క్ ఫ్రమ్ హోమ్‌కు స్వస్తి పలికాయి. ఉద్యోగులు కార్యాలయాల నుంచి విధులు నిర్వహించాలని పిలుపునిచ్చాయి. అందుకు భిన్నంగా యూనిటీ యాజమాన్యం ఈ యేడాది జూన్ నుంచి ఉద్యోగులు హైబ్రిడ్ వర్క్‌ను అమలు చేస్తున్నట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. వచ్చే నెల నుంచి ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హోమ్‌తో పాటు వారంలో మూడు రోజులు ఆఫీస్‌కు రావాలని ఆదేశించింది. నివేదిక ప్రకారం, కంపెనీ చరిత్రలో అత్యుత్తమ ఆర్థిక త్రైమాసికంగా నమోదు చేసింది. అయినప్పటికీ, ఉద్యోగుల్ని తొలగించేందుకు మొగ్గుచూపింది. ఫిబ్రవరిలో విడుదల చేసిన నాలుగవ త్రైమాసిక ఫలితాల్లో కంపెనీ 451 మిలియన్ల ఆదాయాన్ని సాధించింది.

## గోద్రెజ్ ప్రాపర్టీస్ నికర లాభం రూ.412 కోట్లు

**న్యూఢిల్లీ, మే 4:** రియాల్టీ రంగ దిగ్గజం గోద్రెజ్ ప్రాపర్టీస్ గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో ఆకర్షణీయ ఫలితాలు నమోదు చేసింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జనవరి-మార్చి నాలుగవత్రైమాసికంలో నికర లాభం 58శాతం పెరిగి రూ.412 కోట్లను దాటింది. హౌసింగ్‌కు నెలకొన్న పటిష్ట డిమాండ్ ఇందుకు సహకరించింది. ఫలితాలు సాధించే వీలున్నట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ చైర్ పర్సన్ పిరోజ్‌షా గోద్రెజ్ అభిప్రాయ పడ్డారు. ఇక మార్చితో ముగిసిన పూర్తి యేడాదికి రూ.571 కోట్లకు పైగా నికర లాభం సాధించింది. 2021-22లో రూ.352 కోట్ల లాభం మాత్రమే నమోదైంది. మొత్తం ఆదాయం రూ.2,586 కోట్ల నుంచి రూ.3,039 కోట్లకు పెరిగింది. గతేడాది కంపెనీ చరిత్రలోనే అత్యధికంగా రూ.12,232 కోట్ల విలువైన అమ్మకాల బుకింగ్స్‌ను సాధించింది.




అంతకుముందు యేడాది ఇదే కాలంలో రూ.260 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం కూడా రూ.1,523 కోట్ల నుంచి రూ.1,839 కోట్లకు చేరింది. కంపెనీ బోర్డు ఎన్‌సిడిలు, బాండ్లు తదితర మార్గాలద్వారా ఒకేసారి లేదా దశలవారీగా రూ.2000 కోట్లు సమీకరించేందుకు అనుమతించిది. చేపడుతున్న ప్రాజెక్టులు, పటిష్ట బ్యాలెన్స్ షీట్, హౌసింగ్ రంగ వృద్ధి నేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరంలోనూ ప్రోత్సాహకర

## 3,500 మందికి కాగ్నిజెంట్ గుడ్‌బై

**ముంబై, మే 4:** ఐటి సేవల కంపెనీల్లో ఆర్థిక అల్లకల్లోలం కొనసాగుతోంది. ఈ క్రమంలో తక్కువ ఆదాయాలు, ప్రాజెక్టులు కంపెనీలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ క్రమంలో టెక్ కంపెనీ కాగ్నిజెంట్ కొన్ని ప్రకటనలు చేసింది. 2023లో కంపెనీ ఆదాయం తగ్గుతుందని టెక్ సంస్థ కాగ్నిజెంట్ అంచనా వేసినట్లు ప్రకటించింది. ఇది ప్రస్తుతం పరిశ్రమ ఎదుర్కొంటున్న కష్టకాలాన్ని హైలైట్ చేస్తుంది. పైగా కంపెనీకి అమెరికా నుంచి ప్రధాన ఆదాయాలు వస్తున్న తరుణంలో అక్కడి పరిస్థితులతో ఖర్చుల తగ్గింపు చర్యలను పాటిస్తోంది. ఇప్పటికే కార్యాలయాన్ని మూసివేయడంతో పాటు 3,500 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది.

కొత్తగా నియమితులైన కాగ్నిజెంట్ సిఇఒ రవి కుమార్ ప్రత్యర్థి ఐటి కంపెనీలతో పోటీ పడడాన్ని ఎదుర్కొంటున్నారు. భారత్ కేంద్రంగా ప్రారంభమైన కంపెనీ ఆ తర్వాత ప్రధాన కార్యాలయాన్ని అమెరికాకు మార్చినప్పటికీ, కార్యకలాపాల్లో ఎక్కువ భాగం ఇండియాలోనే ఉన్నాయి. పూర్తి యేడాదికి ఆదాయ టార్గెట్లను 19.2-19.6 బిలియన్ డాలర్లుగా పెట్టుకుంది. ఇదే క్రమంలో ఆదాయ మార్జిన్లు 14.6 శాతంగా ఉన్నాయి. అయితే మార్జిన్ రేటు టెక్ మహీంద్రాతో పోల్చదగినదిగా ఉంటూ ఐటి పరిశ్రమలో అత్యల్పమైనదిగా నమోదైంది. అయితే 2023 మొదటి త్రైమాసికంలో కాగ్నిజెంట్ విశ్లేషకుల అంచనాలను అధిగమించిది. మాజీ సిఇఒ బ్రియాన్ హంఫ్రీస్ జనవరిలో తొలగించబడిన తర్వాత వచ్చిన ఫలితాలు కావడం విశేషం.

## రివర్స్‌గేర్‌లో ఆటోమొబైల్ సేల్స్!

**న్యూఢిల్లీ, మే 4:** ఈ యేడాది ఏప్రిల్ నెలకు సంబంధించి వాహనాల రిటైల్ అమ్మకాలు 4శాతం పడిపోయాయి. అందులోనూ ద్విచక్ర వాహనాల అమ్మకాలు 7శాతం, ప్యాసింజర్ వాహనాలు ఒక శాతం పడిపోయాయని భారత వాహన డీలర్ల సంఘం ఫాడా గురువారం ప్రకటనలో తెలిపింది. గతనెలలో మొత్తం 17.2 లక్షల యూనిట్ల వాహనాలు విక్రయం కాగా, గతేడాది ఇదే నెలలో 17.9లక్షల యూనిట్లు అమ్ముడయ్యాయని ఫాడా వెల్లడించింది. పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో ఇటీవల వాహన డీలర్‌షిప్‌ల వద్ద వినియోగదారుల ఎంక్వైరీలు పెరిగాయని, మే నెల అమ్మకాల్లో వృద్ధి నమోదయ్యే అవకాశం ఉందని ఫాడా అభిప్రాయపడింది. మిగిలినవాటితో పోలిస్తే త్రీ-వీలర్ అమ్మకాలు 57శాతంతోగణనీయమైన వృద్ధిని సాధించింది. ట్రాక్టర్ విక్రయాలు ఒకశాతం, కమర్షియల్ వాహనాలు 2 శాతంతో స్వల్పంగా పెరిగాయి. గ్రామీణ మార్కెట్లో అమ్మకాలు ఇంకా బలహీనంగానే ఉన్నాయని, గతఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయి అమ్మకాలు నమోదైన ప్యాసింజర్ విభాగం గత నెలలో నెమ్మదించిందని ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా అన్నారు. ద్విచక్ర వాహనాల విభాగం కరోనాముందు కంటే 19శాతం వెనకబడే ఉందని, ఈ విభాగంపై ఉన్న 28శాతం జిఎస్‌టిని 18 శాతానికి తగ్గించాలని ఫాడా జిఎస్‌టీ కౌన్సిల్‌ను కోరింది. ఈ విభాగం మొత్తం ఆటో అమ్మకాల్లో 75శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నందున జిఎస్‌టి తగ్గింపు ద్విచక్ర వాహన అమ్మకాల పునరుద్ధరణకు దోహదపడుతుందని ఫాడా పేర్కొంది.



# వాణిజ్యం

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు వడ్డీ రేట్లు పెంచినా, దేశీయ సూచీలు మాత్రం లాభాలను సాధించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రయ సంకేతాలతో మన సూచీలు ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అనంతరం రోజంతా పరుగులు పెట్టాయి. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర తగ్గుముఖం పట్టడం వంటి అంశాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 555.95 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 165.95 పాయింట్ల పెరిగి 18,255.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో

### ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాల మద్దతు



రూపాయి విలువ రూ.81.78 వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫిన్ సర్వ్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, టాటా మోటార్స్, ఐటిసి, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఎఫ్‌ఎంసిజి మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి లాభం 20 శాతం వృద్ధి నమోదైంది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో స్టాండలోన్ ప్రాతిపదికన రూ.4,425 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో లాభం రూ.3,700 కోట్లుగా ఉంది. నికరవడ్డీ ఆదాయం రూ.4,602 కోట్ల నుంచి రూ.5,321 కోట్లకు పెరిగింది. మార్చితో ముగిసిన త్రైమాసికానికి రూ.2 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుకు రూ.44 చొప్పున మధ్యంతర డివిడెండ్ చెల్లించాలని బోర్డు నిర్ణయించింది. ప్రముఖ ఎఫ్‌ఎంసిజి దిగ్గజం డాబర్ ఇండియా 2021-22 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో రూ.294.34 కోట్ల నికర లాభాన్ని ప్రకటించిన ఆ సంస్థ, 2022-23లో రూ.292.76 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఒక్కో షేరుకు 2.70 రూపాయల చొప్పున డివిడెండ్‌కు బోర్డు ఆమోదం తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.